

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**రప్పా..రప్పా రాజకీయం**

**ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకు కుట్ర!**

- చంపితే డబ్బే డబ్బు అంటూ వీడియో
- మద్యం మత్తులో రౌడీషీటర్ల మాటలు వైరల్
- వారంతా కరడుగట్టిన నేరస్థుడు అవిలేల శ్రీకాంత్ మనుషులే
- గూడూరు/సూళ్లూరుపేట ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని వైసీపీ పెద్దల హామీ
- లేడీడాన్ నిడిగుంట అరుణ స్కెచ్

12

# రూ.లక్ష కోట్లు లక్ష్యం!




- ఐదేళ్లలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీ హబ్
- జీవనశైలి మార్పుతో విస్తృత అవకాశాలు..
- పెట్టుబడులకు ఇదే సరైన తరుణం..
- విశాఖ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు పిలుపు
- అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన

2




## విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్లు

- హోప్ ఆన్ హోప్ ఆఫ్ బస్సులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

3

### తెలుగువారంతా.. గిడుగుకు రుణపడే ఉంటాం

4

*సీఎం చంద్రబాబు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు*

4

### బంధుత్వాన్ని మించిన ఆత్మీయత పంచుకున్నాం

*హరికృష్ణ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు నివాళి*

## కుప్పానికి.. బిరబిరా కృష్ణమ్మ!

- ఫలించిన చంద్రన్న కృషి.... 738 కి.మీమేర జలసవ్వడి
- 19 నియోజకవర్గాలను తాకింది.. 10 రిజర్వాయర్లను నింపింది
- శ్రీశైలంనుంచి ఉరుకులు పరుగులు తీసిన కృష్ణా జలాలు
- రాయలసీమను కోనసీమగా మార్చేలా హంద్రీ-నీవా విస్తరణ..
- నేడు కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్న సీఎం చంద్రబాబు

3



### కుప్పం చేరుకున్న సీఎం

తుంశీ హెలిప్యాడ్ వద్ద భారీ స్వాగతం

4

## ఏపీ ఆర్థిక వ్యవస్థ 2.4 ట్రిలియన్ డాలర్లకు!



- ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఒకటే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా విధానం
- నాలుగేళ్లలో విశాఖ రూపురేఖలు మార్చేసి రుణం తీర్చుకుంటాం
- నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీలో సీఏలు భాగస్వాములు కావాలి
- ఐటీ మాదిరిగానే ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుందాం
- అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఏఐ వినియోగం
- అకౌంటింగ్, ఆడిటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు ఐసీఏఐ చొరవచూపాలి
- చార్టర్డ్ అకౌంటెంట్లకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ పిలుపు

5

## విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!

- భవిష్యత్‌లో ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్
- ఏఐ ద్వారా ఏ సమస్యకైనా పరిష్కారం
- స్కూల్ ఎడ్యుకేషన్ అడ్వైజరీ కౌన్సిల్‌కు మోహన్ రెడ్డి ఛైర్మన్‌గా ఉండాలి
- ఏఐ ల్యాబ్స్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్
- సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్
- విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి
- అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్‌లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి



6




### రాష్ట్ర యువకుల రక్తంలోనే.. ఎనర్జీ, టాలెంట్, పట్టుదల

9

- ప్రభుత్వపరంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తాం
- ప్రపంచస్థాయి మౌలిక వసతులను కల్పిస్తాం
- విద్యాశాఖ నుంచి ఎలాంటి మద్దతు కావాలన్నా అందజేస్తాం
- జాతీయ క్రీడా దినోత్సవంలో మంత్రి లోకేష్
- విశాఖ ఏయూ కన్వెన్షన్ హాల్‌లో క్రీడాకారులను ఘనంగా సత్కరించిన మంత్రి

### చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ వల్లే.. రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమలు



- ❑ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్
- ❑ శంషాబాద్ మాదిరిగానే భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందుతుంది
- ❑ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు సులభతరమైన విధానం
- ❑ ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక... ఆ పరిశ్రమ పూర్తి బాధ్యత మాదే
- ❑ ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో మంత్రి నారా లోకేష్

7




### క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 3 శాతం స్పోర్ట్స్ కోటా

- మహిళా క్రికెటర్ల విజయాలు స్ఫూర్తిదాయకం
- రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రణాళికలు
- తల్లిదండ్రుల మైండ్‌సెట్ లో మార్పు రావాలి
- భారత మహిళా క్రికెట్ జట్టు క్రీడాకారిణులతో ముఖాముఖిలో మంత్రి లోకేష్

10

# రూ.లక్ష కోట్లు లక్ష్యం!

విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం ధీమా వ్యక్యం చేశారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌కు సీఎం హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులేయాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీ 9శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం ధీమా వ్యక్తం చేశారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తోన్న ఏపీ.. దేశానికి ఆక్వా హబ్‌గా ఉందని పునరుద్ఘాటించారు.

### ఫుడ్ ప్రాసెసింగ్‌లో అవకాశాలు- ప్రోత్సాహకాలు

ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే విస్తృతమైన మౌలిక సదుపాయాలూ ఏపీ సొంతమని పెట్టుబడిదారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములున్నాయన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం స్పష్టం చేశారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

### మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి






- ఐదేళ్లలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీ హబ్
- జీవనశైలి మార్పుతో విస్తృత అవకాశాలు..
- పెట్టుబడులకు ఇదే సరైన తరుణం..
- విశాఖ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు పిలుపు
- అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన

వివరించారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయన్నారు. వన్ ఫ్యామిలి -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్, బెవరేజెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను కూడా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అలాగే ఆగ్రి టెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పని చేస్తున్నామన్నారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్‌లాంటి సవాళ్లపై దృష్టి పెడుతున్నామని సీఎం వెల్లడించారు. మరోవైపు భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్‌పై చర్చలు

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్‌లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. అలాగే ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామికవేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు.

పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు చోటు చేసుకున్నాయి. డెయిరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై సదస్సులో చర్చించారు. సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతిదారులు, నిపుణులు హాజరయ్యారు.







# కుప్పానికి.. బిరబిరా కృష్ణమ్మ!

- ఫలించిన చంద్రన్న కృషి.... 738 కి.మీమేర జలసవ్వడి
- 19 నియోజకవర్గాలను తాకింది.. 10 రిజర్వాయర్లను నింపింది
- శ్రీశైలంనుంచి ఉరుకులు పరుగులు తీసిన కృష్ణా జలాలు
- రాయలసీమను కోనసీమగా మార్చేలా హంద్రీ-నీవా విస్తరణ..
- నేడు కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్న సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నాడు ఎన్టీఆర్ వివిధ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే... ఆయన కలను చంద్రబాబు సాకారం చేస్తున్నారు. సీమ పల్లెల్లోకి నీళ్లు పారించారు. సీమకు పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు అనేవి ఇన్నేళ్లూ కల. కానీ నేడు నిజం! ఈ కలను చంద్రబాబు సాకారం చేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనేది మొదటి నుంచి తెలుగు దేశం పార్టీ సంకల్పం. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే... వాటిని ముందుకు తీసుకువెళ్లి కలను నిజం చేసింది చంద్రబాబు నాయుడు. అతి తక్కువ వర్షపాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని ఇరిగేషన్‌కు అత్యంత ప్రాధాన్యమిచ్చారు.

ఈ క్రమంలో హంద్రీ-నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9న చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈరోజు బీడు భూముల్లో నీళ్లు పారేలా చేశారు. ఇదంతా రాత్రికి రాత్రి జరిగింది కాదు. 2014నుంచి నేటివరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడంవల్ల.. నేడు హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు భూములకు చేరుతున్నాయి.

## హెచ్‌ఎన్ఎస్ఎస్‌కు నాడు అత్యంత ప్రాధాన్యం

హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు ఖర్చుపెట్టి చంద్రబాబు ప్రాజెక్టును పరుగులు పెట్టించారు. 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు గ్రహణం పట్టించింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సీజన్‌లో ఎలాగైనా నీళ్లివ్వాలన్న లక్ష్యంతో పనుల్లో వేగం పెంచారు. రికార్డుస్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు విస్తరించారు.

## సాగు బాగుంటేనే... రాష్ట్రం బాగుండేది

సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ చెబుతారు. చెప్పడమే కాదు.. దాన్ని చేసి చూపించాలన్న సంకల్పంతోనే రికార్డుస్థాయిలో చేపట్టిన హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ తెచ్చారు.

ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షలమందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజులదిన్నెకు నీరు చేరింది.

## చిత్తూరు సస్యశ్యామలం

హంద్రీ- నీవా ఆయకట్టులో చిట్టచివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే... రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తిచేసి జిల్లాలోని 2.2 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. చిత్తూరు జిల్లాలో సాగు అంతా బోర్లపైనే ఆధారపడింది. 565 కి.మీ.మేర ఉన్న పుంగనూరు, నీవా, తంబళ్లపల్లి, కుప్పం, చింతపర్తి, ఎల్లుట్ల, వాయల్పాడు, సదుం బ్రాంచ్ కాలువలతో 1,86,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది.

## పరమ సముద్రానికి కృష్ణా జలాలు

గత నెల 17న కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతలనుంచి నీటిని విడుదల చేశారు. నాటినుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సీఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వనున్నారు. తరలి వచ్చిన కృష్ణమ్మ కుప్పం నియోజకవర్గంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. జలహారతి కార్యక్రమం కోసం కుప్పం చేరుకున్న సీఎం.. రైతులతో సంతోషాన్ని పంచుకోనున్నారు.

## కుప్పం బ్రాంచ్ కెనాల్

215 క్యూసెక్కుల సామర్థ్యంతో 123 కి.మీ. పొడవున కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మించారు. రూ.197 కోట్లతో కాలువ లైనింగ్ పనులు పూర్తి చేశారు. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 8 మండలాలగుండా కాలువ వెళ్తుంది. ఈ కాలువ ద్వారా 4 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వడమే కాకుండా... 110 చెరువులు నింపడం ద్వారా 6,300 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. ప్రభుత్వ సంకల్పంతో 40 టీఎంసీ నీటిని ఒక్క హంద్రీ- నీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువులన్నీ నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదపడనుంది. ఈ ప్రాంత రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు పెరగనున్నాయి.

# విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్లు

### హోప్ ఆన్ హోప్ ఆఫ్ బస్సులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో 'హోప్ ఆన్ హోప్ ఆఫ్' డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను సీఎం చంద్రబాబు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్‌నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంతదూరం ప్రయాణించారు. బస్సునుంచే బీచ్‌లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటులోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటలపాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. టికెట్ ఛార్జీ రూ.500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ.250కే 24 గంటల పాటు హోప్ ఆన్ హోప్ ఆఫ్ బస్సులో పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పౌరులు, పర్యాటకులు పర్యావరణహితంగా ప్రవర్తించాలని, తీరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచస్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. మరోవైపు గత పాలకులు విశాఖను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పునిచ్చారన్నారు. రోడ్లపై గుంతలు పెట్టిన




పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖలో డేటాసెంటర్, సీ కేబుల్ ఏర్పాటు కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీనిద్వారా విశాఖ భారత్‌కే టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందన్నారు.

## మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ

మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నైవంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.





# తెలుగువారంతా..
# గిడుగుకు రుణపడే ఉంటాం

## సీఎం చంద్రబాబు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రపంచవ్యాప్తంగావున్న తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'తెలుగు వారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు. సామాన్యుడి వాడుక భాషలో గ్రంథ రచన సాగాలని ఉద్యమించిన గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం మన అదృష్టం. ఆ మహానుభావుని కారణంగానే ఈరోజు మనం ఎన్నో పుస్తకాలు, పత్రికలను మనకు అర్థమయ్యే తెలుగు భాగలో చదవగలుగుతున్నాం. తెలుగువారిగా



మనందరం ఆయనకు రుణపడి ఉన్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవాలని తెలుగు ప్రజలకు పిలుపునిచ్చారు.

# తెలుగు వెలగాలి

### - మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. తెలుగు వెలగాలి, తెలుగు భాష వర్ధిల్లాలి. తెలుగు భాషా ఉద్యమకర్త గిడుగు రామమూర్తి జయంతిని పురస్క రించుకుని తెలుగు భాషా వికాసానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని పిలుపు ఇచ్చారు.

# బంధుత్వాన్ని మించిన
# ఆత్మీయత పంచుకున్నాం

## హరికృష్ణ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు నివాళి

అమరావతి (చైతన్య రథం): నందమూరి హరికృష్ణవర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘననివాళి అర్పిం చారు.ఆయనతో ప్రయాణంలో జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'మామధ్య కేవలం బంధుత్వం మాత్రమే కాదు... అంతకుమించి ఎక్కువ ఆత్మీయత,స్నేహాన్ని పంచుకున్నాం.కుటుంబ సభ్యులకే కాదు,పార్టీ కార్యకర్తలకు, ప్రజల కు, నందమూరి అభిమానులకూ ఆత్మీయతను పంచిన మంచి మనిషి



హరికృష్ణ' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు.

# హరి మామయ్య సేవలు చిరస్మరణీయం

### - మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. హరి మామయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘననివాళులు అర్పిస్తున్నా న్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గా, మంత్రిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు విశేష సేవలందించారని కొనియాడారు. సినీ రంగంలోనూ తనదైన నటనతో తెలుగు వారిని అలరించారు. హరి మామయ్య లేనిలోటు తీర్చలేనిది. సినీ, రాజకీయ రంగానికి వారు చేసిన సేవలను ఈ

# కుప్పం చేరుకున్న సీఎం

## తుంశీ హెలిప్యాడ్ వద్ద భారీ స్వాగతం

కుప్పం (చైతన్య రథం): జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, కుప్పం ప్రజలు ఘన స్వాగతం పలికారు. కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం 6.40కి తుంశీవద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే వీఎం థామస్, డీఐజీ షెముషి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, జేసి జి విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్,చిత్తూరు,చంద్రగిరి,పలమనేరు, పూతల పట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్‌మోహన్, పులివర్తి నాని,ఎన్ అమరనాథ్‌రెడ్డి, కె.మురళి మోహన్, ద్రవిడయూనివర్సిటీ వీసీ దొరస్వామి నాయుడు,ప్రజాప్రతినిధులు,అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికినవారిలో ఉన్నారు.



### ముందు నేను మాట్లాడతా...
# వద్దు రాము, చివరి అవకాశం నీదే!

- లోకేష్, రామ్మోహన్ సరదా సంవాదం
- సభలో నవ్వులపువ్వులు

విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం. ఎవరు ఏస్థాయి పదవుల్లో ఉన్నా అధినేతలను కుటుంబ పెద్దల్లా గౌరవించడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ క్రమంలోనే విశాఖ నోవాటెల్‌లో శుక్రవారం జరిగిన ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో పదవులను పక్కనబెట్టి ఆత్మీయతను చాటుకున్నారు రాష్ట్రమంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. ప్రోటోకాల్ ప్రకారం కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు సదస్సులో చివరిగా మాట్లాడాల్సి ఉండగా, అంతకు ముందుగా మంత్రి లోకేష్ ప్రసంగించ దానికి ఉపక్రమించారు. అన్నా ముందు నేను మాట్లాడతాను అంటూ రామ్మోహన్‌నాయుడు తమస్థానం నుంచి పైకి లేచారు.వెంటనే లోకేష్ వారిస్తూ... వద్దు రాము... ప్రోటోకాల్ ప్రకారం కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న నువ్వు చివరగా మాట్లాడాలి, ఇప్పుడు నేనే



మాట్లాడతానంటూ లోకేష్ ఉపన్యాసాన్ని ప్రారంభించారు.ఈ సరదా సంవాదంతో సభలో నవ్వుల పువ్వులు విరిశాయి. పదవులను పక్కనబెట్టి అన్నదమ్ముల్లా వారిద్దరి మధ్య సాగిన ఈ సరదా సంభాషణ సభకు విచ్చేసిన ప్రముఖులను అలరించింది.

### దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పింఛన్ పెంచని జగన్
# రూ.3వేల పింఛన్ రూ.6 వేలకు పెంచిన చంద్రన్న

- 2024 ఎన్నికల్లో జగన్ అబద్ధపు ప్రచారాలకు 46మంది వృద్ధుల బలి
- అర్హత ఉన్న ఏ ఒక్క దివ్యాంగుని పింఛన్ రద్దుకాదని హామీ ఇచ్చిన చంద్రన్న
- జగన్ పాలనలోనే 6 లక్షల పింఛన్లు తొలగించారు
- అర్హత లేనివారికి పింఛన్ ఇచ్చి అర్హులైన దివ్యాంగుల నోరుకొట్టిన జగన్ ముఠా
- పింఛన్లకు జగన్ రూ.84వేల కోట్లు ఇవ్వగా.. చంద్రన్న రెట్టింపుచేసి రూ.1,70,000 కోట్లు ఇస్తున్నారు
- వైసీపీ అబద్ధపు ప్రచారాన్ని దివ్యాంగులు తిప్పికొట్టాలి
- అర్హులైన దివ్యాంగులందరూ పింఛన్లు పొందాలి

2024 ఎన్నికల సమయంలో పింఛన్ల పంపిణీ వాలంటీర్ల ద్వారా కాకుండా ప్రభుత్వ సిబ్బంది ద్వారా పంపిణీ చేయించాలని ఎన్నికల కమిషన్ అపద్ధర్మ జగన్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ సిబ్బందితో ఒక్క రోజులోనే జగన్ పింఛన్ పంపిణీ చేయించి ఉండవచ్చు. వాలంటీర్లు లేకుంటే పింఛన్లు రావని అబద్ధపు ప్రచారం చేశారు. వృద్ధుల్ని ఎండల్లో అటు ఇటు తిప్పారు.

చంద్రబాబుపై నిందమోపి ఎన్నికల లబ్ధిపొందదానికి వృద్ధ పింఛన్‌దారుల్ని ఎండల్లో కష్టపెట్టి 46మంది ప్రాణాలు పోయే విధంగా జగన్ కుట్ర చేశారు. అలాగే నేడు తన విషపూరిత మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు దివ్యాంగుల పింఛన్లు రద్దు చేస్తున్నారని జగన్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. అనర్హులైన వైసీపీ రౌడీలకు దివ్యాంగ పింఛన్లు ఇచ్చి జగన్ పాలనలో నిజమైన అర్హులు నోరుకొట్టారు. చంద్రన్న పాలనలో అర్హతవున్న ఏ ఒక్క దివ్యాంగుని పింఛన్ రద్దుకాదని మంత్రివర్యులు లోకేష్ ప్రకటించారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..

### దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పెంచని జగన్:

| | దివ్యాంగులు | కిడ్నీ/ తలసేమియా తదితరులు | పూర్తి వైకల్యం |
|---|---|---|---|
| 2014-19 చంద్రన్న పాలనలో | రూ.500నుంచి రూ.3000లకు పెంచారు. | రూ.5000 | రూ.5000 |
| 2019-2024 జగన్ పాలనలో | ఒక రూపాయి కూడా పెంచలేదు | 0 | 0 |
| 2024 చంద్రన్న పాలనలో | రూ.3000 నుంచి రూ.6000లకు పెంచారు. | రూ.5000నుంచి రూ.10 వేలకు పెంచారు. | రూ.5000 నుంచి రూ.15 వేలకు పెంచారు. |

### పింఛన్లు మొదట ప్రవేశపెట్టింది తెలుగుదేశమే:

| | కాంగ్రెస్/ జగన్ పాలనలో | టీడీపీ పాలనలో |
|---|---|---|
| 1983కు ముందు | పింఛన్లు లేవు | ------ |
| 1984 | ------ | రూ.30లతో ఎన్టీఆర్ ప్రారంభించారు. |
| 1989-94 | కాంగ్రెస్ పాలనలో పింఛన్ పెంచలేదు | ------ |
| 1994-2004 | ------ | రూ.45లు పెంచి రూ.75 చేసిన చంద్రన్న |
| 2004-14 | రూ.125 పెంచిన కాంగ్రెస్ | ------ |
| 2014-19 | ------ | రూ.1800 పెంచిన చంద్రన్న |
| 2019-24 | రూ.250 చొప్పున నాలుగు విడతల్లో రూ.1000లు మాత్రమే పెంచిన జగన్. -వాయిదాల్లో పెంచడం వల్ల ఒక్కొక్క పింఛన్‌దారు రూ.28 వేలు నష్టపోయారు. | ------ |
| 2024 జూలై నుంచి | ------ | రూ.1000 ఒకేదఫాలో పెంచిన చంద్రన్న -ప్రారంభంలో బకాయిలతో కలిపి రూ.7వేలు ఇచ్చారు. |
| మొత్తం | రూ.1,125 | రూ.2,875 |
| | రూ.4000 | |

- జగన్ 5 ఏళ్ల పాలనలో పింఛన్లకు రూ.84 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.
- చంద్రన్న పాలనలో ఐదేళ్లలో రూ.1,70,000 కోట్లు అంటే రెట్టింపు పింఛన్లకు ఇస్తున్నారు.
- అబద్ధపు ప్రచారాలతో పింఛన్‌దార్ల ప్రాణాలు తీస్తున్న జగన్ ముఠాను ఆ దేవుడు కూడా క్షమించదుగాక క్షమించదు
- కూటమి ప్రభుత్వానికి అండగా నిలుద్దాం.. అర్హులందరూ పింఛన్లు పొందుదాం.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్




# ఏపీ ఆర్థిక వ్యవస్థ 2.4 ట్రిలియన్ డాలర్లకు!

- ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఒకటే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా విధానం
- నాలుగేళ్లలో విశాఖ రూపురేఖలు మార్చేసి రుణం తీర్చుకుంటాం
- నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీలో సీఏలు భాగస్వాములు కావాలి
- ఐటీ మాదిరిగానే ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుందాం
- అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఏఐ వినియోగం
- అకౌంటింగ్, ఆడిటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు ఐసీఏఐ చొరవచూపాలి
- చార్డర్డ్ అకౌంటెంట్లకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ పిలుపు



విశాఖపట్నం (చైతన్యరథం) దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీ లోని కూటమి ప్రభుత్వం నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీని నిర్మిస్తోంది... ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నది మా లక్ష్యం.. ఈ ప్రయాణంలో చార్డర్డ్ అకౌంటెంట్లు కంట్రిబ్యూటర్లుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఐసీఏఐ (Institute of Chartered Accountants of India) ఆధ్వర్యాన అర్థసమృద్ధి - 2025 పేరిట విశాఖపట్టణంలోని వైజాగ్ కన్వెన్షన్స్‌లో శుక్రవారం జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రతి పారిశ్రామిక విప్లవానికి రెండు పార్శ్వాలు ఉంటాయన్నారు. ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త అవకాశాలను సృష్టిస్తుంది. గతంలో ఐటి విప్లవం వచ్చినపుడు భారతదేశం అత్యధికంగా లబ్ధిపొందింది. అదేతరహాలో ప్రస్తుతం ఏఐ విప్లవంతో లబ్ధి పొందబోతున్నాం. రాజకీయ పార్టీగా మేం డిజిటల్ లైబ్రరీ, విశ్లేషణాత్మక సమాచారం కోసం ఏఐ వినియోగిస్తున్నాం, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఏఐ టూల్‌ను ఉపయోగిస్తాం. ఏఐ ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఈజ్ ఆఫ్ లివింగ్‌కు ప్రాధాన్యత

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశం జిల్లాలో సిబిజి, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, లాజిస్టిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యత నిస్తున్నాం. సీఏలు (చార్టర్డ్ అకౌంటెంట్స్) నైతికతతో మెరుగైన పాలసీలను అమలు చేయడంలో మాకు సహాయం అందించాలి. పాలసీలను సరైన దిశలో నడిపించడంలో, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి.

సీఏలు ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసడర్లుగా నిలవాలి. టారిఫ్ వార్ కారణంగా భారత్ నష్టపోకుండా కొత్త మార్కెట్లను అన్వేషించాలి. ఈజ్ ఆఫ్ లివింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ మనమిత్ర ద్వారా 700 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. పరిపాలన వ్యవహారాల్లో ఏఐ వినియోగానికి సంబంధించి టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మేం ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపులో చేరి మీ వంతు సూచనలు, సలహాలు అందించాలని సీఏలను మంత్రి లోకేష్ కోరారు.

## భోగాపురం ఎయిర్ పోర్టుతో అనూహ్య అభివృద్ధి

ఏపీలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్ల గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రఖ్యాత సంస్థలు విశాఖకు రాబోతున్నాయి. ఐసీఏఐ అంటే కేవలం బ్యాలెన్స్ షీట్లు సరిచూసే సంస్థ మాత్రమే కాదు, సమసమాజాన్ని నిర్మించే ఒక వేదిక. సీఏలు అంటే కేవలం ఖాతాపుస్తకాలను చూసే ఆడిటర్లు మాత్రమే కాదు, బాధ్యత, జవాబుదారీతనానికి ప్రతిరూపం. బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో సీఏలది కీలకపాత్ర. మరో ఏడాదిలో భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తవుతుంది, ఆ తర్వాత ఉత్తరాంధ్ర స్వరూపం మారబోతోంది. దీనివల్ల, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు అనూహ్యంగా అభివృద్ధి చెందుతాయి. ప్రస్తుత శాసనసభలో 50శాతం మంది కొత్తవారు, మంత్రివర్గంలో కూడా 17మంది కొత్తవారే. ఆంధ్రప్రదేశ్‌ను నెం.1గా తీర్చిదిద్దేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రాభివృద్ధిలో సీఏలు ప్రముఖ పాత్ర పోషించాలి. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఐసీఏఐ చొరవచూపాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## సిటీ ఆఫ్ డెస్టినీ మాత్రమే కాదు...

మీరు కేవలం రికార్డు కీపర్లు మాత్రమే కాదు… భారతదేశ నిర్మాణ రూపశిల్పులు. విశ్వసనీయమైన గణాంకాలు ఉన్న దేశం అన్నివిధాల అభివృద్ధి సాధిస్తుంది.

ఆ విశ్వాసానికి ప్రతిరూపం ఆడిటర్లు. ఈ సమావేశాన్ని సిటీ ఆప్ డెస్టినీ విశాఖపట్నంలో జరపడం సముచితమైన నిర్ణయం. ఆంధ్రప్రదేశ్‌కు డీప్ వాటర్ పోర్టు, ఐటీ, ఫార్మా, మెడిటెక్ పరిశ్రమలు మణిహారం లాంటివి.

సీఎం చంద్రబాబు విజన్ ప్రకారం విశాఖపట్నం అభివృద్ధి చెందితే యావత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధిస్తుంది. నేడు విశాఖపట్నం సిటీ ఆఫ్ డెస్టినీ మాత్రమే కాదు... ప్రపంచస్థాయి ఫైనాన్స్, ఇన్నొవేషన్, టెక్నాలజీకి కేంద్రబిందువుగా రూపుదిద్దుకుంటోంది. ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్ విశాఖపట్నం వారు కావడం ఆంధ్రప్రదేశ్ లోని సీఏలకు గర్వకారణం. క్రమశిక్షణతో కూడిన ఉత్తమ నాయకత్వానికి ఎల్లలు ఉండవనడానికి ఆయన సాధించిన విజయమే నిదర్శనమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## సంపదసృష్టి మార్గాలను అన్వేషించండి

ఈ రోజు దేశం మీ నుంచి ఆశిస్తున్నది కేవలం కంప్లయెన్స్ నివేదికలు మాత్రమే కాదు. ఏఐ ఆధారిత ఆడిట్లు, బ్లాక్ చెయిన్ ట్రాన్సపరెన్సీ, ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్ (ఈఎస్‌జీ) ఆధారిత సుస్థిర నివేదికలు, ప్రపంచ పెట్టుబడులు, రిస్క్ మేనేజ్‌మెంట్, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఇలకు మార్గదర్శకత్వం వహించడం వంటి అంశాలపై దృష్టిసారించండి. సంపదను పరిరక్షించడమే కాదు... దానిని సృష్టించే మార్గాలను అన్వేషించండి. కంప్లయన్స్‌ను నిర్ధారించడమే కాకుండా పోటీతత్వాన్ని మరింత పెంచండి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శకత, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోంది. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రాభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాతి సంస్థ విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతుందంటే అందుకు కారణం ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తెచ్చిన సంస్కరణల వల్లే. 2019 ఎన్నికల్లో కష్టకాలంలో కూడా మమ్మల్ని విశాఖ ప్రజలు ఆదరించి నలుగురు శాసనసభ్యులను గెలిపించారు. రాబోయే నాలుగేళ్లలో విశాఖనగరం రూపురేఖలు మార్చేసి మీ రుణం తీర్చుకుంటామని మంత్రి నారా లోకేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, సదరన్ రీజియన్ వైస్ చైర్మన్ ముప్పాళ్ళ సుబ్బారావు, ఐసీఏఐ విశాఖ బ్రాంచి ప్రతినిధులు అందవరపు శ్రీధర్, రామానాయుడు, పట్నాల లోకేష్, ఉజ్వల, లీలా వరప్రసాద్, గురుమూర్తి, రాంబాబు, సభ్యులు, వృత్తి నిపుణులు పాల్గొన్నారు.






# విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!



- భవిష్యత్‌లో ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్
- ఏఐ ద్వారా ఏ సమస్యకైనా పరిష్కారం
- స్కూల్ ఎడ్యుకేషన్ అడ్వైజరీ కౌన్సిల్‌కు మోహన్ రెడ్డి ఛైర్మన్‌గా ఉండాలి
- ఏఐ ల్యాబ్స్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్
- సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్
- విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి
- అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్‌లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి



విశాఖపట్నం (చైతన్యరథం): విద్యార్థులే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద అని.. భవిష్యత్‌లో వచ్చే ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ప్రముఖ ఐటీ సంస్థ సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో రూ.8కోట్లు వెచ్చించి విశాఖ జిల్లావ్యాప్తంగా 50ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్స్, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం విశాఖలోని రాడిసన్ బ్లూరిసార్ట్‌లో రోబో సాయంతో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మిమ్మల్నందరినీ చూస్తుంటే తన స్కూల్ డేస్ గుర్తుకువస్తున్నాయన్నారు. నేను కూడా మీలా రౌడీనేనని చమత్కరించారు. మీలో ఎవరెవరు ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్, టీచర్, రాజకీయనేతలు కావాలనుకుంటున్నారో చేతులు పైకి ఎత్తాలి.ఎంతమంది అంత్రపెన్యూర్స్ కావాలనుకుంటున్నారు? అంత్రపెన్యూర్ అంటే ఉద్యోగాలు కల్పించే వ్యక్తి. ఈ రోజు మనం ఇక్కడ సమావేశం అయ్యామంటే దానికి కారణం బీవీ మోహన్‌రెడ్డి. ఆయన నాకు గురువులాంటి వారు. చిన్నప్పటి నుంచి నా అల్లరి పనులన్నీ చూశారు. 1991లో సైయెంట్ అనే కంపెనీకి ఆనాడు ఇన్ఫోటెక్ అని పేరుండేది. బీవీ మోహన్‌రెడ్డిని అందరూ ఇన్ఫోటెక్ మోహన్‌రెడ్డి అని పిలిచేవారు.1991లో ఇప్పుడున్న సైయెంట్ కంపెనీని స్థాపించి ఈ రోజు 16వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న వ్యక్తి మోహన్ రెడ్డి. కేవలం మన దేశంలోనే కాకుండా 22 దేశాల్లో సైయెంట్ కంపెనీని నడిపిస్తున్నారు. ఆయన కంపెనీ సీఎస్‌ఆర్ నిధుల నుంచి సుమారు రూ.8కోట్లు వెచ్చించి 50ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్‌ను ఏర్పాటుచేసిన వ్యక్తి మోహన్‌రెడ్డి అని మంత్రి లోకేష్ కొనియాడారు.

## భవిష్యత్‌లో ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్

ఏఐ వల్ల మనకేంటి ఉపయోగం అని అందరూ అనుకోవచ్చు. ఇక్కడున్న విద్యార్థులే మన భవిష్యత్. గతంలో పారిశ్రామిక విప్లవం వల్ల అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఐటీ వల్ల దేశం, ప్రపంచంలో తెలుగువారికి మెరుగైన అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది. ఈ ఏఐ వల్ల మన రెగ్యులర్ పనులును టెక్నాలజీ సాయంతో చేయవచ్చు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన కరిక్యులమ్‌లో మార్పులు రావాలి. మన ల్యాబ్స్‌లో మార్పులు రావాలని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది.అందుకే పాఠ్యపుస్తకాల దగ్గర నుంచి పరీక్ష విధానం వరకు అనేక సంస్కరణలు తీసుకువచ్చాం.ఇండస్ట్రీ రెవల్యూషన్‌లో ప్రింటింగ్ ప్రెస్ కీలక పాత్ర పోషించింది. ఎలక్ట్రిసిటీ, ఆటోమోటివ్, విమానాలు, వ్యాక్సిన్లు రావడంవంటి అనేక పరిణామాల కారణంగా మనం ఎంతో ముందుకు దూసుకెళ్లాం. అలాంటి మరింత అత్యాధునిక టెక్నాలజీ ఏఐ ఈ రోజు మనకు చూపిస్తోందని మంత్రి లోకేష్ అన్నారు.

## ఏ సమస్యకైనా పరిష్కారం

ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. ఏఐ టెక్నాలజీ వినియోగించి ఎలాంటి మార్పు తీసుకురావచ్చో మనం ఒక్కసారి ఆలోచించాలి.చంద్రంపాలెంస్కూల్‌లో విద్యార్థులు ఏఐ వినియోగించి మొక్కలకు నీటిని ఏవిధంగా అందివచ్చో చూపించారు. సాంకేతిక పరిజ్ఞానం ఏవిధంగా మన జీవితాల్లో మార్పు తీసుకువస్తుందో వారు నాకు చెప్పారు. జీవితంలో అందరూ ఒక లక్ష్యం పెట్టుకోవాలి. అందుకోసం అహర్నిశలు కష్టపడాలి. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారు కాబట్టే మనం ముందుకు వెళ్తున్నాం. దేశం సరైన దారిలో నడుస్తోంది. లక్ష్యాన్ని సాధించకపోతే బాధపడకూడదు. ఓటమి మనలో కసి పెంచాలి. అనుకున్నది సాధించేవరకు విడిచిపెట్టకూడదని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## కఠినమైన పనులంటే నాకు చాలా ఇష్టం

2019 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చవిచూశాను. ఓడిపోయిన రోజు చాలా బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి నాలో కసి పెరిగింది. ఐదేళ్లు అక్కడే కష్టపడి 91వేల మెజార్టీతో ఆ సీటును నేను గెలుచుకున్నా. మనలో కసి చాలా అవసరం. విద్యాశాఖ వద్దని కూడా నాకు చాలామంది చెప్పారు. కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం. విద్యాశాఖ తీసుకుని మార్పు తీసుకువస్తానని చెప్పా. నేను మంత్రి అయినప్పుడు విద్యాశాఖలో సరైన సమాచారం కూడాలేదు.ఎన్ని స్కూల్స్ ఉన్నాయో,ఏటీచర్ ఏ స్కూల్‌లో పాఠాలు చెబుతున్నారో, ఎంతమంది పిల్లలు ఏ స్కూల్‌లో చదువుతున్నారు, ఎవరు చదువు తున్నారో కూడా తెలియదు. అక్కడి నుంచి మనం ప్రయాణం ప్రారంభించి ప్రభుత్వ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఉపాధ్యాయుల సహకారం వల్లే..

ఉపాధ్యాయుల సహకారం వల్లే సంస్కరణలు తీసుకురాగలిగాం. ఇకపై కేవలం లెర్నింగ్ అవుట్ కమ్స్ పైనే మనం శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. మన పిల్లలే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద. ఉపాధ్యాయులకు నాన్ టీచింగ్ యాక్టివిటీస్‌ను తగ్గించాలని ఇప్పటికే ఆదేశించాను. అసర్ నివేదిక గమనిస్తే.. లెర్నింగ్ అవుట్ కమ్స్ సగటులో దక్షిణ భారతదేశంలోనే ఏపీ దిగువన ఉంది. మనం మార్పులు తీసుకురావాల్సిన అవసరం చాలా ఉంది. అందుకే ఉపాధ్యాయులపైన పవిత్ర బాధ్యత ఉంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీఎస్సీ నిర్వహించాం. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ నాటికి విధుల్లోకి వస్తారు. ఈ ఏడాది మెగా పీటీఎం కూడా నిర్వహించాం. డిసెంబర్‌లో రెండో పీటీఎం కూడా నిర్వహిస్తాం. పిల్లలకు ఇచ్చే పుస్తకాల్లో ఎక్కడా రాజకీయ నేతలు ఫొటోలు లేవు. పాఠశాల అనేది పవిత్రమైన ప్రాంగణం. పాఠశాలలు రాజకీయాలకు దూరంగా ఉండాలనేది తమ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం

విద్యా వ్యవస్థలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రండి.. కలవండి.. మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం. మెరుగైన విద్యావ్యవస్థను రూపొందించుకుందాం. పిల్లలందరూ బాగా చదవాలి. ప్రపంచమే మీది.వేరే సక్సెస్ స్టోరీలు అవసరంలేదు. మోహన్‌రెడ్డి అనేకమందికి స్ఫూర్తి. అనుకున్నది సాధించే సత్తా మనందరిలోఉంది. భవిష్యత్‌లో సైంటిస్ట్‌గా,ఒక డాక్టర్‌గా, ఐఏఎస్ అధికారిగా, ఐపీఎస్‌గా, కొంతమందైనా రాజకీయ నాయకులుగా ఎదగాలని కోరుకుంటున్నా. మిగతావారు మోహన్‌రెడ్డిలా అంత్రపెన్యూర్స్‌లా మారి దేశానికి మెరుగైన సేవ చేయాలి. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లో రావాలని కోరుకుంటున్నా. సమాజంలో ఏ మార్పు అయితే మీరు ఆశిస్తున్నారో ఆ మార్పు సాధించేందుకు అహర్నిశలు కష్టపడేందుకు రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నానని మంత్రి లోకేష్ అన్నారు.

## అడ్వైజరీ కౌన్సిల్‌కు మోహన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఉండాలి

తల్లిదండ్రులు గర్వపడే విధంగా విద్యార్థులు రాణించాలి. ఉపాధ్యాయులను మర్చిపోవద్దు. వారు క్రమశిక్షణ నేర్పించడంవల్లే నేను విద్యాశాఖ మంత్రిగా మీ ముందు నిలుచున్నా. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఏవిధంగా బలోపేతం చేయాలి,లెర్నింగ్ అవుట్ కమ్స్‌ను ఎలా తీసుకురావాలనేది నాగురువు మోహన్‌రెడ్డితో చర్చించాను. పాఠశాల విద్య బలోపేతం కోసం

- (మిగతా వివరాలు 7లో)







## చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ వల్లే..

# రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమలు




- రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్
- శంషాబాద్ మాదిరిగానే భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందుతుంది
- ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు సులభతరమైన విధానం
- ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక... ఆ పరిశ్రమ పూర్తి బాధ్యత మాదే
- ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ లీడర్‌షిప్ వల్లే ఆర్సెలర్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విడిభాగాల తయారీ నుంచి పోటీతత్వం వరకు భారతదేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్ఓ (మీఖఅత్వఖుఅషెవ, =వజూఖుఅతీ, ఖఅఎ రాజూవతీఞఅశీఅం) రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ నోవాటెల్ హోటల్‌లో శక్రవారం జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ (రాజువీం), ఎంఎస్ఎంఇలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణరంగ ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినపుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శలు చేశారు, ఈ రోజు తెలంగాణ రాష్ట్ర జిఎస్‌డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది, సుందరమైన విశాఖనగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ -2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్పష్టమైన విజన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

**మూడు ముఖ్యమైన అనుకూలతలు**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్టార్టప్ రాష్ట్రం. చంద్రబాబు విజన్, సమర్థ నాయకత్వంలో ఏపీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. ఏపీ ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారుగా సతీష్ రెడ్డి లాంటి ప్రముఖులు కీలకమైన సలహాలు అందిస్తుండగా, సాయికాంత్ వర్మ లాంటి యువ ఐఎఎస్ అధికారులు పెట్టుబడులను పర్యవేక్షిస్తున్నారు. భారతదేశ చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన రామ్మోహన్ నాయుడు లాంటి యువనాయకత్వం ఏపీలో ఉంది. అక్టోబర్‌లో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆసియాలోనే అతిపెద్దదైన గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రాబోతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టు పనులను రెన్యూ సంస్థ రాయలసీమలో ప్రారంభించింది.

మీరు ఆంధ్రప్రదేశ్‌తో ఒకసారి ఒప్పందం చేసుకున్నాక అది మీ ప్రాజెక్ట్ కాదు, పూర్తి బాధ్యత మాది. ఏపీలో పెట్టుబడులు పెట్టే ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలకు సులభతరమైన అనుమతుల కోసం విధానపరమైన మార్పులు తెచ్చామని మంత్రి లోకేష్ తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్, సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన, రక్షణరంగాల్లో పెట్టుబడులకు ఇద్దరు నాయుడులు (చంద్రబాబు నాయుడు, రామ్మోహన్ నాయుడు) వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ప్రపంచ ఓఇఎంలు, ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లు, విద్యావేత్తలను మాతో కలసి పనిచేయాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. ఏరోస్పేస్ భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ నేలపై నిర్మితమవుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెట్టి, కొత్త ఆవిష్కరణలు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీఐఐ ఏపీ చైర్‌పర్సన్ గన్నమని మురళీకృష్ణ, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ, ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ సీఈఓ కరణ్ బీర్ సింగ్ కల్రా, సీఐఐ డిప్యూటీ డైరెక్టర్ సోనాల్ బెనర్జీ, సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!

(6వ పేజీ తరువాయి)

అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటుచేస్తే మోహన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఉండాలని కోరుతున్నా. ఉమ్మడి రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో అనేకపాఠశాలలను సైయెంట్ కంపెనీ ద్వారా ఆయన దత్తత తీసుకుని మెరుగైన ఫలితాలు రాబట్టారు. 60శాతం టాపర్లు ఆ పాఠశాలల నుంచి వస్తున్నారు. మీ నాయకత్వంలో పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మనం ఈ రోజు ప్రశాంతంగా ఉంటున్నామంటే దానికి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికులే కారణం. మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్ వీరమరణం పొందారు. దేశం మొత్తం మురళీనాయక్ వెంట ఉంది. సైనికులు ఎక్కడ కనిపించినావారికి సెల్యూట్‌చేయాలి. జైహింద్.. వందేమాతరం అంటూ మంత్రి లోకేష్ నినదించారు. అనంతరం విద్యార్థుల మధ్య సెల్ఫీలు దిగారు.

**రాబోయే రోజుల్లో ఏఐ వినియోగం పెరుగుతుంది**

అంతకుముందు సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్,బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ..భవిష్యత్‌లో ఏఐ వినియోగం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుంచే నేర్పిస్తే భవిష్యత్‌లో బాగా రాణిస్తారు. అందుకే ఏఐ ల్యాబ్స్‌ను పాఠశాలల్లో ఏర్పాటుచేస్తున్నాం. ఈ రోజు చాలా సంతోషంగా ఉంది. మంత్రి నారా లోకేష్‌తో సమయం పంచుకునే అవకాశం లభించింది. చంద్రబాబునాయుడు కుటుంబంతో నాకు 25 ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. లోకేష్ ఎంత చక్కగా పెరిగాడో అనే ఆనందం తనలో కలుగుతోందన్నారు.

**సైయెంట్ ఏఐ ల్యాబ్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి**

అంతకుముందు విశాఖ చంద్రపాలెం జడ్పీ హైస్కూల్‌లో సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ టూల్స్‌తో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఐ రోబోటిక్స్, స్టెమ్ రోబో, టింకర్ ఆర్బిట్స్,బేసిక్ బ్రెడ్ బోర్డ్ కిట్,ఏఐ ఎక్స్‌ప్లోరర్ కిట్‌లను పరిశీలించారు. వీటితో పాటు ప్రాజెక్ట్ కిట్, మెకాట్రాన్ కార్, స్మార్ట్ ఫార్మింగ్, రోబోటిక్ ఆర్మ్, డిజిటల్ డైస్ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు అరుణశ్రీ, భాగ్యలక్ష్మిలు రూపొందించిన స్మార్ట్ ఫార్మింగ్ ప్రాజెక్టును పరిశీలించి సదరు విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్‌రెడ్డితోపాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులునాయుడు, వేపాడ చిరంజీవిరావు, ఇతర ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలు తీర్చి ఆదుకుంటా

- ఆపన్నులకు మంత్రి నారా లోకేష్ భరోసా
- విశాఖ పార్టీ కార్యాలయంలో 68వ రోజు ప్రజాదర్బార్
- విన్నపాలతో తరలివచ్చిన ప్రజలు
- అందరినీ ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్
- విజ్ఞప్తులు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ



విశాఖపట్నం (చైతన్యరథం): వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ నగరానికి వచ్చిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. శుక్రవారం ఉదయం విశాఖ పార్టీ కార్యాలయంలో 68వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్..వారి వినతులను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.

### వాడబలిజ మత్స్యకారులకు ఆసరాగా నిలవండి

ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలోని వాడబలిజ మత్స్యకారులమైన తాము అరకొర సంపాదనతో అనేక కష్టాలు ఎదుర్కొంటున్నామని.. తమకు బోట్లు, వలలు అందించడంతో పాటు మా ప్రాంతాల్లో పాఠశాలలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఉత్తరాంధ్ర వాడ బలిజమత్స్యకార సంక్షేమసంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తిచేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీఇచ్చారు.

రైలు ప్రమాదంలో రెండు కాళ్లుకోల్పోయిన తనకు ఉద్యోగం కల్పించడంతోపాటు నివాసస్థలం మంజూరు చేయాలని విశాఖ మింది ప్రాంతానికి చెందిన దాడి అవినాష్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తన తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందారని, ఎలాంటి ఆధారం లేని తనను ఆదుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర పోలీసు వారి నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక నవరాత్రుల ఉత్సవాలలో ఊరేగింపు కార్యక్రమంలో సౌండ్ సిస్టమ్స్‌ను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర ఈవెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర వ్యాప్తంగా 5వేల కుటుంబాలు ఉత్సవాలపై ఆధారపడి ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సర్వస్వం కోల్పోయిన తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా యలమంచిలికి చెందిన గుడాల జీవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గత నెల 11వ తేదీన విశాఖపట్నం వెళ్తుండగా తాము ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురికావడంతో తాను, తన సతీమణి, కుమారుడు తీవ్రంగా గాయపడ్డామని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తమ కుమారుడు మృతిచెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

డిగ్రీ చదివిన తమ దివ్యాంగ కుమార్తెకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విశాఖపట్నం 91వ వార్డుకు చెందిన పి.ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

విశాఖ జిల్లా భీమిలి మండలం లక్ష్మీపురంలో ఉన్న తనస్థలంలో నూతన ఇల్లు నిర్మించుకునేందుకు కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ అడ్డుగా ఉందని, సదరు ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలోకి మార్పించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని కె.సత్తిబాబు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.















## రాష్ట్ర యువకుల రక్తంలోనే..

# ఎనర్జీ, టాలెంట్, పట్టుదల

- ప్రభుత్వపరంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తాం
- ప్రపంచస్థాయి మౌలిక వసతులను కల్పిస్తాం
- విద్యాశాఖ నుంచి ఎలాంటి మద్దతు కావాలన్నా అందజేస్తాం
- జాతీయ క్రీడా దినోత్సవంలో మంత్రి లోకేష్
- విశాఖ ఏయూ కన్వెన్షన్ హాల్‌లో క్రీడాకారులను ఘనంగా సత్కరించిన మంత్రి



విశాఖపట్నం (చైతన్యరథం): ఎనర్జీ, టాలెంట్, డిటర్మినేషన్ మన ఆంధ్ర రాష్ట్ర యువకుల బ్లడ్ లోనే ఉందని, ప్రభుత్వ పరంగా క్రీడాకారులను పోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారత హాకీ లెజెండ్, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతినిపురస్కరించుకుని శాప్ ఆధ్వర్యంలో విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మేజర్ ధ్యాన్ చంద్, తెలుగు భాషా వికాసానికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కేబినెట్ మీటింగ్‌లో స్పోర్ట్స్ గురించి చాలా చర్చించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవనన్న కూడా స్పోర్ట్స్‌ను ప్రమోట్ చేయాలని, గ్రాస్ రూట్ మూమెంటమ్ క్రియేట్ చేయాలన్నారు. ఇప్పుడున్న పిల్లలు యూట్యూబ్, పబ్జీలకు అలవాటు పడ్డారు. వీటికి ఫుల్‌స్టాప్ పెట్టాలంటే గ్రాస్‌రూట్ మూమెంటమ్ క్రియేట్ చేస్తేనే సమాజంలో మార్పు వస్తుందని మేమందరం చర్చించాం, నమ్మాం. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఒకగ్రాస్‌రూట్ మూమెంటమ్ క్రియేట్ చేశారు. ఇది ప్రారంభం మాత్రమే. 24వేల మంది యువకులు దాదాపు పది క్రీడల్లో పాల్గొని.. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సుమారు 462 మంది విన్నర్స్ మనముందు ఉన్నారు. మిమ్మల్నందరినీ చూస్తే నాకు ఒకటి గుర్తుకువస్తుంది. ఎనర్జీ, టాలెంట్, డిటర్మినేషన్ మన ఆంధ్ర రాష్ట్ర యువకుల బ్లడ్ లోనే ఉంది. ఈ రోజు వేదికపైన కూర్చొన్న వారిని గమనిస్తే.. ఈ స్థాయికి రావడం వెనుక చాలా త్యాగం ఉంది. కోనేరు హంపీ తాను ఎదుర్కొన్న కష్టాల గురించి మాట్లాడారు. క్రీడల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించని పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయి. పట్టుదల, కమిట్‌మెంట్ ఉంటే రాబోయే రోజుల్లో మీరు కూడా ఈ వేదికపై కూర్చొనే అవకాశం కలుగుతుందని యువతకు మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

### ప్రభుత్వపరంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

ప్రభుత్వపరంగా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తాం. దేశానికే కాదు.. ప్రపంచానికే ఏపీని క్రీడా రాజధానిగా మార్చాలనేది మా లక్ష్యం. మొదట విద్యా వ్యవస్థలోనే మార్పు తీసుకువస్తాం. అందుకే ప్రతి శనివారం నో బ్యాగ్ డే ప్రకటించాం. లైఫ్ స్కిల్స్, స్పోర్ట్స్‌ను ప్రోత్సహిస్తాం. తొలి అడుగు మాత్రమే వేశాం. అన్నీ సాధించామని చెప్పడం లేదు. చేయాల్సింది చాలా ఉంది. ఇది కేవలం ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యం కాదు. ప్రైవేటు సంస్థలు కలిసికట్టుగా రావాలి. మనం జేఎస్‌డబ్ల్యూ, జీఎంఆర్ వంటి సంస్థలను చూశాం. అద్భుతంగా ఫండింగ్ చేస్తున్నారు. వాళ్లందరినీ ఒక ప్లాట్‌ఫాం పైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఒక గ్రాస్‌రూట్ మూమెంటమ్ క్రియేట్ చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ వివరించారు.

### క్రీడల కోసం ప్రపంచస్థాయి మౌలిక వసతులు

క్రీడల కోసం ప్రపంచస్థాయి మౌలిక వసతులను కల్పిస్తాం. మిమ్మల్నందిరినీ ప్రమోట్ చేస్తాం. ఇది కేవలం మెడల్స్ కోసం మాత్రమే కాదు. ప్రజల ఆరోగ్యం కోసం కూడా. మంగళగిరిలో 45 పార్క్‌లను నిర్మిస్తున్నాం. దీనివల్ల సోషల్ ఇంటిగ్రేషన్ కూడా ఏర్పడుతుంది. సింగపూర్‌లో సోషల్ హార్మోనీ క్రియేట్ చేసేందుకు అందరూ కలిసికట్టుగా ప్రయత్నిస్తారు. ఇది చాలా అవసరం. అందరికీ అద్భుత అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వేదికపై ఉన్న ప్రముఖ క్రీడాకారులకు నేను అభిమానిని. వారు సాధించిన విజయాలు, పోరాడిన తీరు చూసి చాలా గర్వపడతా. అలాంటి వారిలో తెలుగువారు కూడా ఉన్నారని నేను గర్వంగా ఫీల్ అవుతా. క్రీడాకారులకు తాను వ్యక్తిగతంగా చాలా మద్దతుగా ఉంటానని మంత్రి లోకేష్ తెలిపారు.

### సాధించాలనే పట్టుదల, కసి ఉండాలి

మనలో పట్టుదల, కసి ఉండాలి. అప్పుడే సాధించ గలగుతాం. జీవితంలో సక్సెస్ అంత సులభంగా రాదు. అనేక కష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వాటన్నింటిని తట్టుకుని నిలబడాలి. మనల్ని అవమానించిన వారికి గుణపాఠం చెప్పాలనే కసి ఉండాలి. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు జీవిత ప్రయాణం చూస్తే..విజయాలు మాత్రమే కనిపిస్తాయి. అయితే వాటి వెనుక అనేక వైఫల్యాలు కూడా ఉంటాయి. ఫెయిల్యూర్స్ ఎప్పుడూ వారిని ఆపలేదు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని అహర్నిశలు కష్టపడ్డారు. విద్యాశాఖ వద్దని నాకు చాలా మంది చెప్పారు. నేను కష్టమైన మార్గాన్నే ఎంచుకుంటాను. సవాళ్లను స్వీకరించాలి. జిల్లా, రాష్ట్రం, దేశం గర్వపడే విధంగా చేయాలి. కేంద్రం కూడా మద్దతుగా నిలుస్తోంది. ఇటీవల యోగంధ్ర కూడా నిర్వహించుకున్నామని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

### ఎలాంటి మద్దతు కావాలన్నా అందజేస్తాం

విద్యాశాఖ నుంచి ఎలాంటి మద్దతు కావాలన్నా ఇస్తాం. క్రీడల్లో బాగా రాణించాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో భాగంగా క్రీడాకారులు సాధించిన విజయాలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన నగదు బహుమతులు, రిజర్వేషన్లలో తగిన ప్రాధాన్యత కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం. ఇది కేవలం మెడల్స్ గురించేకాదు..నేను మా అబ్బాయి దేవాన్ష్‌ను చూస్తా. మేం ఉదయం లేపకుండానే తనంతట తానే క్రమ శిక్షణతో 6 గం.లకు లేచి చెస్ ఆడతారు. ఇక్కడున్న ప్రముఖ క్రీడాకారులు తమ విలువైన సూచనలు ఇవ్వాలి. జీవనశైలి వ్యాధులు, ముఖ్యంగా డయాబెటిస్ వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. ఆటలతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇక్కడున్న వారు రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

అనంతరం జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖ క్రీడాకారులు పీ గోపీచంద్,ఎంఎస్‌కే ప్రసాద్, కోనేరు హంపీని మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించారు.వివిధ క్రీడల్లో రాణించిన సాకేత్ సాయి మైనేని, యర్రాజి జ్యోతి, ఈ.రజిని, డి.జ్యోతికశ్రీ, షేక్ జెఫ్రిన్, పి.శివారెడ్డి, సత్యగీతతో పాటు పలువురు క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి,ఎంపీ శ్రీభరత్, మంత్రులు వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండీ పీఎస్ గిరీషా, ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, తదితరులు పాల్గొన్నారు.







## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే

# 3 శాతం స్పోర్ట్స్ కోటా

- మహిళా క్రికెటర్ల విజయాలు స్ఫూర్తిదాయకం
- రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రణాళికలు
- తల్లిదండ్రుల మైండ్‌సెట్‌లో మార్పు రావాలి
- భారత మహిళా క్రికెట్ జట్టు క్రీడాకారిణులతో ముఖాముఖిలో మంత్రి లోకేష్



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే 3శాతం స్పోర్ట్స్ కోటా అమలు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. బ్రేకింగ్ బౌండరీస్ విత్ నారా లోకేష్ పేరిట భారత మహిళా క్రికెటర్లతో విశాఖలో శు క్రవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... క్రీడలను ప్రోత్సహించడంలో సీఎం చంద్రబాబునాయుడికి ప్రత్యేకమైన చరిత్ర ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆఫ్రో ఏషియన్ గేమ్స్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా గ్రామాన్ని కూడా ఆయన నిర్మించారు. ఆంధ్రప్రదేశ్ లో రాబోయే పదేళ్లలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాం. గ్రాస్ రూట్ లెవల్‌లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. అయితే క్రీడల్లో బాలికలను ప్రోత్సహించే విషయంలో తల్లిదండ్రుల మైండ్ సెంట్‌లో మార్పు రావాల్సి ఉందని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు.







### పదేళ్లలో క్రీడాభివృద్ధికి ప్రణాళికలు

ఇప్పటికిప్పుడు క్రీడలను అభివృద్ధి చేయడానికి మౌలిక సదుపాయాలు, ప్లేగ్రౌండ్ల కొరత ఉంది. రాష్ట్రంలో 43వేల పాఠశాలలు ఉన్నా తగినంతమంది పీఈటీలు లేరు. ఈ పరిస్థితుల్లో ఒక్కసారిగా క్రీడారంగాన్ని మార్చడం కష్టతరమైన పని అన్నారు. విభిన్న నేపథ్యాల నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగిన మీ ప్రయాణం అంత తేలికైనది కాదు, చాలా కాలం పాటు మహిళల క్రికెట్‌ను పురుషుల ఆటకు సబ్ సెక్టార్‌గా మాత్రమే చూసేవారు. మీకు సరిపడా మీడియా కవరేజ్, సదుపాయాల కొరత, ప్రోత్సహా లేమి వంటి ఎన్నో సమస్యలను మహిళా క్రికెటర్లు ఎదుర్కొన్నారు. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మీ అసమాన ప్రతిభతో భారత క్రీడాభిమానులు తలెత్తుకునేలా చేశారని కొనియాడారు. గత వరల్డ్ కప్‌లలో మీ ప్రదర్శన అద్భుతంగా ఉంది, మీ మ్యాచులకు అభిమానులు హర్షధ్వానాలతో మద్దతు తెలిపారు. ఈసారి కూడా మీ ప్రదర్శన మరింత మెరుగ్గా ఉంటుందని భావిస్తున్నా. మీరు పొందిన ఆసియా గేమ్స్ బంగారు పతకం (2022), ఐసీసీ అండర్-19 మహిళల టీ20 కప్ (2025), ఏడుసార్లు ఆసియా కప్ గెలవటం.. అద్భుతమైన విజయాలు మాత్రమే కాదు, అవి మీలో దాగి ఉన్న అద్వితీయమైన శక్తికి నిదర్శనమని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

### బీసీసీఐ చొరవ అభినందనీయం

లింగ అసమానతలను తొలగించేందుకు బీసీసీఐ చొరవ అభినందనీయం. మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్ ఫీజు, సమాన వేతన విధానాన్ని తీసుకువచ్చినందుకు బీసీసీఐకి అభినందనలు. జెండర్ తో సంబంధం లేకుండా క్రికెటర్లను ప్రోత్సహించడంలో ఇదో కీలకమైన పరిణామం. అయితే ఇది ఆరంభం మాత్రమే. ప్రాథమిక స్థాయిలో సదుపాయాల మెరుగుదల, మహిళల క్రీడలకు ప్రోత్సహం కల్పిస్తేనే బాలికల క్రీడాకలలు నెరవేరతాయి. మేము మహిళా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లు, వార్షిక కోచింగ్ క్యాంప్‌లు, హాస్టల్ వసతి వంటి క్రియాశీలకమైన కార్యక్రమాలు చేపట్టాం. దీనివల్ల ప్రతిభ గల క్రీడాకారిణులకు ఉద్యోగ, విద్యా అవకాశాలు మరింత మెరుగవుతాయి. క్రీడాకారిణులకు ప్రయాణ భత్యం, పారా-అథ్లెట్లు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించడం ద్వారా అవకాశాలను మరింత విస్తరిస్తామని లోకేష్ పేర్కొన్నారు.

### క్రీడాకారులకు ప్రత్యేక పాఠ్యాంశాలు

ఈ సందర్భంగా మహిళా క్రీడాకారిణులు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి పలు సూచనలు చేశారు. టోర్నమెంట్లలో పాల్గొనే మహిళా క్రీడాకారులకు సులభతరమైన ప్రత్యేకపాఠ్యాంశాలు రూపొందించాలి. ఇంటర్ స్కూల్ నుంచి జాతీయస్థాయి వరకు క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ఎకో సిస్టమ్ కల్పించాలి. క్రీడలపై ఆసక్తి ఉన్న నిరుపేద క్రీడాకారిణులకు స్కాలర్ షిప్‌లు, స్పోర్ట్స్ కిట్లు అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందకు ప్రత్యేక స్పోర్ట్స్ క్యాంపులు నిర్వహించాలి. స్పోర్ట్స్ ను కూడా ప్రత్యేక పాఠ్యాంశంగా చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా మాజీ క్రికెటర్ మిథాలీరాజ్, భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్టార్ బ్యాటర్, ఐపీఎల్‌ల్లో ఆర్‌సీబీ కెప్టెన్ స్మృతి మందానా, మిడిల్ ఆర్డర్ బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, అంతర్జాతీయ క్రికెటర్ ఎంఎస్‌కె ప్రసాద్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, విశాఖపట్నం ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్, తదితరులు పాల్గొన్నారు.











చైతన్యరథం

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ జిల్లాలో ఒకరోజు పర్యటనకు శుక్రవారం ఉదయం చేరుకున్న ముఖ్యమంత్రికి స్థానిక నేతలు, అధికారుల ఘన స్వాగతం పలికారు. ఉదయం 11-45 గంటలకు హెలికాప్టర్ ద్వారా బీచ్ రోడ్డులోని కోస్టల్ బ్యాటరీ వద్దకు చేరుకున్న చంద్రబాబుకు విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోంమంత్రి వంగలపూడి అనిత, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్, విఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె మయూర్‌అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, విఎమ్ఆర్డిఏ కమిషనర్ కె విశ్వనాథన్, ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృధ్వి తేజ్, విశాఖ ఆర్డీవో పి శ్రీలేఖ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి హోటల్ నోవాటెల్‌కు బయలుదేరి వెళ్లారు.



## జాతీయ ప్రయోజనాలపై
# పార్టీలకు అతీతంగా ఉండాలి

- ప్రజా ప్రతినిధులకు లోక్‌సభ స్పీకర్ బిర్లా పిలుపు
- ఒరిసాలో ఎస్సీ, ఎస్టీల జాతీయ సమావేశం ప్రారంభం



ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల కమిటీల అధ్యక్షుల జాతీయ సమావేశానికి హాజరైన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, మిరియాల శిరీష, బోనెల విజయచంద్ర, మురళీమోహన్, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ.

భువనేశ్వర్ (చైతన్య రథం): "ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి, సాధికారతలో పార్లమెంటరీ, శాసనసభ కమిటీల పాత్ర" అంశంపై భువనేశ్వర్‌లోని లోక్ సేవా భవన్ కన్వెన్షన్ సెంటర్ వేదిగా రెండు రోజుల జాతీయ సమావేశం శుక్రవారం ప్రారంభమైంది. నేషనల్ సెమినార్‌ను ప్రారంభించిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా.. "షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ" సావనీర్‌ను విడుదల చేశారు. సమావేశా నికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పార్లమెంటు, రాష్ట్ర/ కేంద్ర పాలిత ప్రాంతాల కమిటీల అధ్యక్షులు సెమినార్ కు హాజరయ్యారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, ఒడిశా సీఎం మోహన్ చరణ్, కేంద్ర కేబి నెట్ మంత్రులు జువల్ ఓరం, ధర్మేంద్ర ప్రధాన్ తదితరులుతొలిరోజు సెమినార్‌కు హాజరయ్యారు. జాతీయ సమావేశంలో స్పీకర్ బిర్లా ప్రారంభోప న్యాసం చేస్తూ.. ప్రజాప్రతినిధులు జాతీయ ప్రయోజనా లకు సంబంధించిన అంశాలపై పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. శాసన సభా సమావేశాల సంఖ్య తగ్గడం, శాసనసభలలో సభ్యుల అంత రాయం కలిగించే ప్రవర్తనపై స్పీకర్ బిర్లా ఈసందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభలలో చర్చలు మరియు సంభాషణల స్థాయి తగ్గడం ఆందోళన కలిగించే విషయమేనన్నారు. రాజ్యాంగ దార్శనికతను పునరుద్ఘాటిస్తూ.. సామాజిక న్యాయం, అవకాశాల సమానత్వం భారత రాజ్యాంగం నిర్వచించేలక్షణాలు మాత్రమే కాదని, గత 75ఏళ్లుగా భారత ప్రజా స్వామ్య ప్రయాణానికి మార్గదర్శక స్ఫూర్తి అని నొక్కి చెప్పారు.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, అణగారిన వర్గాలు గౌరవం దశాబ్దాలుగా నిర్దుష్ట రూపాన్ని సంతరించుకుందని,ఇది భారత ప్రజా స్వామ్య పరిపక్వత, సమ్మిళితత్వాన్ని ప్రతిబింబిస్తుందని బిర్లా వ్యాఖ్యానించారు. సామాజిక న్యాయాన్ని నిర్ధారించడంలో కమిటీల పాత్రను మరింత బలోపేతం చేసే అర్ధవంతమైన తీర్మానాలు, ఆచరణా త్మక సూచనలు, వినూత్న ఆలోచనలకు రెండురోజుల జాతీయ సమావేశం దారి తీస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ చర్చలు సమ్మిళిత, సమాన సమాజానికి రోడ్ మ్యాప్ నిర్మాణానికి దోహదపడు తుందని అంటూ.. 2047నాటికి విక్షిత్ భారత్ ఆకాంక్షకు ఊతమిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి దీర్ఘకాలిక విధాన రూపకల్పనలో సమావేశ ఫలితం మార్గనిర్దేశం చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# కృష్ణా జలాలతో కుప్పానికి ఉజ్వల భవిష్యత్తు!

కుప్పానికి కృష్ణా జలాలు చేర్చడంతో అన్నదాతల ఆనందానికి అవధులు లేవు. 2019 ఎన్నికల నాటికి హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువ పనులు గత తెలుగుదేశం ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసింది. ఆ తరువాత హంద్రీ-నీవా కాలువను పూర్తిచేసి కుప్పానికి నీళ్లిస్తానని 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి.. ఆ హామీని గాలికి వదిలేసారు. తర్వాత 2024 ఎన్నికల ముందు హంద్రీ-నీవా పెండింగ్ పనులను పూర్తిచేసి కృష్ణా జలాలను కుప్పానికి తీసుకు వస్తానని ప్రతిపక్షనాయడిగా చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే ఆగమేఘాలమీద నిధులు విడుదల చేసి లైనింగ్‌తోపాటు, ఇతర పెండింగ్ పనులను 15 నెలల్లో పూర్తి చేయించారు. ఇందుకోసం రూ.560 కోట్లు వెచ్చించినట్టు సమాచారం. హంద్రీ-నీవా, గాలేరు-నగరి కాలువల ద్వారా కృష్ణా జలాలు రాయలసీమకు తరలించాలనేది దశాబ్దాల ప్రణాళిక. ఎన్టీఆర్ హయాంలో పట్టాలైతే ఎక్కింది, కానీ ఆ తర్వాత కాలంలో పెద్దగా పురోగతి లేదు. 38 టిఎంసీ కృష్ణా జలాలను మళ్ళించి 2.6 లక్షల ఎకరాలకు సాగునీరు, 640 గ్రామాలకు త్రాగునీరు అందించాలని అప్పట్లో అభిలషించిన ఎన్టీఆర్ కల ఇప్పుడు నెరవేరింది. నంద్యాల జిల్లా మాల్యాల పంపింగ్ స్టేషన్‌వద్ద గత జూలై 17న సీఎం చంద్రబాబు కృష్ణా జలాలను హంద్రీ-నీవా కాలువకు విడుదల చేశారు. అక్కడినుంచి పరుగులు తీస్తూ వచ్చిన కృష్ణమ్మ.. కుప్పం నియోజకవర్గంలోకి ప్రవేశించడంతో కుప్పం రైతాంగం సంబరాలు చేసుకుంటోంది. దీని ద్వారా 6,300 ఎకరాలు సాగులోకి రానున్నది. కుప్పం బ్రాంచి కెనాల్ పొడవు 123.641 కిలోమీటర్లు. మధ్యలో 330 నిర్మాణాలు ఉన్నాయి. మూడు పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని పంపు చేస్తున్నారు. కాలువ పొడవునా 5.350 కిలోమీటర్లు, 39.225 కిలోమీటర్లు, 60.715 కిలోమీటర్ల దూరాలలో ఈ పంప్‌హౌస్‌లను నిర్మించారు. కాలువ ద్వారా పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు చెందిన 8 మండలాల పరిధిలోని 110 చెరువుల కింద 6,300 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానున్నది. అంతేకాక హంద్రీ-నీవా జలాలతో 4.02 లక్షలమందికి తాగునీటి సమస్య తీరనుంది. సొంత నియోజకవర్గం కుప్పం ప్రజల చిరకాల కలలు సాకారం చేసిన సీయం చంద్రబాబు.. నేడు హంద్రీ-నీవా కాలువకు జలహారతి ఇవ్వనున్నారు. కుప్పం నియోజకవర్గం పొడవునా ప్రవహించే కాలువ ద్వారా భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి, ఎండిపోయిన బోరుబావులు రీచార్జి కానున్నాయి. ప్రస్తుతం నియోజకవర్గంలో భూగర్భ జలాలు 700-1200 అడుగుల లోతులో ఉండటంతో వందల బోర్లు నిరుపయోగంగా మారాయి. ఇకపై బోరు ఎండి పోతుందేమో అనే బెంగలేకుండా కుప్పం రైతులు పంటలు వేసుకోవచ్చు. దీంతో కుప్పం రైతులు తమ బంగారు భవిష్యత్తు సాకారం చేసిన సీఎం చంద్రబాబు రైతు భాంధవుడంటూ జేజేలు పలుకుతున్నారు. అయన చేసిన భగీరథ ప్రయత్నంతో తాము ఇక పట్టిందల్లా బంగారమేనని, మట్టినుంచి మాణిక్యాలు పండించుకోవచ్చని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వర్షాధారమైన కుప్పం భూములు నీటికోసం ఆరాటపడిన నేల. రైతులు పంటల కోసం ఆకాశాన్ని ఆశ్రయించేవారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడేవారు. దాంతో దూరదృష్టివున్న చంద్రబాబు ఆ దురవస్థను మార్చాలని సంకల్పించారు. నా కుప్పం ప్రజలు దాహార్తితో ఉండకూడదని.. వారి దాహం తీర్చిన దాత చంద్రబాబు. ఆయన ఆలోచనతోనే కృష్ణా జలాలు అనేక వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి, పర్వతాలను చీల్చుకుంటూ, సొరంగాలను దాటుకుంటూ, వాగులు, వంకలు, పల్లెలు దాటి కుప్పానికి చేరాయి. అక్కడికి చేరిన ప్రతి చుక్కలోనూ చంద్రబాబు కృషి, పట్టుదల, ప్రజలపట్ల బాధ్యత, అభిమానమే ప్రతిఫలిస్తోంది. రాయలసీమలో వ్యవసాయం ప్రధానంగా భూగర్భ జలాల ఆధారంగా, బావుల నుండి నీళ్లు తోడి, చెరువులు, కుంటల కింద సాగు చేసేవారు. కాలక్రమంలో బావులను పూడ్చేశారు. విద్యుత్తు బోరుబావుల వ్యవసాయం మొదలైంది. పెరిగిన జనాభాతో పెరిగిన సాగు విస్తీర్ణంతో భూగర్భ జలాలు తరిగిపోయాయి. చెరువులు వట్టిపోయాయి. వ్యవసాయాన్ని పక్కనపెట్టి, తాగునీటికే దుస్థితి నెలకొన్నది. వానొస్తే వ్యవసాయం, వాన రాకుంటే వలస అంతే! రైతులు వేచి చూసారు. ఏళ్లు గడిచాయి. కంట కన్నీరు తప్ప, చుక్క నీటి బొట్టు చూడడం గగనమైంది. నేడు భగీరథుడు చంద్రబాబు ప్రయత్నం ఫలించి కుప్పంవాసులు ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్న స్వప్నం ఇన్నాళ్లకు సాకారమైంది. శ్రీశైలం నుంచి దాదాపు 600 కిలోమీటర్లకు పైగా ప్రవహించి కుప్పానికి చేరాయి నీళ్ళు. ఆ నీళ్లే కుప్పానికి అమృతతుల్యం కానున్నాయి. కరవు రక్కసి నుండి రైతులను కాపాడేందుకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో రెండు దశాబ్దాల క్రితం బిందు, తుంపర సేద్యాన్ని రైతులకు పరిచయంచేసి, సాగు బాగులో బాబు కొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. నేడు సాగును మరింత విస్తరించే క్రమంలో కృష్ణా జలాలను హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం ద్వారా కుప్పానికి తరలించడంలో సఫలీకృతులయ్యారు చంద్రబాబు. నవంబరు నాటికి కుప్పానికి కృష్ణమ్మ నీటిని తరలిస్తామని ఇచ్చిన మాటను 3 నెలలు ముందే నెరవేర్చడం కుప్పం ప్రాంతం రైతాంగంపట్ల చంద్రబాబు చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. కుప్పం నియోజకవర్గవ్యాప్తంగా 554 చెరువులున్నట్టు సమాచారం. దశాబ్దాలుగా తీవ్ర వర్షాభావంతో అధికశాతం చెరువులు నీరులేక అడుగంటి పోయాయి. రాయలసీమ జీవనాడి హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువను విస్తరించి పూర్తిస్థాయి ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచాలనే సీఎం చంద్రబాబు సంకల్పం సాకారమవుతోంది.

కుప్పం నియోజకవర్గంలో భూగర్భ జలాలు లోతుగా ఉండటం, వర్షపాతం తక్కువగా రావడంవల్ల తాగునీరు, సాగునీరు రెండింటికీ తీవ్రమైన కష్టాలు ఎదురయ్యాయి. కుప్పానికి కృష్ణా జలాలు రావడం, అక్కడి ప్రజల కల సాకారం కావడం చంద్రబాబు నాయకత్వానికి ఒక గుర్తింపు. కృష్ణా జలాలు కుప్పానికి అనేది ఓ కల. ఆ కలను సాకారం చేసిన ఘనత చంద్రబాబుదే. కుప్పానికి నీళ్లు రావడమనేది సాధారణ విషయం కాదు. అది ఒక మహా ప్రయాణం. కర్నూలులోని సంగమంవద్ద నుంచి కృష్ణా జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా ముందుకు నడిపించారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి మహత్తర ప్రాజెక్టులు ఆ నీటిని అనంతపురం, కడపదాటి చిత్తూరు వైపు నడిపించాయి. ఇది కేవలం నీటి ప్రయాణం కాదు. కుప్పాన్ని ఉజ్వల భవిష్యత్తువైపు తీసుకెళ్లే జీవనయానం. నీటితో నిండనున్న చెరువులు, రైతుల ముఖంలో వెలిసిన చిరునవ్వు. చంద్రబాబు నాయుడు సాధించిన అద్భుతమని చెప్పాలి.

2024 ఎన్నికలకు సరిగ్గా నాలుగైదు నెలల ముందు.. హంద్రీ-నీవా కాలువకు నీళ్లను విడుదల చేస్తున్నామంటూ జగన్ ఆడిన జలనాటకం అందరూ చూసారు. 2024 ఫిబ్రవరి 26న రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువకు నీటిని విడుదల చేస్తున్నట్టు ఒక సెట్టింగ్ వేసి, బటన్ నొక్కి గేటు ఎత్తి హడావుడి చేశారు. కానీ అదంతా వట్టి మోసం, దగా అని, అది కేవలం ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేందుకే జగన్‌రెడ్డి ఆడిన జల డ్రామా అన్న విషయం రోజుల్లోనే బయటపడింది. ఎన్నికల ముందు కుప్పం రైతులను మాయ చేసేందుకు నీళ్లు లేని కాలువను ట్యాంకర్లతో నింపి.. దానికి కృత్రిమ గేటుపెట్టి, రంగురంగుల పూలదండలు వేసి బటన్ నొక్కి కుప్పానికి కృష్ణా జలాలు వచ్చేశాయి. నియోజకవర్గంలోని అన్ని చెరువులూ నీటితో నిండిపోతాయి. కుప్పం సస్యశ్యామం అయిపోతుంది అంటూ మాయ చేయడం సాధారణ నాయకులకు సాధ్యమా? ప్రారంభోత్సవానికి రూ.కోట్లు వెచ్చించి.. చంద్రబాబుపై ఆరోపణలు చేయడానికి అప్పటి సీఎం జగన్ ఈ జలనాటకం ఆడారు. కుప్పానికి సాగునీరు సాకారం కావడం సీఎం చంద్రబాబు దక్షతకి దాఖలుగా నిలిచింది. సాగునీటి సమస్య పరిష్కారంతో కుప్పం నియోజకవర్గ ముఖ చిత్రం మారనుంది.

- నీరుకొండ ప్రసాద్

# రప్పా..రప్పా రాజకీయం

# ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకు కుట్ర!

- చంపితే డబ్బే డబ్బు అంటూ వీడియో
- మద్యం మత్తులో రౌడీషీటర్ల మాటలు వైరల్
- వారంతా కరడుగట్టిన నేరస్థుడు అవిలేల శ్రీకాంత్ మనుషులే
- లేడీడాన్ నిడిగుంట అరుణ స్కెచ్
- గూడూరు/సూళ్లూరుపేట ఎమ్మెల్యే టికెట్టు ఇస్తామని వైసీపీ పెద్దల హామీ



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు భారీ కుట్ర జరిగినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఎమ్మెల్యే కోటంరెడ్డిని చంపితే డబ్బే డబ్బు అంటూ వీడియోలో మాటలు వినిపిస్తున్నాయి. కోటంరెడ్డిని చంపాలని ఐదుగురు రౌడీషీటర్లు మాస్టర్ ప్లాన్ వేసినట్టు సమాచారం. వైసీపీ హయాంలో నెల్లూరు జిల్లాలో చక్రం తిప్పిన లేడీ డాన్ నిడిగుంట అరుణ ద్వారా రౌడీషీటర్లు అవిలేల శ్రీకాంత్, జగదీష్, తదితరులు పథకం రచించినట్టు గుర్తించారు. కోటంరెడ్డిని హత్య చేస్తే వచ్చే ఎన్నికల్లో గూడూరు లేదా సూళ్లూరుపేట ఎమ్మెల్యే టికెట్టు ఇస్తామని ఆరుణకు వైసీపీ కీలక నేత ఒకరు హామీ ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. కాగా ఈ కుట్ర విషయం వెల్లడి కాగానే ఎమ్మెల్యే కోటంరెడ్డికి హోంమంత్రి అనిత ఫోన్ చేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఏపీలో 11 సీట్లకే పరిమితమైనప్పటికీ వైసీపీ నేతల అరాచకాలు అంతకంతకూ పెరుగుతున్నాయని చెప్పేందుకు మరో నిలువెత్తు సాక్ష్యం ఇది. మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆ ఎన్నికల్లో తనకు గట్టి పట్టున్న నెల్లూరు రూరల్ నుంచి మరోమారు ఎమ్మెల్యేగా గెలిచారు. వరుసగా గెలుస్తూ వస్తున్న కోటంరెడ్డిని హత్య చేసేందుకు వైసీపీ నేతలు భారీ ప్లానే వేశారు. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.

ఈ వీడియోలో కొందరు రౌడీ షీటర్లు విపరీతమైన మద్యం మత్తులో తూలుతూ కోటంరెడ్డిని హత్య చేస్తే మనకు డబ్బే డబ్బు అన్న మాటలు చాలా స్పష్టంగా వినిపిస్తున్నాయి. వీడియోలో ఉన్న వారంతా రౌడీ షీటర్లే. వారంతా శ్రీకాంత్ పెంచి పోషిస్తున్న ముఠాలో కీలక సభ్యులు. శ్రీకాంత్ జైలు నుంచి ఇచ్చే ఆదేశాలను.. అరుణ వీరికి చేరవేస్తుంది. నిజం చెప్పాలంటే.. అరుణనే వీరిని ఓ ముఠాగా నడుపుతోందన్న అనుమానాలు ఉన్నాయి. వీరంతా పలు నేరాల్లో నిందితులు. ఈ వీడియో వైరల్ కావడంతో పోలీసులు వెంటనే స్పందించి విచారణ ప్రారంభించారు. వీడియోలో ఉన్న వారిపై నిఘా పెట్టి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ వీడియోను షూట్ చేసింది ఎవరు అన్నదానిపైనా విచారణ జరుపుతున్నారు. అరుణ సమక్షంలోనే ఈ కుట్ర జరిగిందా.. ఇంకెవరైనా ఉన్నారా అన్నది పోలీసులు తేల్చనున్నారు.

ఇదిలా ఉంటే నిడిగుంట అరుణను కోటంరెడ్డి హత్య దిశగా ఆమెను పురిగొల్పింది మాత్రం వైసీపీకి చెందిన ఓ కీలక నేతగా భావిస్తున్నారు. అనుకున్నట్లుగా కోటంరెడ్డిని హత్య చేయిస్తే వచ్చే ఎన్నికల్లో గూడూరు లేదంటే సూళ్లూరుపేట ఎమ్మెల్యే టికెట్టు ఇప్పిస్తానని కూడా ఆయన ఆమెకు హామీ ఇచ్చారట. ఇంత పెద్ద హామీ రావడం, అప్పటికే తనకు ఓ గ్యాంగ్ ఉమెన్‌గా గుర్తింపు రావడం మనసులో పెట్టుకున్న అరుణ ఆ వైసీపీ నేత హామీకి ఒప్పేసుకుందట. వెంటనే రంగంలోకి దిగేసి రౌడీ షీటర్లను ఏర్పాటు చేసి, వారికి భారీ మొత్తం ఆఫర్ చేసినట్టు సమాచారం.

ఈ హత్య కుట్ర వెనుక వైసీపీ పెద్దల హస్తముందని టీడీపీ శ్రేణులు సందేహం వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాకుండా.. వైఎస్ వివేకా హత్య తరహాలోనే ఎమ్మెల్యే కోటంరెడ్డిని అంతమొందించాలని కుట్రపన్నారనే చర్చలూ జరుగుతున్నాయి.

నిజానికి శ్రీకాంత్‌కు పెరోల్ కోసం సిఫారసు చేసిన ఇద్దరు ఎమ్మెల్యేల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒకరు. ఈ విషయాన్ని ఆయన ఒప్పుకున్నారు కూడా. అయితే తన సిఫారసు లేఖ తిరస్కరణకు గురయిందని ఆయన చెప్పారు. అయితే ఇప్పుడు ఆయననే ఈ ముఠా హత్య చేయాలనుకోవడం ఏమిటన్న ప్రశ్న వస్తోంది. కోటంరెడ్డిని హత్య చేస్తే డబ్బు వస్తుందని మాట్లాడుకున్నారు. ఎవరు ఇస్తారన్నారు.. ఎవరు బేరం పెట్టారన్న విషయం కూడా పోలీసులు తేల్చాల్సి ఉంది.

నెల్లూరు జిల్లాలో అధికార పార్టీ ఎమ్మెల్యేల పైనే ఇలా వరుస బెదిరింపులు రావడం గమనార్హం. ఇటీవలే కోవూరు టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సైతం తనను హత్య చేస్తానని బెదిరిస్తూ ఫోన్ కాల్స్ చేస్తున్నారని, మెసెజ్‌లు పెడుతున్నారంటూ ఆరోపించారు, ఇప్పుడు ఏకంగా కోటంరెడ్డి హత్యకు కుట్ర పన్నిన వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యింది. అయితే ఈ బెదిరింపులు ఎదుర్కొన్న ఇద్దరు నేతలు గతంలో వైసీపీ నుండి జగన్‌ను విమర్శిస్తూ బయటకు వచ్చి టీడీపీలో చేరిన వారు కావడం విశేషం. టీడీపీ నేతలను రప్పా రప్పా నరుకుతాం అంటూ వైసీపీ క్యాడర్ పోస్టులు పెడుతుంటే వాటిని పార్టీ అధినేత జగన్ తప్పేముంది అంటూ ప్రోత్సహిస్తున్నారు, ఇక ఆ పార్టీ నాయకులు కూడా పార్టీ క్యాడర్ ను హింస వైపు ప్రోత్సహిస్తున్నారు. ఈ తరహా ప్రతిపక్ష రాజకీయం రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చే ప్రమాదం ఉంది.

### ఉద్వేగానికి గురైన కోటంరెడ్డి...

వీడియో వెలుగులోకి రావడంతో ఎమ్మెల్యే కోటంరెడ్డి ఉద్వేగానికి గురయ్యారు. హత్యకు కుట్ర వీడియోపై మాట్లాడేందుకు ఆయన నిరాకరించారు. మంత్రి పదవి కంటే తనకు ప్రాణాలే ముఖ్యమని ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై పార్టీ నాయకత్వానికి కోటంరెడ్డి సమాచారం ఇచ్చినట్టు తెలిసింది.

### ఎమ్మెల్యే కోరితే రక్షణ కల్పిస్తాం: ఎస్పీ

రౌడీషీటర్ల వీడియో రిలీజ్ అంశం తమ దృష్టికి వచ్చిందని నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ఎమ్మెల్యే కోటంరెడ్డితో మాట్లాడుతాం. ఆయన కోరితే రక్షణ కల్పిస్తామని చెప్పారు. దీనిపై విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే పూర్తి విషయాలు వెల్లడిస్తామని ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు.

# పారదర్శకంగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ

- అభ్యర్థులు అపోహలకు గురికావద్దు
- డీఎస్సీ-2025 కన్వీనర్ కృష్ణారెడ్డి

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా కొనసాగుతూ, నిర్దిష్ట సమయానికి పూర్తవుతుందని మెగా డీఎస్సీ-2025 కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కొన్ని సామాజిక మాధ్యమాలలో నిరాధారమైన వార్తలు ప్రచారం చేస్తూ అభ్యర్థులను అపోహలు ఆందోళనలకు గురిచేస్తున్నారన్నారు. అభ్యర్థులు వీటిని విశ్వసించవలసిన అవసరంలేదన్నారు ఉపాధ్యాయ నియామక ప్రక్రియ మొత్తం పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లోనే ఉపాధ్యాయుల నియామక పరీక్ష నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక విధాన నియమావళి పేర్కొన్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు 20.04.2025న మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా సంచాలకులు విడుదల చేశారన్నారు. నోటిఫై చేసిన ఖాళీల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

| క్ర.సంఖ్య | పోస్టు వర్గం | సంఖ్య |
|---|---|---|
| 1 | SGTs | 6,614 |
| 2 | PETs | 177 |
| 3 | School Assistants | 7,487 |
| 4 | TGTs | 1,731 |
| 5 | PGTs | 286 |
| 6 | Principals | 52 |
| | TOTAL | 16,347 |

తరువాత 17, 18, 15, 16 నెంబర్ల జీవోల ద్వారా నోటిఫికేషన్‌లోని కొన్ని నిబంధనలకు ప్రభుత్వం సవరణలు చేసింది. జీవో నెం.77 ద్వారా మహిళలు, వికలాంగులు, ఎక్స్-సర్వీస్మెన్, ప్రతిభావంతులైన క్రీడాకారులకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ జీవో ప్రకారం నియామకంలో అనుసరించవలసిన విధి విధానాలు:

1. మొదటి దశ: ఓపెన్ కాంపిటీషన్ కోటా (మెరిట్ ఆధారంగా)
2. రెండవ దశ: వెర్టికల్ (సామాజిక) రిజర్వేషన్లు – ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్
3. మూడవ దశ: హారిజాంటల్ (ప్రత్యేక) రిజర్వేషన్లు మహిళలు, వికలాంగులు, ఎక్స్-సర్వీస్మెన్, ప్రతిభావంతులైన క్రీడాకారులు

తర్వాత ప్రతిభావంతులైన క్రీడాకారులకు డైరెక్ట్ రిక్రూట్మెంట్లో పోటీ పరీక్ష లేకుండా 3% హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేయాలని జీవో నెం 47 ద్వారా ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం మొత్తం 16,347 పోస్టులలో 421 పోస్టులు (3%) క్రీడాకారుల కోసం కేటాయించి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు అభ్యర్థుల ఎంపిక కోసం అందజేశారు.

తదుపరి మెగా డీఎస్సీ -2025 నియామక ప్రక్రియలో ఎస్సీ వర్గీకరణ మార్గదర్శకాలతో జీవో నెం 46ను 18-04-2025న విడుదల చేశారు. దాని ప్రకారం ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి ప్రతి గ్రూపునకు నిర్దిష్ట రిజర్వేషన్ శాతాన్ని కేటాయించారు. ప్రతి గ్రూప్‌లోనూ మహిళలకు 33.3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్‌ను కూడా అమలు చేస్తున్నారు. పై ఉత్తర్వుల మేరకు, మెగా డిఎస్సీ -2025లో ఎస్సీ రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. అభ్యర్థుల ఉపవర్గాల ఆధారంగా ఎంపిక జాబితాలు సిద్ధమయ్యాయి.

జి.ఓ. 77 అమలులోకి వచ్చిన అనంతరం, హారిజాంటల్ రిజర్వేషన్లను అమలు చేస్తూ నియామక ప్రక్రియ చేపడుతున్న రాష్ట్రంలోని తొలి రిక్రూట్మెంట్ 'మెగా డీఎస్సీ-2025' అవుతుంది. గతంలో అమలైన ఎంపిక విధానంతో పోల్చినపుడు చోటుచేసుకున్న మార్పులను అభ్యర్థులు గమనించాలి.

కొన్ని సబ్జెక్టులకు అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడం వలన పలు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించబడ్డాయి. అభ్యర్థులకు సమ న్యాయం కలిగించడం కోసం సైంటిఫిక్ నార్మలైజేషన్ పద్ధతిని అనుసరించాం. నార్మలైజేషన్ ప్రక్రియలో అనుసరించే ఫార్ములాను సంబంధిత జీఓల్లో స్పష్టంగా పొందుపరిచారు. అభ్యంతరాలను పరిశీలించిన పిదప తుది కీ విడుదల చేసి, నార్మలైజేషన్ ప్రక్రియ పూర్తిచేసి, 17.08.2025న స్కోర్లు ప్రకటించారు. తదనంతరం టెట్ మార్కులు సరిచేసుకోవడానికి అవకాశం కల్పించి 22.08.2025న మెరిట్ లిస్టులు అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేశారు.

అనంతరం 3% క్రీడాకారుల కోటా కింద ఎంపికైన క్రీడాకారుల జాబితాను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ సమర్పించారు.ఆ జాబితా అందిన వెంటనే, ఎంపిక పరిధిలోకి వచ్చే అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసి, కాల్ లెటర్లు పంపించాం.

అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వారు ఎంపిక చేసుకున్న అన్ని పోస్టులకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించడానికి జిల్లా స్థాయిలో సర్టిఫికేట్ వెరిఫికేషన్ టీములు ఏర్పాటు చేశారు. వికలాంగ అభ్యర్థుల వైద్య ధృవీకరణ కోసం, జిల్లా వైద్యాధికారి సహకారంతో జిల్లా స్థాయిలో మెడికల్ టీములను ఏర్పాటు చేశారు. ఎంపిక పరిధిలోనికి వచ్చిన అభ్యర్థుల సర్టిఫికెట్‌లను పరిశీలించడానికి 28.08.2025 నుండి షెడ్యూలు ప్రారంభమై, ప్రస్తుతం కొనసాగుతోంది. జిల్లా స్థాయిలో తలెత్తే సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా, వారు దరఖాస్తు చేసిన అన్ని పోస్టుల కోసం సర్టిఫికేట్ వెరిఫికేషన్ జిల్లా స్థాయిలోనే నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు వివిధ పోస్టులకు అర్హత సాధించినందున, వారి ప్రాధాన్యత క్రమాన్ని అనుసరించి కాల్ లెటర్లు జారీ చేశారు. ఇప్పటివరకు మొత్తం 15,308 కాల్ లెటర్లు పంపగా, 15,068 (98.40%) సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయింది. సర్టిఫికెట్ ధ్రువీకరణ పూర్తి అయిన తరువాత, అభ్యర్థులు ఇచ్చిన పోస్ట్ ప్రాధాన్యతా ఎంపికలను పరిగణనలోకి తీసుకొని, ఎంపిక జాబితా ప్రకటిస్తారని ఎంవీ కృష్ణారెడ్డి తెలిపారు.

# జగన్ పాలనలో.. సంక్షేమం పేరుతో రాష్ట్రం అప్పుల పాలు

- పింఛన్ల రీవెరిఫికేషన్‌పై వైసీపీ అసత్య ప్రచారం
- అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించలేదు, తొలగించబోం
- రాజధానిగా అమరావతి, ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం
- అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన
- పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్



కారంపూడి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. కనీసం ఒక్క హామీని కూడా జగన్ రెడ్డి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతోందన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడిలో శుక్రవారం నిర్వహించిన స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీలో, సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో కలిసి మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి మంత్రి గొట్టిపాటి నివాళులర్పించారు. అనంతరం స్థానిక మహిళలతో కలిసి సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

**ఇది పేదల ప్రభుత్వం**

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం పింఛన్ల పెంపుపైనే సీఎం చంద్రబాబు చేశారని గుర్తు చేశారు. అయితే జగన్ మోహన్ రెడ్డి అదే వెయ్యి రూపాయిలు పెంచేందుకు ఐదేళ్లు తీసుకున్నారని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా 65 లక్షల పింఛన్ల పంపిణీ కోసం ఏటా రూ. 33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి వివరించారు. పింఛన్ తీసుకుంటూ భర్త చనిపోయిన వారికి ఇటీవల 1.11 లక్షల స్పౌజ్ పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దివ్యాంగుల పింఛన్లపై ప్రభుత్వానికి అందిన ఫిర్యాదుల మేరకు రీవెరిఫికేషన్ చేయాలని చెప్పినట్లు పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించలేదని, తొలగించబోమని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ పునరుద్ధరించామని చెప్పారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు.

**ఫ్యాక్షన్ నిర్మూలనకు కృషి**

మాచర్లలో శాంతి నెలకొల్పేందుకు, ఫ్యాక్షన్ నిర్మూలనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. గత పాలకులు మాచర్లలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. అయితే నియోజకవర్గంలో ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి మాత్రం ఫ్యాక్షన్ రాజకీయాలను పక్కన పెట్టి.. అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. తాను 2004లో అద్దంకి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆ ప్రాంతంలో ఫ్యాక్షన్ నిర్మూలనకు కృషి చేశానని అన్నారు. అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్‌గా నిలిపేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా..**

సీఎం చంద్రబాబు అమరావతిని రాజధానిగా నిర్మించడమే కాకుండా, విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతూ అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా ముందుకు వెళ్తున్నారని మంత్రి గొట్టిపాటి చెప్పారు. జగన్ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని దెబ్బతీశారని, రాజధాని లేని రాష్ట్రం అనే అపఖ్యాతి జగన్ పాలనలోనే వచ్చిందని విమర్శించారు. జగన్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, పెట్టుబడిదారులు రాష్ట్రం విడిచి వెళ్లిపోయారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపినట్లు తెలిపారు. తద్వారా పెట్టుబడులను ఆకర్షించి ఎన్నికలలో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చే దిశగా లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగుతున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి పాలన

**- తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత**



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళల సంక్షేమానికి, సాధికారతకు పెద్ద పీట వేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు అందుకు నిదర్శనమని తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. ఐదేళ్ల పాలనలో మహిళలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' పథకాల హామీలను ఎంతో పారదర్శకంగా, తక్కువ కాలంలోనే అమలు చేసి చూపించారన్నారు. వైసీపీ ప్రభుత్వం వీటి అమలుపై ఎన్నో దుష్ప్రచారాలు చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం వాటిని విజయవంతంగా అమలు చేసి చూపించిందని అన్నారు. ముఖ్యంగా పెన్షన్‌ను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచి, తొలి నెలలోనే మూడు నెలల బకాయిలు కలిపి రూ.7,000 ఇవ్వడం ద్వారా ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని తెలిపారు. గత ప్రభుత్వానికి పెన్షన్‌ను రూ.3,000 చేయడానికి ఐదేళ్లు పట్టిందన్నారు.

**మహిళల ఆర్థికస్థితి బలోపేతం**

తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఆర్థిక సహాయం అందిస్తున్నారని, ఇది మహిళల ఆర్థిక స్థితిని బలోపేతం చేసిందని వివరించారు. ఇటీవల ప్రారంభించిన ఉచిత బస్సు పథకం ద్వారా విద్యార్థినులు, ఉద్యోగినులు, చిన్న వ్యాపారులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని, ఇది వారి రోజువారీ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తోందన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందించడం ద్వారా మహిళల కళ్ళల్లో ఆనందం నింపారన్నారు. కోటి 10 లక్షల మంది డ్వాక్రా మహిళలను ప్రోత్సహించడానికి ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేసే లక్ష్యంతో ప్రభుత్వం రూ.30,000 కోట్లు బడ్జెట్ కేటాయించిందని, డ్రోన్ల పంపిణీకి కూడా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా మహిళల డబ్బులు కూడా కాజేశారన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అంగన్‌వాడీలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. వారి జీతాలు రూ.4,200 నుండి రూ.10,500కు పెంచారని, హెల్పర్ల జీతాలు కూడా పెంచారని చెప్పారు. అంతేకాకుండా, గ్రాట్యుటీని అమలు చేయడం, ఫోన్లలో పనిభారాన్ని తగ్గించి కొత్త ఫోన్‌లు ఇవ్వడం వంటి చర్యలు కూడా చేపడుతున్నారని వివరించారు. లక్షమంది అంగన్‌వాడీలకు తల్లికి వందనం, పెన్షన్ వంటి పథకాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలిపారు.

గత వైసీపీ ప్రభుత్వం మహిళలపై హింస, అత్యాచారాలు జరిగినప్పుడు కూడా పట్టించుకోలేదని, మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని తీవ్రంగా విమర్శించారు. అలాంటి ప్రభుత్వం ఇప్పుడు మహిళల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ నేతల మాటలను ప్రజలు నమ్మబోరని స్పష్టం చేశారు. మహిళల కళ్ళల్లో వెలుగులు నింపుతున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇంకా పది కాలాల పాటు కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

# విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధం

**- పరిశీలించిన రవాణా మంత్రి మండిపల్లి**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న బస్సులో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేసి ప్రయాణికులను సురక్షితంగా దింపడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అధికారులు, పోలీసుల నుంచి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# గిడుగు రామమూర్తి, నందమూరి హరికృష్ణకి

**- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళులు**



అమరావతి (చైతన్యరథం): గిడుగు వెంకట రామమూర్తి జయంతి, నందమూరి హరికృష్ణ వర్ధంతి కార్యక్రమాలను మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గల్లా మాధవి, మాజీ ఎమ్మెల్సీచ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరు అశోక్ బాబు, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏపీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీ రమణ, తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, పరుచూరి కృష్ణ, వందనా దేవి, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం అశోక్ బాబు మాట్లాడుతూ.. గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవలను కొనియాడారు. గిడుగు వెంకట రామమూర్తిని తెలుగు భాషోద్యమ పితామహుడిగా అభివర్ణించారు. తెలుగును సామాన్య ప్రజలకు చేరువ చేసి, పుస్తకాలను సరళమైన భాషలో రాసేందుకు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. గిడుగు చేసిన కృషి వల్లే తెలుగు భాషలో సాహిత్యం, రచనలు సులభంగా అర్థమయ్యేలా మారాయన్నారు. ఆయన పేరు తెలుగు భాషా ఉద్యమానికి పర్యాయపదంగా మారిందన్నారు. అలాగే నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో దాని బలోపేతంలో హరికృష్ణ కీలక పాత్ర పోషించారని అన్నారు.

1982లో ఎన్టీఆర్ ప్రచార రథాన్ని నడిపి రాష్ట్రమంతా పర్యటించి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేశారని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యుడిగా కూడా హరికృష్ణ సేవలు అందించారని, రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా తన పదవికి రాజీనామా చేసి సమైక్య ఆంధ్రప్రదేశ్ కు మద్దతుగా నిలిచారన్నారు. ఆయన ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి, అభిమానులకు తీరని లోటని పేర్కొన్నారు.

చైతన్యరథం

# పారదర్శకంగా మెగా డీఎస్సీ

- దగా డీఎస్సీతో మోసగించిన జగన్
- ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయలేదు
- వైసీపీ పాలనలో అధోగతికి విద్యారంగం
- సంస్కరణలతో గాడినపెడుతున్న మంత్రి లోకేష్
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత 14 నెలల కాలంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ఉద్ఘాటించారు. యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటైన ఉద్యోగ కల్పనను నెరవేర్చేందుకు ప్రభుత్వం రూ. లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడమే కాకుండా, మెగా డీఎస్సీని నిర్వహించిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చూపించిన చొరవతో మెగా డీఎస్సీని నిర్వహించి దాదాపు 16,347 పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామని తెలిపారు. ఈ పరీక్షలకు 3,36,307 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 92.9 శాతం మంది హాజరయ్యారన్నారు. గతంలో రెండు నెలల్లో ఎన్నికలు అనగా మోసపూరితమైన డీఎస్సీ ప్రకటన చేసి నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్మోహన్ రెడ్డి తీరుకి పూర్తిభిన్నంగా అధికారంలోకి రాగానే తమ హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయసు సంబంధించి మినహాయింపులు ఇచ్చి వారికి మంత్రి నారా లోకేష్ అండగా నిలబడ్డారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక సమగ్ర శిక్ష సొసైటీ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందని, 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులను కూడా భర్తీ చేసిందని పట్టాభి వివరించారు.

**ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయని జగన్**

ఉమ్మడి రాష్ట్రం నుంచి చూస్తే చంద్రబాబు



నాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో 13 డీఎస్సీలు నిర్వహించి 1,80,208 పోస్టులు భర్తీ చేశారని, ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో అధిక భాగం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని గుర్తు చేశారు. యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి అనేక తప్పుడు ప్రచారాలు చేశారని తప్పుబట్టారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదని ధ్వజమెత్తారు. 'నాడు-నేడు' పేరుతో రంగులు వేసి ఆయన బొమ్మలు పెట్టుకుని కోట్ల రూపాయలు తగలేశారని విమర్శించారు. జగన్ పాలనలో పీఆర్సీ కోసం చలో విజయవాడ అని ఉపాధ్యాయులు వస్తే పారాలు చెప్పే టీచర్లను బీఆర్టీఎస్ రోడ్డులో లాఠీలతో కొట్టించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో రాష్ట్రం 3వ స్థానం నుంచి 19వ స్థానానికి దిగజారడానికి జగన్ ప్రభుత్వమే కారణమని పట్టాభి దుయ్యబట్టారు. తల్లిదండ్రులతో సమానంగా చూసుకునే ఉపాధ్యాయులను గత ప్రభుత్వంలో మరుగుదొడ్లు కడిగించారని, మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టించారన్నారు.

**విద్యావ్యవస్థను గాడిన పెడుతున్న మంత్రి లోకేష్**

ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ తల్లికివందనం ఇస్తామని చెప్పిన మాట ప్రకారం అందరికి తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన కిట్లు, జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించడానికి, అనేక యాప్‌ల స్థానంలో ఒకే ఒక్క యాప్‌ను తెచ్చామని, వారికి సకాలంలో జీతాలు ఇస్తున్నామని చెప్పారు. నారా లోకేష్ విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి విద్యార్థులు, ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని పట్టాభి తెలిపారు.

## వచ్చే ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి..

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

**- సీఎస్ విజయానంద్ స్పష్టీకరణ**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఈనెల 15వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. వచ్చే ఏడాది జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ఆ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ తాగునీటి బాటిళ్ళ స్థానంలో స్టెయిన్ లెస్ స్టీల్, గాజు సీసాలతో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ ప్రారంభించారు. ఒక సారి వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్)ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ స్టీల్ లేదా గాజు సీసాల్లోనే మంచినీటిని తాగాలనే ఉద్దేశంతో ఉద్యోగులు అందరికీ ఉచితంగా స్టెయిన్ లెస్ స్టీల్ మంచినీటి బాటిళ్ళను పంపిణీ చేశారు. బయటి నుండి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సీఆర్డీఏ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా 8 ఆర్వో (రివర్సు ఆస్మాసిస్) ప్లాంట్లను ఏర్పాటు చేయడంతోపాటు 32 వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా సీఎస్



విజయానంద్ తెలిపారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన ఏపీ సచివాలయంలో ఈనెల 15 వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించామని, దశల వారీగా రాష్ట్రం అంతటా దీనిని అమలు చేస్తామన్నారు. వచ్చే ఏడాది జూన్ 5వతేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పునరుద్ఘాటించారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.

ఆర్వో ప్లాంటులు, వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్ల నుండి ఉద్యోగులు వారికి పంపిణీ చేసిన స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిళ్ళతో ఉచితంగా మంచినీరు తీసుకోవచ్చని సీఎస్ తెలిపారు. ఏపీ సచివాలయం లోని ప్రతి భవనంలోనూ, అసెంబ్లీ భవనంలోను ఒక్కొక్కటి గంటకు 1000 లీటర్ల మంచినీటిని అందించే విధంగా 8 ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 500 మిల్లీ లీటర్ల వివిధ బ్రాండ్ల మంచినీటి ప్లాస్టిక్ బాటిల్ ఖరీదు రూ.8 ఉండగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు ద్వారా కేవలం బాటిల్ రూ. 3కే అందించనున్నారు.

క్యాంటీన్‌లో కూడా పూర్తిగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళను నిషేధించగా, ఆర్వో ప్లాంట్ల ద్వారా 500 మిల్లీలీటర్ల బాటిల్ ను రూ.3 కే క్యాంటీన్ కు సరఫరా చేయనున్నారు. కాగా ఈఆర్వో ప్లాంటుల్లోని గ్లాస్ బాటిలింగ్ ప్లాంట్‌లో ఏడు ప్రామాణిక దశల ద్వారా నీటిని నింపే ప్రక్రియ సాగుతుంది. ప్రతి బ్యాచ్ నుండి నమూనా తీసుకొని రుచి,వాసన మరియు స్పష్టత తనిఖీ చేసి అన్ని క్వాలిటీ కంట్రోల్ ఫలితాలను నాణ్యత నమోదు చేస్తారు. అత్యంత నాణ్యతతో కూడిన నీటిని సరఫరా చేయనున్నారు.

అనంతరం మూడవ భవనం క్యాంటీన్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని దర్శించి స్వామి వారికి సీఎస్ విజయానంద్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, జీఏడి ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఆధ్వర్యంలో మహనీయుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులు, సాహితీవేత్తలు, భాషా నిపుణులను సత్కరించారు.

మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషను ప్రజల భాషగా నిలబెట్టి, భవిష్యత్ తరాలకూ మార్గదర్శకత్వం వహించారని కొనియాడారు. తెలుగు భాషను కాపాడుకోవడం, అభివృద్ధి చేయడం మన అందరి బాధ్యతగా అభివర్ణించారు. తేజస్వి పొడపాటి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు వారసత్వం మనకు మార్గదర్శకం అన్నారు. అదే దారిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్... భాషా, సాహిత్య రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు.



# రక్తహీనత నివారణ చర్యల్లో.. రాష్ట్రానికి ప్రథమ స్థానం

**- 2025-26 తొలి త్రైమాసిక ఫలితాలను వెల్లడించిన కేంద్రం**
**- వైద్య సిబ్బందికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): రక్తహీనత (ఎనీమియా) నివారణ చర్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఆరు నెలల శిశువు నుంచి చిన్న పిల్లలు, యువత, గర్భిణులు, బాలింతల్లో రక్త హీనత తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా తీసుకున్న చర్యలతో ఏపీకి జాతీయ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు లభించింది. రక్తహీనత తగ్గించే సిరప్, మాత్రల పంపిణీకి సంబంధించిన వివిధ కేటగిరీల్లో కనబరిచిన పనితీరు ప్రతిపాదికన రాష్ట్రానికి తొలి ర్యాంకును కేంద్రం ప్రకటించింది.

2025–26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్ నెల (తొలి త్రైమాసికం)ల్లో రక్త హీనత నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత రాష్ట్రాలు తీసుకున్న చర్యలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సమీక్షించింది. ఐఎఫ్ఏ మాత్రలు, సిరప్ పంపిణీ ప్రాతిపదికన రాష్ట్రాల వారీగా ర్యాంకులను ప్రకటించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, హర్యానా, తెలంగాణ రాష్ట్రాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు లభించాయి.

2024–25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు మూడో ర్యాంకు లభించింది. అయితే... ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కూటమి ప్రభుత్వం పనితీరును మరింత మెరుగుపరుచుకుని తొలిస్థానాన్ని కైవసం చేసుకోవడం గమనార్హం. 2024–25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఏపీకి రెండో ర్యాంకు లభించింది. కిందటేడాది కంటే ఈ సారి ఏపీ పనితీరు మరింత మెరుగుపడింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ పథకం అమలును తరచుగా సమీక్షిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

**5 కేటగిరిల్లో ప్రథమ స్థానం**

ఆరు కేటగిరీలకుగాను 5 కేటగిరిల్లో ఏపీ తొలిస్థానాన్ని దక్కించుకుంది. ఇండెక్స్‌లో 88 శాతం వృద్ధి నమోదుతో ఏపీ తొలి ర్యాంకును దక్కించుకుంది. 6–59 నెలల కేటగిరిలో 77.3 శాతం, 5–9 ఏళ్ల కేటగిరిలో 95 శాతం, 10–19 ఏళ్ల కేటగిరిలో 94.7 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. 10–19 ఏళ్ల కౌమార దశ పిల్లల కేటగిరిలో మాత్రమే ఏపీ మూడో స్థానంలో నిలిచింది. ఈ కేటగిరిలో హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు తొలి రెండు ర్యాంకులను దక్కించుకున్నాయి. కాగా జాతీయ స్థాయిలో తొలి స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని మంత్రి సత్యకుమార్



యాదవ్ అభినందించారు.

**పంపిణీ ఇలా..!**

ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ సిరప్‌ను 2025–26లో ఏప్రిల్ నుంచి జూన్ వరకు 22,99,649 మంది పిల్లల (6 నుంచి 59 నెలలు)కు ఉచితంగా అందజేశారు. ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను 30,35,641 (5–9 ఏళ్ల మధ్య పిల్లలు) మందికి అందించారు. కౌమార దశలో ఉన్న వారికి 29,84,033 మంది, గర్భిణుల్లో 2,69,952, బాలింతల్లో 1,63,177 మందికి ఐఎఫ్ఏ మాత్రలను అందించారు. వయసుల ప్రాతిపదికన సిరప్, మాత్రల పరిమాణంలో మార్పులున్నాయి. రక్తహీనతను నివారించేందుకు ఎనీమియా ముక్త్ భారత్ (ఏఎంబీ) కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2018 నుంచి అమలుచేస్తోంది. పిల్లల కోసం వారి తల్లులకు ఆశా వర్కర్లు, ఎఎన్ఎంల ద్వారా ఐఎఫ్ఏ సిరప్ బాటిళ్లను అందిస్తున్నారు. మిగిలిన వయసుల వారికి విద్యా సంస్థల్లో పంపిణీచేస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు నేరుగా ఇస్తున్నారు.

6 నుంచి 59 నెలల పిల్లలకు 1 ఎంఎల్ ఐఎఫ్ఏ (ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్) సిరప్ వారానికి రెండుసార్లు చొప్పున 8 నుంచి పది డోసుల చొప్పున వైద్య ఆరోగ్య శాఖ అందిస్తోంది. 5–9 ఏళ్ల పిల్లలకు ఐఎఫ్ఏ మాత్రలను నెలకు నాలుగు చొప్పున ఇస్తోంది.

10–19 ఏళ్ల మధ్యన ఉన్న పిల్లలకు నెలకు నాలుగు ఐఎఫ్ఏ మాత్రలు పంపిణీ చేస్తోంది. గర్భిణిలు, బాలింతలకు 180 మాత్రలు చొప్పున ఇస్తున్నారు. గర్భం దాల్చిన మూడు నెలలు దాటిన అనంతరం, ప్రసవం జరిగిన మరుసటిరోజు నుంచి ఈ మాత్రలను వైద్య ఆరోగ్య శాఖ ఉచితంగా అందిస్తోంది. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) కింద రాష్ట్రంలో అమలవుతున్న ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులను అందించగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల్ని సమకూరుస్తోంది.

# పెచ్చులూడుతున్న రుషికొండ ప్యాలెస్

**- డిప్యూటీ సీఎం పవన్ పరిశీలనలో వెలుగులోకి**
**- వినియోగంలోకి రాకుండానే రూ.500 కోట్ల భవనాలకు మరమ్మతులు**



విశాఖపట్నం (చైతన్యరథం): జగన్ ముఖ్యమంత్రిగా, వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో నిర్మించిన ఏకైక భారీ నిర్మాణం ఏదైనా ఉంది అంటే అది ఒక్క రుషి కొండ ప్యాలస్ మాత్రమే అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వైసీపీ 2024 లో తిరిగి అధికారంలోకి వస్తుంది, విశాఖ రాజధానిగా జగన్ మరోసారి ముఖ్యమంత్రిగా రుషి కొండ ప్యాలస్ నుంచే పాలన సాగిస్తారనే అతి నమ్మకంతో భారీ వ్యయప్రయాసల కోర్చి మరి వైసీపీ ఈ నిర్మాణాలను పూర్తి చేసింది. అయితే సుమారు రూ.500 కోట్లు ఖర్చు పెట్టి మరి వైసీపీ ఎంతో విలాసవంతంగా నిర్మించిన ఈ ప్యాలస్ లోని కొన్ని గదులలో అప్పుడే స్లాబ్ పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. ప్రజలను, ప్రతిపక్షాలను కనీసం మీడియాను సైతం రుషి కొండ మీద అడుగు పెట్టనీయకుండా ఎంతో రహస్యంగా కొండ చుట్టూ పరదాలు కట్టి, గ్రీన్ మాట్స్ వేసి వైసీపీ నిర్మించిన ఈ భవనం అసలు ఉపయోగంలోకి రాక ముందే రిపేర్లతో దర్శనమిచ్చింది. విశాఖ పర్యటనలో ఉన్న జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన పార్టీ నేతలతో కలిసి శుక్రవారం రుషి కొండ ప్యాలస్ సందర్శనకు వెళ్లారు. ఆయన వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ ఉన్నారు. భవన సముదాయంలో నిర్మాణాలు, సదుపాయాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. సదుపాయాలకు గత ప్రభుత్వం వెచ్చించిన ఖర్చులను మంత్రులు ఆయనకు వివరించారు. భవనాల్లో అత్యాధునిక బెడ్రూములు, బాత్రూములను చూసి పవన్ ఆశ్చర్యపోయారు.

పవన్ పరిశీలిస్తున్న సమయంలోనే భవనం కాన్ఫరెన్స్ హాల్ తో పాటుగా మరో రెండు గదులలో స్లాబ్ పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి నేలమీద పడున్నాయి. స్లాబులు డామేజ్ అయిన చోట వర్షపు నీరు చేరుకొని ఉండడంతో పవన్ వెంటనే వాటి మరమ్మత్తులకై అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అలాగే గతంలో ఇదే రుషికొండపై ఉన్న టూరిజం హెటల్ నుంచి ప్రభుత్వానికి ఏడాదికి రూ.7 కోట్ల ఆదాయం సమకూరేదని, కానీ దానిని కూల్చేసి చేపట్టిన ఈ భారీ నిర్మాణాలతో కోటి రూపాయల కరెంటు బిల్లు పెండింగ్‌లో ఉందంటూ అధికారులు విషయాన్ని పవన్ దృష్టికి తెచ్చారు. రుషి కొండ భవనాల దీనావస్థ గురించి జనసేన పార్టీ తరుపున అసెంబ్లీలో మాట్లాడాలంటూ తన పార్టీ ఎమ్మెల్యే లను ఆదేశించిన పవన్ ప్యాలస్ నిర్వహణ గురించి ఆరా తీశారు.

అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. మొత్తం 7 బ్లాక్‌లకు 4 మాత్రమే పూర్తిచేశారు. వాటికోసం రూ.454 కోట్లు ఖర్చుపెట్టారు. గతంలో మమ్మల్ని రానివ్వకుండా ఎన్నో అడ్డంకులు సృష్టించారు. ఇప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగింది. లోపల పెచ్చులు ఊడిపోతున్నాయి. కొన్నిచోట్ల లీకేజ్ అవుతోంది. జగన్ నివాసముండేందుకు ఈ భవనాలను కట్టారు.. కానీ దీన్ని టూరిజం కింద ఎలా అభివృద్ధి చేయాలనేది ఆలోచిస్తున్నాం. ఈ నిర్మాణాన్ని ఎలా ఉపయోగించాలనే దానిపై ఆలోచన చేస్తున్నాం. రుషికొండ భవనాలపై అసెంబ్లీ వేదికగా చర్చ జరగాలని పవన్ కళ్యాణ్ అన్నారు.

అయితే గతంలో అమరావతి నిర్మాణాల నాణ్యత పై నానా హంగామా చేసిన వైసీపీ ఇప్పుడు తన ప్రభుత్వ హయాంలో తన పార్టీ అధినేత కోసం నిర్మించిన ఈ భారీ స్థాయి భవనాలలో సైతం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న ఈ నిర్మాణ వైఫల్యాలపై ఏమని సమాధానం చెబుతుంది. నాడు అసెంబ్లీలోకి వరద నీరు, టీడీపీ అవినీతి రాజకీయం అంటూ అమరావతి పై బురద రాజకీయం చేసిన వైసీపీ నేడు రుషికొండ నిర్మాణాల నాణ్యతపై సమాధానం చెప్పగలదా. జగన్ తన హయాంలో నిర్మించిన ఈ ఏకైక కట్టడం కనీసం వాడుక లోకి రాకమునుపే ఇలా పెచ్చులు ఊడిపోవడం, వర్షపు నీరు లోపలికి చేరుకోవడం అంటే రూ. 500 కోట్లు ఖర్చు చేస్తే కనీసం రెండు, మూడేళ్ల కూడా నాణ్యత లేకపోవడం పై జగన్ నుంచి వైసీపీ నేతల వరకు ప్రజలకు జవాబు చెప్పాల్సిందే అన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తుంది.

# తిరుపతి టీడీఆర్ బాండ్ల స్కాంపై విచారణ

**- ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి డిమాండ్**

అమరావతి (చైతన్యరథం): తిరుపతిలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై దర్యాప్తు జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును తెలుగుదేశం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను రాంగోపాల్ రెడ్డి ప్రస్తావించారు. తిరుపతిలో 2019 నుంచి 2024 మధ్య కాలంలో వందల కోట్ల టీడీఆర్ కుంభకోణం జరిగిందని తెలిపారు. బాండ్ల జారీలో మోసం, అవినీతి గురించి అనేక ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని గుర్తుచేశారు. తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇటీవల విలేకరులతో మాట్లాడుతూ టీడీఆర్ బాండ్లలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారని గుర్తుచేశారు. ఒక రాష్ట్ర స్థాయి అధికారిణికి ఈ డబ్బు అంతా చేరిందని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేశారని వివరించారు. టీడీఆర్ బాండ్లలో వందల కోట్ల కుంభకోణం జరిగిందని చెబుతూ... అంతిమ లబ్దిదారుడి పేరు చెప్పకుండా భూమన దాచి పెట్టారని తెలిపారు. అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యేనే కీలక పదవిలో ఉన్న అధికారిణిపై ఆరోపణలు చేశారని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై ఏపీ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో కీలక అధికారిణి ఎవరు.. ఆమె పాత్ర ఏమిటనే అంశంపై ఏపీ ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కోరారు.

# శ్రీకాకుళంలో 'ఎర్రన్న క్రీడోత్సవం'

**సెప్టెంబర్ 19 నుంచి 'ఎంపీ కప్ 2025' పోటీలు**

శ్రీకాకుళం (చైతన్యరథం): యువతలో సామర్థ్యాల్ని వెలికి తీయడంలో క్రీడలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 'ఎర్రన్న క్రీడోత్సవం' (తన తండ్రి, మాజీ కేంద్రమంత్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు జ్ఞాపకార్థం) పేరిట సెప్టెంబర్ 19 నుంచి శ్రీకాకుళంలో 'ఎంపీ కప్ 2025' పోటీలు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి ప్రతిభను వెలికి తీయడంతో పాటు ఆరోగ్యవంతమైన, బలమైన శ్రీకాకుళాన్ని నిర్మిద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, ఏడు పెంకులాట, కర్రసాము, చెస్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్ వంటి ఎనిమిది ప్రధాన, సంప్రదాయ క్రీడా పోటీలను శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఔత్సాహిక క్రీడాకారులు ఈ లింక్ http://bit.ly/mpcup 2025పై క్లిక్ చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని సూచించారు.

# పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

అమరావతి (చైతన్యరథం): వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. టీడీపీ నేతల జంట హత్యల కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వారిద్దరూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం హైకోర్టు తీర్పు ఇస్తూ వారి పిటిషన్‌ను కొట్టివేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రత్యక్ష సాక్షి మృతుల బంధువు తోట ఆంజనేయులు ఫిర్యాదు మేరకు నిందితులపై 302 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఏ1గా జవిశెట్టి శ్రీను ఎలియాస్ బొబ్బిలి, ఏ2గా తోట వెంకట్రామయ్య.

ఏ3గా తోట గురవయ్య, ఏ4గా దొంగరి నాగరాజు, ఏ5గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను పేర్కొన్నారు.

# గత పాలకుల వైఫల్యం కారణంగానే...

## వెల్లువలా ప్రజా సమస్యలు : మంత్రి అచ్చెన్నాయుడు



టెక్కలి (చైతన్యరథం): గత పాలకుల వైఫల్యం కారణంగానే... వెల్లువలా ప్రజా సమస్యలు పెద్దఎత్తున వస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. వారి సమస్యలను మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభివృద్ధి మరియు సంక్షేమాన్ని అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. గ్రామాల్లో రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు అధికారులు డబ్బులు కట్టమంటున్నారని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకం నిధులు తమ ఖాతాల్లో జమ కాలేదని మంత్రి వివరించారు. రెండో విడతలో జమచేయడం జరిగిందని తెలిపారు. పలువు అధికారులు మంత్రి మర్యాద పూర్వకంగా కలిసారు.

**విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష**

నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న రహదారుల అభివృద్ధి పనులకు ఇబ్బందులు తలెత్తు తున్నప్పుడు విద్యుత్ స్తంభాలు తొలగించాలని సూచించారు. ప్రజలనుంచి వస్తున్న విద్యుత్ సమస్యల ఫిర్యాదు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సమావేశంలో డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం (చైతన్యరథం): స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.2.40 లక్షల చెక్కులు అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 2, నాతవరం మండలానికి 1, మాకవరపాలెం మండలానికి 1, నర్సీపట్నం మండలం మరియు మున్సిపాలిటీకి 2 చెక్కులు ఉన్నాయి. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... "ప్రజలకు సహాయం చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఉపయోగపడుతోంది. గత ఏడాది కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 65 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు రూ.48.40 లక్షల సహాయం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. అనారోగ్యం లేదా ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఇది ఉపయోగపడింది. ఇకపై కూడా ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా నేను కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వయం సాధికారత దిశగా ముందుకు సాగాలి : ఎమ్మెల్యే విజయచంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): అట్టడుగు వర్గాలుగా పరిగణించబడే దళిత, గిరిజనులు స్వయం సాధికారత దిశగా అడుగులు వేసినప్పుడే దేశ అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల శాసనసభ, లోక్‌సభ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీల ప్రతినిధులతో భువనేశ్వర్‌లో శుక్రవారం ప్రారంభమైన 2 రోజుల జాతీయ సదస్సులో ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ తరపున హాజరయ్యారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సులో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి, విధానసభ స్పీకర్ సురామా పధే, కేంద్రమంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జుయెల్ ఓరం, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. 2 రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై జరగనున్న చర్చలో.. దళిత, గిరిజనుల అభివృద్ధిపై ఆయన ఆలోచనలను పంచుకున్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే నా ధ్యేయం

- ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రజాదర్బార్‌కు అశేష జనవాహిని



శ్రీకాకుళం (చైతన్యరథం): నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్, ప్రజల కష్టాలు తీర్చటానికి, అందరికోసం.. అందరివాడై, ప్రజాసమస్యలను భుజానవేసుకొని, సత్వర పరిష్కారమందిస్తున్నారని, ప్రజాదర్బార్‌లో వినతులు అందించటానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలు, స్థానికులు తెలిపారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు శుక్రవారం జనవాహినితో కిక్కిరిసిపోయింది. ప్రతీ సమస్యకు గొండు శంకర్ తనదైన శైలిలో పరిష్కార మార్గం చూపిస్తుండటంతో, శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార మండల ప్రజలు, వికలాంగుల బృందం, ప్రజాదర్బార్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యల పరిస్కారానికే పెద్దపీట వేస్తుందని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ తిరుగులేని సుపరిపాలన అందిస్తుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గడిచిన కాలంలో కూటమి అమలుపరిచిన పథకాలే ఇందుకు నిదర్శనమని, రానున్న కాలంలో రాష్ట్రాభివృద్ధిని చూస్తారన్నారని, ప్రజాసమస్యల పరిస్కారమే నా ధ్యేయమని, అందరికీ అందుబాటులో ఉండి, న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగర, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళంలో ఎర్రన్న క్రీడోత్సవం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): యువతలో సామర్థ్యాల్ని వెలికి తీయడంలో క్రీడలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 'ఎర్రన్న క్రీడోత్సవం' (తన తండ్రి, మాజీ కేంద్రమంత్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు జ్ఞాపకార్థం) పేరిట సెప్టెంబర్ 19 నుంచి శ్రీకాకుళంలో 'ఎంపీ కప్ 2025' పోటీలు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి ప్రతిభను వెలికి తీయడంతో పాటు ఆరోగ్యవంతమైన, బలమైన శ్రీకాకుళాన్ని నిర్మిద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, ఏడు పెంకులాట, కర్రసాము, చెస్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్ వంటి ఎనిమిది ప్రధాన, సంప్రదాయ క్రీడా పోటీలను శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఔత్సాహిక క్రీడాకారులు ఈ లింక్ https://bit.ly/mpcup2025పై క్లిక్ చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని సూచించారు.

# సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్



అనకాపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో ఆర్టీసీ సిబ్బందికి పదోన్నతులు కల్పించేలా నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్ కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లిలో శుక్రవారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'స్త్రీ శక్తి' పథకం పేరిట మహిళలకు ఉచిత ప్రయాణం అందించేందుకు రాష్ట్రంలో 3000 బస్సులు అవసరం ఉంటుందన్నారు. దీంతోపాటుగా 10,000 మంది సిబ్బందిని అదనంగా నియమించుకోవాలని ఆయన తెలిపారు. ఆర్టీసీ సిబ్బందికి పీఆర్సీ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే తోయక




కురుపాం (చైతన్యరథం): ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజాదర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజాదర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

# భారత మహిళల క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్



వైజాగ్ (చైతన్యరథం): సెప్టెంబర్ 30 నుంచి వుమెన్ వరల్డ్ కప్ -2025 పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇండియన్ వుమెన్ క్రికెట్ టీమ్ జట్టుకి శుక్రవారం వైజాగ్‌లో ఓ ప్రైవేట్ హోటల్ ఆతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు ఇండియన్ వుమెన్ టీమ్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌తో పాటు టీమ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో భారతీయ మహిళల సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్‌తో క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, ప్లేయర్స్ హర్లీన్, ప్రతీకా కాసేపు సరదా మాట్లాడారు.

# నో మొబైల్.. డ్రెస్ కోడ్ ఉంటేనే బెజవాడ అమ్మవారి దర్శనం





విజయవాడ (చైతన్యరథం): తిరుపతి తర్వాత రెండో అతి పెద్ద ఆలయంగా ప్రశస్తి పొందిన ఇంద్రకీలాద్రిపై తిరుపతి తరహాలోనే అభివృద్ధి జరగాలని గత కొన్నేళ్లుగా అధికారులు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. నూతనంగా ఈవోగా బాధ్యతలు చేపట్టిన శీనా నాయక్ నిబంధనలు పక్కాగా అమలు కావాల్సిందే అంటూ పట్టు పట్టడంతో ఇంద్రకీలాద్రిపై ఎట్టకేలకు మార్పుకు బీజం పడింది. ఇందులో భాగంగా ఆలయ పరిసరాల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపారు. ఇంద్రకీలాద్రి దిగువన మహా మండపం వెళ్లే దారిలో ఆక్రమణలను తొలగించి వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేశారు. ఆలయంలోకి వచ్చే భక్తులు ఇకపై డ్రెస్ కోడ్‌ను అమలును తప్పనిసరిచేశారు అధికారులు. అభ్యంతరకర దుస్తుల్లో వచ్చినవారిని వెనక్కి పంపుతున్నారు సిబ్బంది. మహిళలకు చీర లేదా చున్నీతో కూడిన సల్వార్ కమీజ్, పురుషులైతో సంప్రదాయ దుస్తులైన ధోతీ లేదా పైజామా, చొక్కా ధరించాలని నిబంధన విధించారు. అంతేకాక మొబైల్స్ కూడా అనుమతించరు. మొబైల్స్ నిర్ణీత కౌంటర్లో భద్రపపరిచి దర్శనానికి వెళ్లాల్సి ఉంటుంది. ఏపీలోనే కాక దేశంలోనే ప్రసిద్ధిపొందిన ఇంద్రకీలాద్రి కనకదుర్గ ఆలయంలో సంప్రదాయ దుస్తులు ధరించే రావాలన్న నిబంధనను భక్తులు కూడా స్వాగతిస్తున్నారు. రానున్న తరాలకు మన సంప్రదాయాలపట్ల అవగాహన కలుగుతుందని చెబుతున్నారు.

# మరో అల్పపీడనం... తెలుగు రాష్ట్రాల్లో ఇక నాన్‌స్టాప్ వానలు



ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే నెల 2వ తేదీ తర్వాత వర్షాల ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సెప్టెంబర్ 2 తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దాని ప్రభావంతో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయన్నారు విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథకుమార్.. తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ వర్షాలు కొనసాగుతాయని చెప్పారు. కాగా.. ఏపీ, తెలంగాణలో వచ్చే 24గంటల్లో ఎలాంటి వాతావరణం ఉండబోతోంది?.. ఎక్కడెక్కడ వర్షాలు పడే అవకాశం ఉంది?.. అనే వివరాలను తెలుసుకోండి..

**కుండపోత వానలు..**

ఏపీ, తెలంగాణకు వాతావరణ శాఖ మరోసారి వర్షసూచన చేస్తోంది. ముఖ్యంగా.. బంగాళాఖాతంలోని అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది. ఈ రెండు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోపాటు కొన్ని చోట్ల పిడుగులు పడే చాన్స్ ఉందని తెలిపింది. మరోవైపు.. ఏపీలోని 11 జిల్లాలకు ఎల్లో అలర్ట్ కొనసాగుతోంది. ప్రకాశం, నెల్లూరు, కడప, శ్రీసత్యసాయి, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, విశాఖపట్నం, అల్లూరి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం.. ఈ 11 జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇప్పటికే భారీ వర్షాలు పడుతుండగా.. ఇప్పుడు మరికొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ హెవీ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. తెలంగాణలోని 24జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ ఇచ్చింది. ఆదిలాబాద్, కొమురంభీం, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, కామారెడ్డి, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, జనగామ, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, నారాయణపేట్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

తెలంగాణలోని 24 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ఇచ్చినప్పటికీ.. ఆదిలాబాద్, కొమరం భీం, నిర్మల్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ఇవాళ అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# ట్రాక్టర్ల ర్యాలీతో కదం తొక్కిన కర్షకులు

**●రైతుల ఐక్యతకు, కూటమి ప్రభుత్వానికి ప్రతీక ట్రాక్టర్ల ర్యాలీ**

**●రైతే రాజు...రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది**

**●మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



విజయవాడ రూరల్ (చైతన్యరథం): "రైతే రాజు...రైతు లేనిదే రాజ్యం లేదు...రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. దీన్ని ఆచరిస్తూ కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఒక్కో రైతుకు పెట్టుబడి సాయంగా రూ.7 వేలు తొలి విడతగా అందజేసింది. దీనికి కృతజ్ఞతగా శుక్రవారం గొల్లపూడిలో రైతు సోదరులు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించడం శుభపరిణామం." అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. 'పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ' పథకం వర్తింపుకు కృతజ్ఞతగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో శాసనసభ్యుని వారి కార్యాలయం నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రైతు సోదరులు శుక్రవారం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయనే స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. రైతన్నల ఆనందోత్సాహాల ట్రాక్టర్ల ర్యాలీతో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది.

అనంతరం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ఐక్యతకు, కూటమి ప్రభుత్వానికి మద్దతుకు ప్రతీక ఈ ట్రాక్టర్ల ర్యాలీ అని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది అన్నదాతలకు రూ.20.19 కోట్ల రూపాయలు 'పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ కింద మైలవరం నియోజకవర్గంలో రూ.15.12 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 30,241 మంది రైతులకు లబ్ది చేకూరిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్ యోజన కింద మైలవరం నియోజకవర్గంలో రూ.5.07 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 25,336 మంది రైతులకు లబ్ది కలిగిందన్నారు. అన్నదాత సుఖీభవ ఈ పథకం ద్వారా అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం మూడు విడతలుగా అందించనున్నారని వెల్లడించారు.మొదటి విడతగా రూ.5,000లు ఒక్కో రైతు ఖాతాలో రూ.7,000 జమ అయ్యాయి. దీనివల్ల రాష్ట్రంలో 46.86 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరింది. రైతు సోదరుల తరపున ప్రధాని మోడీకి, సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వున్నా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, మైలవరం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వచ్చింది... మహిళల్లో వెలుగులు తెచ్చింది

**●ముఖ్యమంత్రి చంద్రబాబు నాటిన డ్వాక్రా విత్తనం మహావృక్షమైంది**

**●స్త్రీ శక్తిలో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతం**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి అధికారంలోకి రావడంతోనే మహిళలకు అన్ని విధాల వెలుగులు తెచ్చిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్త్రీ శక్తి పథకంలో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైన నేపథ్యంలో రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి ఆధ్వర్యంలో నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ పర్యవేక్షణలో రాజమండ్రి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి చిత్రపటానికి సుమారు వెయ్యి మంది మహిళలతో పాలాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలాభిషేకం అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళల అభివృద్ధికి మంచి అవకాశాలు వస్తున్నాయన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు బాగా ఉపయోగపడుతోందన్నారు. మహిళల అభివృద్ధి ముఖ్యమని చంద్రబాబునాయుడ నమ్మారు కాబట్టే గతంలో డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేశారని, కట్టెల పొయ్యి వద్ద ఇబ్బందిపడకూడదనే దీపం పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాటిన డ్వాక్రా విత్తనం ఇప్పుడు మహా వృక్షమైందన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు పురుషులతో సమానంగా ఉండాలన్నదే చంద్రబాబు నాయుడు ధ్యేయమని, కొన్ని రంగాల్లో అది కూడా జరుగుతోందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం నిర్వహించిన మీ భద్రత – మా బాధ్యత కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి వారి సమస్యలను చెప్పారని, ఆయా స్టేషన్ల పరిధిలో వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలో అల్లరి మూకలపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లకు చాలా వరకూ కళ్లెం వేయడం జరిగిందన్నారు. మహిళల రక్షణే తమకు ముఖ్యమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను దాదాపుగా అమలు చేయడం జరుగుతోందన్నారు. త్వరలోనే అర్హుల్కైన పేద మహిళలకు రెండు సెంట్ల భూమిని ఇవ్వడం జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న సమయంలో మహిళలు, నాయకులు అంతా కలిసి "సూపర్ సిక్స్ – సూపర్ హిట్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అప్పారావు, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్‌గా వలవల బాజ్జీ



తాడేపల్లిగూడెం (చైతన్యరథం): రాష్ట్ర భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్‌గా తెలుగుదేశం తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వలవల బాజ్జి గురువారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలోని భవన నిర్మాణ కార్మిక బోర్డ్ కార్యాలయ సమీపంలో వేదిక ఏర్పాటు చేశారు. నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తోట సీతారామ లక్ష్మి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరుల సమక్షంలో బాజ్జి ప్రమాణ స్వీకారం చేశారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ కూటమి గెలుపులో బాజ్జి కృషి ఎనలేనిదని నేతలు కొనియాడారు. బాజ్జి కష్టాన్ని గుర్తించి సీఎం చంద్రబాబు గురుతర బాధ్యతలను అప్పగించారని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నర్సాపురం ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, గొర్రెల శ్రీధర్, పార్టీ మండల అధ్యక్షులు పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, గంధం సతీష్, సబ్బినీసు కృష్ణమోహన్ తదితరులు బాజ్జికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్

ప్రత్తిపాడు (చైతన్యరథం): "స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్" అయిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వ్యాఖ్యానించారు. శంకవరం మండలంలోని అన్నవరం ఎన్డీఏ కూటమి మహిళల ఆధ్వర్యంలో "సూపర్ సిక్స్ – సూపర్ హిట్" విజయోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని, నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబులు హాజరయ్యారు. మహిళా సాధికారతే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుతో సరఫరాలో పారదర్శకత : మంత్రి కొల్లు



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ పరిధిలోగల తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శుక్రవారం స్త్రీ శక్తి పథకం మహిళలతో ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ నందు గల పదిమంది మహిళలకు కొత్తగా వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో పగడ్బందీగా స్మార్ట్ రేషన్ రూపకల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పుడు వరకు ఉన్న రేషన్ కార్డుల్లో ఆ కుటుంబానికి చెందిన సభ్యులందరితో ఫోటో ఉండేదని, ఇప్పుడు ఆ స్థానంలో కుటుంబ యజమాని ఫోటో ఉంటుందని తెలియజేశారు. బ్యాంకు డెబిట్ కార్డు, ఏటీఎం తరహా ఉంటుందన్నారు. స్మార్ట్ ఈబిపాస్ మిషన్లు కూడా ప్రభుత్వం అందుబాటులోకి తేనున్నదని, ఇప్పుడున్న స్మార్ట్ కార్డులను ఈ యంత్రం ద్వారా స్వైప్ చేస్తే వివరాలు వస్తాయన్నారు. దీనివల్ల గతంలో యంత్రాలతో వచ్చిన సర్వర్ సమస్యలు ఉండవని తెలియజేశారు. సరుకులు తీసుకున్న వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి సమాచారం అందుతుందన్నారు. లబ్ధిదారుడు క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సరుకులు తీసుకున్న సమాచారం మొత్తం తెలుసుకోవచ్చు అన్నారు. సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1967లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కామన్ ఫెసిలిటీ సెంటర్స్ కోసం ఎంపీ కేశినేని శివనాథ్ కృషి

●హైదరాబాద్‌లో ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ సంస్థ డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రతో భేటీ

●295 గ్రామాల సమగ్ర అభివృద్ధిపై కూలంకుషంగా చర్చ



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలోని 295 గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక పురోగతి కల్పించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ సంస్థ డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్టీఆర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి, జిల్లాలోని 295 గ్రామాలు, పట్టణ ప్రాంతాలు మొత్తం కలిపి అభివృద్ధి చేయడానికి అవసరమైన అంశాలతో పాటు, స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు ఏ విధంగా మార్కెటింగ్ చేయాలి. నాణ్యమైన ఉత్పత్తులు ఏ విధంగా తయారు చేయించాలి. ఇందుకు వారి ఉపయోగపడే విధంగా ప్రతి మండలంలో కామన్ ఫెసిలిటీ సెంటర్స్ ఏర్పాటు గురించి, వాటి నిర్వహణ, విధివిధానాలపై కూలంకుషంగా చర్చించుకున్నారు. అదే విధంగా ఏ ప్రాంతాల్లో ఏ యూనిట్ పెడితే బాగుంటుందనే విషయం కూడా చర్చ సాగించింది. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్ర మాట్లాడుతూ... గ్రామీణాభివృద్ధి కోసం సెంట్రల్ గవర్నమెంట్ అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో ఎంపీ కేశినేని శివనాథ్ ముందుకు తీసుకువెళు తున్నందుకు అభినందనలు తెలిపారు. అలాగే దేశంలోనే ఎన్టీఆర్ జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ ఎమ్.డి. ఖాన్, ప్రొఫెసర్స్ డాక్టర్ కతిరేషన్ పాల్గొన్నారు.

# ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



అమరావతి (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

# పదవుల కోసం పాకులాడని నాయకుడు నందమూరి హరికృష్ణ

●విజయవాడలో నందమూరి హరికృష్ణ 7వ వర్ధంతి



విజయవాడ (చైతన్యరథం): నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించినా.. ఏనాడు పదవుల కోసం పాకులాడలేదని, రాష్ట్రం సమైక్యంగా వుండాలన్న లక్ష్యంతో రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా తృణప్రాయంగా వదులుకున్ననాయకుడు నందమూరి హరికృష్ణ అంటూ వక్తలు ఆయన సేవలను కొనియాడారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో రాజ్యసభ మాజీ ఎంపీ, మాజీ రావాణా శాఖ మంత్రి, టీడీపీ మాజీ పోలిట్‌బ్యూరో సభ్యుడు నందమూరి హరికృష్ణ 7వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. నందమూరి హరికృష్ణ చిత్ర పటానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, శాలివాహన కుమ్మరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ మాజీ వుడా చైర్మన్ తుమ్మాటి ప్రేమనాథ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్‌లతో పాటు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, మాజీ వుడా చైర్మన్ తుమ్మాటి ప్రేమనాథ్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాత కొన్ని వేల కిలోమీటర్లు రాష్ట్ర వ్యాప్తంగా సురక్షితంగా పర్యటించటానికి కారణం చైతన్యరథానికి రథసారథిగా హరికృష్ణ వుండటం అన్నారు. హరికృష్ణ ఎన్టీఆర్ తనయుడి గానే కాకుండా తెలుగుదేశం పార్టీ సైనికుడిగా అహర్నిశలు శ్రమించి పార్టీ విజయం సాధించటంలో కీలక భూమిక పోషించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాలు సమైక్యంగా వుండాలన్న హరికృష్ణ రాజ్యసభలో చేసిన ప్రసంగం ఇప్పటికి అందరిలో భావోద్వేగం కలుగజేస్తాయన్నారు. నందమూరి హరికృష్ణ ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

# అడిగిన వారికి లేదనకుండా చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం

●విమర్శలు చేసేవారు ఒక్కసారి ప్రభుత్వాస్పత్రులకు రావాలి

●సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): అడిగిన వారికి లేదనకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం అంది స్తున్నారని తెలిపారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వైకాపా ప్రభుత్వం 5ఏళ్లలో చేసిన సాయాన్ని కూటమి ఏడాదిలో అధిగమించడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా ఇచ్చినా ఆగని సంక్షేమం, అభివృద్ధి, సీఎంఆర్ఎఫ్ సహాయ పంపిణీలే చంద్రబాబు-అతడికి మధ్య తేడా అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో 73 మంది లబ్ధిదారులకు రూ.38.43 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... ఇప్పటివరకు రాష్ట్రంలో రూ.500కోట్లు పైగా, వినుకొండ నియోజక వర్గంలో 832 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 79 లక్షల 49 వేల 978 సీఎంఆర్ఎఫ్ సాయం చేశామన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సంప్రదిస్తే తప్పక సాయం లభిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగానే రూ.1129 కోట్లతో 4,472 గ్రామాల్లో ఏర్పాటుచేయనున్న విలేజ్ క్లీనిక్‌ల గురించి ప్రత్యేకంగాప్రస్తావించారు చీఫ్‌విప్ జీవీ. అక్కడికే వైద్యులు వచ్చి పరీక్షలుచేసి మందులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 5ఏళ్ల వైకాపా ప్రభుత్వంలో ఆస్పత్రులకు వెళితే కనీసం ఔషధాలు లేని దుస్థితులు చూశామన్నారు. ఆస్పత్రుల్ని నిర్వీర్యం చేయడమే కాక నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని మండిపడ్డారు.

**బొల్లా వచ్చినా మంచి వైద్యం, మందులిచ్చి పంపిస్తాం**

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగానే స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో మందుల్లేవు, మందులు అమ్ముకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడుచేసిన ఆరోపణలపైనా తీవ్రంగా స్పందించారు చీఫ్‌విప్ జీవీ. దమ్ముంటే వచ్చి ఆ విషయం నిరూపించాలని సవాల్ చేశారు. ఆయనే వచ్చినా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం,నెంబర్-1 మందులు ఇచ్చి పంపి స్తామన్నారు. నోటికొచ్చినట్లు విమర్శలు చేసే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకుని నిజాలు మాట్లాడితే బావుంటుందని హితవు పలికారు. బొల్లా పాపం పండింది కాబట్టి ప్రజలు చిత్తూగా ఓడించినా బుద్ధి రాలేదని చురకలు వేశారు. వారి హయాంలో స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో రోజుకి 10మంది ఓపీ కూడా ఉండేది కాదని, ఇప్పుడది 100 పైగా నమోదవుతోందన్నారు.

# తెలుగు భాషకు మార్గదర్శి గిడుగు

## - ప్రజాసేవకు ప్రతీక హరికృష్ణ : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): తెలుగు సాహితీ జగత్తులో అజరామరుడైన మహాకవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి మరియు తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు, మహానటుడు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని పార్టీ నాయకులతో కలిసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... తెలుగు భాషకు గిడుగు వెంకట రామమూర్తి చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన 'వ్యావహారిక భాషా ఉద్యమం' ద్వారా తెలుగు భాషను ప్రజలకు దగ్గర చేసిన గొప్ప వ్యక్తి. గిడుగు రామమూర్తి జయంతి ప్రతి తెలుగు మనిషికి గర్వకారణం. ఆయన ఆలోచనలు, రచనలు మన భాషను మరింత బలపరిచాయి" అని పేర్కొన్నారు. అలాగే, "నందమూరి హరికృష్ణ సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ విశేషమైన గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీని ప్రజలకు దగ్గర చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# నందమూరి హరికృష్ణ సేవలు మరువలేం : మన్నవ



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు ఎన్నో విశేష సేవలందించిన గొప్ప వ్యక్తి నందమూరి హరికృష్ణ అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. శుక్రవారం తన కార్యాలయంలో హరికృష్ణకు నివాళులర్పించారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం



## మునిసిపల్ మంత్రి డాక్టర్ నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నెల్లూరు మాగుంట లేఔట్ లోని పిచ్చిరెడ్డి కళ్యాణమండపంలో అట్టహాసంగా జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. మంత్రితో పాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్‌గా మనుబోలు శ్రీధర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్‌గా రాపూరు చంద్ర శేఖర్‌లతో పాటు మరో 13 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ నూతన చైర్మన్, డైరెక్టర్లను మంత్రి నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు మార్కెటింగ్ కమిటీ లాభదాయకంగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. కష్టం చేసిన ప్రతిఒక్కరికి ఎప్పటికైనా మంచి రోజులు ఉంటాయని మంత్రి భరోసా ఇచ్చారు. 1971లో మార్కెటింగ్ కమిటీ తొలిసారి ఏర్పడిందని గుర్తు చేశారు. నూతన కమిటీ రైతులు, వ్యాపారులకు అనుసంధానంగా పనిచేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని స్పష్టం చేశారు. మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నట్టు తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అమలు చేసామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పు తీరుస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వ నిర్వాకం వల్ల పారిశ్రామిక వేత్తలు వెళ్లిపోయారని, అయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ కృషిచేస్తున్నారని భరోసా ఇచ్చారు. వైఎస్సార్సీపీ ఆపేసిన అమృత్ స్కీమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసి అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సభ్యులు రైతుల అభిమానాన్ని పొందాలని సూచించారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత విజయ భాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవాలి

కందుకూరు, (చైతన్యరథం): హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని, 10వ సబ్ జూనియర్ (బాల, బాలికలు) 11వ సీనియర్ (స్త్రీ, పురుషులు) అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ - 2025ను విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, కందుకూరు, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ పాల్గొన్నారు. క్రీడాజ్యోతిని వెలిగించి, పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవాలని ఆశిస్తున్నామన్నారు.

## కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో క్యూఆర్ కోడ్‌తో కొత్త రేషన్ కార్డులు సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు ప్రశాంతి, లక్ష్మి ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. క్యూఆర్ కోడ్ కల్పించడం ద్వారా నకిలీ రేషన్ కార్డులు పూర్తిగా అరికట్టడమే కాకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికీ సమయానికి కార్డులు అందుతాయని సుబ్బారావు, గణేశ్ కుమార్ చెప్పారు. కలవకుంట భాస్కర్, ఉపాధ్యక్షులు మదనం భేటీ మునిశేఖర్, షేక్ బాషా, నీలకంఠం మునికృష్ణ, రాష్ట్ర సేవా ముస్లిం యువత అధ్యక్షుడు ఖలీల్, బూత్ ఇన్చార్జులు, కంచి కృష్ణ, మహాశక్తి టీం అలేఖ్య, సుహాసిని, గుంజి రత్నమ్మ, షేక్ రబియా, సునీల్ సింగ్ గౌడ్ పాల్గొన్నారు.






# నెల్లూరు నగర ప్రజలకు సురక్షిత నీరందించడమే లక్ష్యం

## మునిసిపల్ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన గత వైసీపీ ప్రభుత్వ అవగాహనా రాహిత్యంతో నెల్లూరులోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి రూ.135 కోట్ల మేర అప్పులు పాలు చేసిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. నెల్లూరు నగర పరిధిలోని 14వ డివిజన్ జగదీష్ నగర్ పార్క్ వద్ద అదానీ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల సురక్షిత తాగునీటి పథకాన్ని శుక్రవారం మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014-2019 ఏడాదిలోనే ఆరు మదర్ ప్లాంట్లు, 60 చిన్న ప్లాంట్ల ఏర్పాటుకు రెండు కోట్ల రూపాయలు ఖర్చు జరిగిందన్నారు. దాంతో నగరవాసులకు ఆరు లక్షల లీటర్లను అందజేసే విధంగా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నెల్లూరు నగరంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించి నగర పరిధిలో మూడు మదర్ ప్లాంట్లు, 60 చిన్న ప్లాంట్ల ద్వారా ఒక్కొక్క ప్లాంట్ నుండి ఒక లక్ష లీటర్ల నీటిని రూపాయలకే 20 లీటర్లు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. 60 చిన్న ప్లాంట్ల విషయంలో పది ప్లాంట్లు ప్రారంభించగా మరి నాలుగు ప్యాంటు రెడీగా ఉన్నాయని మరో 20 ప్లాంట్లు ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు. రానున్న రెండు మూడు మాసాల కాలంలో అన్ని ప్లాంటును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ -2025 నాటికి పనులు పూర్తి చేసి నూరు శాతం 54 డివిజన్లకు త్రాగునీటిని అందిస్తామన్నారు. ఒక సంవత్సరం కాలంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 2026 జూన్ నాటికి జిల్లాలోని పాఠశాలను ఆధునికరించి అందుబాటులోకి తేవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్థానిక నాయకులు కోరిక మేరకు 16వ డివిజన్లో రోడ్లు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. టీడీపీ హయాంలో చేసిన మంచి పనులు అన్నిటిని వైసీపీ ప్రభుత్వం ఆపేసిందని తిరిగి వాటిని పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర వర్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జగదీష్ నగర్ లో ఎన్టీఆర్ సుజల మంచినీటి పథకాన్ని ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్..టీడీపీ సీనియర్ నేత విజయ భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేతారెడ్డి, కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి, టీడీపీ ప్రెసిడెంట్ సాయి టీడీపీ ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా నల్లగొండ్ల దేవస్థానం కొత్త పాలకవర్గ ప్రమాణస్వీకారం

## పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సినీ హీరో కార్తికేయ



వింజమూరు, (చైతన్యరథం): వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై వేంచేసి యున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన చైర్మన్, పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, సినిమా హీరో గుత్తికొండ కార్తికేయ హాజరయ్యారు. మాజీ చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి నివాసం వద్ద అతిథులకు ఘన స్వాగతం పలికారు.ముందుగా క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి, అధినాయకుడు గణపతికి, బోలా శంకరుడు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం గర్భగుడి వెలుపల ప్రాంగణంలో ఆలయ ఈవో శాంతయ్య ఆలయ చైర్మన్‌గా లెక్కల కాంతారెడ్డి, చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అక్కడే పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి, లెక్కల చిన్న కొండారెడ్డి కుటుంబం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. సినీ హీరో కార్తికేయ మాట్లాడుతూ, మా అత్తగారైన లెక్కల లక్ష్మీకాంతరెడ్డి, ఆలయ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయడం అందుకు నేను రావడం ఆనందంగా ఉందన్నారు. మామగారు ఎల్సీ కొండారెడ్డి ఆలయం గురించి ఎప్పుడూ చెప్తూ ఉంటారని, పెళ్లి సమయంలో వచ్చానని, ఇది రెండో పర్యాయం రావడం అని తెలిపారు. తిరుపతి,శ్రీశైలం, అన్నవరం, తదితర ఆలయాల చేరువలో లక్ష్మీ నరసింహ స్వామి వెలుగొందాలని ఆకాంక్షించారు. అంతకుముందు లెక్కల చిన కొండారెడ్డి మాట్లాడుతూ పాలకమండలి సభ్యులలో ఎక్కువ మంది మహిళలు ఉండడం మహిళా చైర్మన్ ఉండడం విశేషం అన్నారు. ఆలయ అభివృద్ధికి శక్తివంతన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం వక్తలను, పాలక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఉదయగిరి బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు,పొలిటికల్ మేనేజర్ మాలే పార్టీ చైతన్య, ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల, మాజీ చైర్మన్లు భోగి రెడ్డి నాగిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, లెక్కల మాలకొండ రెడ్డి, అన్నపరెడ్డి మురళీధర్ రెడ్డి, అన్నపురెడ్డి మోహన్ రెడ్డి, రూపునేని వెంకటేశ్వర్లు నాయుడు, లెక్కల చిన్న కొండారెడ్డి,లెక్కల రాజశేఖర్ రెడ్డి, బొల్లా వెంకటకృష్ణ, ఆకిలి రవి ప్రసాద్, అంకినపల్లి నరసింహులు, మీసాల నరసమ్మ, భోగి రెడ్డి శార్వాణి, చంచల సుభాషిని, పొన్నూరు అంకమ్మ, గ్రామ పెద్దలు నాయకులు, ఆయనకినపల్లి ఓబుల్ రెడ్డి, అంకినపల్లి శివశంకర్ రెడ్డి, ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, కటకం ప్రసన్నకుమార్,చల్లా శ్రీనివాసుల యాదవ్, కొండారెడ్డి, రూపు నేని రత్నం, గాలి రామ్మోహన్ నాయుడు, గాలి నరసప నాయుడు, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, పాములపాటి మాల్యాద్రి, మద్దూరి రాజగోపాల్ రెడ్డి, పోలనేని చంద్రబాబు నాయుడు,ఆలయ ఈవో శాంతయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు పులిచెర్ల వెంకటనారాయణ రెడ్డి, అన్నపురెడ్డి తిరుపాలు రెడ్డి, అన్నపురెడ్డి ధర్మారెడ్డి, బొల్లా సుబ్రహ్మణ్యం, బొమ్మి పెంచల రెడ్డి, బొమ్మి నరసింహారెడ్డి, వీరం రెడ్డి శ్రీనివాసులురెడ్డి, రూపినేని అశోక్, భోగి రెడ్డి

# సమస్యల సత్వర పరిష్కారానికి కృషి



## మంత్రి బీసీ జనార్ధనరెడ్డి హామీ

బనగానపల్లె, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తమయింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

# నిన్న నిర్లక్ష్యం... నేడు జోరందుకున్న ప్లై ఓవర్ నిర్మాణం



## జాతీయ రహదారి, రైల్వే డబుల్ లైన్..

పెనుకొండ, (చైతన్యరథం): గత ఐదేళ్ల వైకాపా పాలనలో కియా ఇండియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమలకు అవసరమైన ఉపరితల వంతెన నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కియా ఉపరితల వంతెన నిర్మాణానికి రూ.98 కోట్లతో ఇటీవల పనులు ప్రారంభించారు. శరవేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 18నెలల వ్యవధిలోనే పూర్తి చేసేవిధంగా అధికారులు చర్యలు చేపడతున్నారు.

కియా ఇండియా పరిశ్రమకు కారు విడి భాగాలు సరఫరా చేసే పలు అనుబంధ పరిశ్రమలకు మధ్య 44వ జాతీయ రహదారి, రైల్వే డబులైన్లు ఉన్నాయి. దుద్దేబండ కూడలి మీదుగా గొల్లపల్లి రహదారి పక్కన ఉన్న అనుంబధ పరిశ్రమల నుంచి, పాలసముద్రం వద్ద ఉన్న కియా సైట్-బీలోని 18 అనుబంధ పరిశ్రమల నుంచి కార్ల విడిభాగాలు కంటైనర్లతో సరఫరా చేస్తుంటారు. ప్రతిరోజు వందలాది కంటైనర్లు కారు విడిభాగాలను కియా ఇండియాకు చేరవేయడం కారణంగా నిత్యం ట్రాఫిక్ అంతరాయం తలెత్తడంతో పాటు పలు సందర్భాల్లో అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

ప్రమాదాలు జరగకుండా పరిశ్రమ ప్రారంభంలోనే ఉపరితల వంతెన నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో కేవలం వంతెన నిర్మాణానికి అవసరమైన దాదాపు 35 ఎకరాల భూసేకరణ మాత్రమే చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. వంతెన నిర్మాణం పూర్తయితే కియా పరిశ్రమకు సంబంధించిన వందలాది వాహనాలు జాతీయ రహదారి మీదకు రాకుండానే పరిశ్రమకు చేరుకునే విధంగా వంతెన రూపుదిద్దుకుంటోంది.



# నిలకడగా వరద ప్రవాహం

## శ్రీశైలం ప్రాజెక్టు నుండి దిగువకు నీటి విడుదల

శ్రీశైలం, (చైతన్యరథం): జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా సాగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టులో 2,43,377 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నుంచి 3,34,167 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,266 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 9 స్పిల్ వే గేట్లను 10 అడుగులు మేర ఎత్తి.. 2,38,626 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.01 టీఎంసీలుగా కొనసాగుతోంది.



గణపతికి పూజలు నిర్వహిస్తున్న ఏపీపీసీ చైర్మన్ పోలంరెడ్డి దినేశ్‌రెడ్డి

# కట్టె కాలే వరకూ తెలుగుదేశం పార్టీలోనే

## ఎన్టీఆర్, పరిటాల క్యాంస్య విగ్రహాల ఆవిష్కరణలో ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్

రామగిరి, (చైతన్యరథం): పరిటాల రవీంద్రకు మరణం లేదని.. ఆయన ప్రతి అభిమాని గుండె చప్పుడులో బ్రతికే ఉన్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీడీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురం, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రుల సహకారంతో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి వెయ్యి యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. బెంగళూరుకు చెందిన ఎంఎస్ రామయ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు తొమ్మిది వందల ఎనభై మందికి ఇక్కడ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి.. మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కాంస్య విగ్రహాల ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భారీగా తరలివచ్చిన అభిమాన జనసందోహం నడుమ విగ్రహాల్ని ఆవిష్కరించారు. అభిమానులు భారీ గజమాలను క్రేన్ సాయంతో ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలకు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర విగ్రహాన్ని మా సొంత మండల కేంద్రంలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాకు ఆరాధ్య దైవంగా భావించే ఎన్టీఆర్ విగ్రహంతో పాటు పరిటాల రవి విగ్రహాలు ఏర్పాటు చేయాలని చాలా రోజులుగా కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారన్నారు. వారి అభీష్టం మేరకే ఈ విగ్రహాలను ఆవిష్కరించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావడమే కాకుండా రక్తదానం చేయడం చూస్తుంటే.. పరిటాల రవి జనం గుండెల్లో ఎంతగా గూడు కట్టుకున్నారో తెలుస్తోందన్నారు. రక్తదానం చేసిన ప్రతి అభిమానికి కుటుంబం తరుపున కృతజ్ఞతలు చెబుతున్నట్టు చెప్పారు. శనివారం పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహావిష్కరణ జరుగుతోందని.. ఈ కార్యక్రమం కోసం ముందుకొచ్చిన మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పెనుకొండ అంటే పరిటాల రవికి ఎంతో ఇష్టమైన ప్రాంతమని.. ఆయన ఆ రోజుల్లో ఇక్కడ పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు ఎవరూ మర్చిపోలేరన్నారు. అరాచకం రాజ్యమేలుతున్న సమయంలో పరిటాల రవి ఇక్కడ ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. పరిటాల రవి ఆశయాలు ఎంతో గొప్పవని.. కానీ అలాంటి వ్యక్తి గురించి కొందరు విమర్శలు చేయడం వారి కుసంస్కారానికి నిదర్శనమన్నారు. ఎంతో మంది అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. పేదింట పెళ్లిళ్లు చేసి పెద్ద దిక్కుగా నిలబడ్డారన్నారు. వేల మందితో రక్తదానం చేయించి ప్రాణాలు కాపాడారన్నారు. పరిటాల రవి ఆశయాలను ఆయన కుమారులు పరిటాల శ్రీరామ్, సిద్ధార్థలు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవిని అభిమానించే వారు ఎక్కడ ఉన్నా జయంతి వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. ఆయన కొడుకుగా పుట్టడం ఎంతో గర్వంగా ఉందని.. కానీ తండ్రి ప్రేమ నాకు చిన్న వయసులోనే దూరమైందన్నారు. కానీ ఆ ప్రేమను వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు మాకుటుంబానికి అందించారన్నారు. మమ్మల్ని ముందుండి నేటికీ నడిపిస్తున్నారని.. వారికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పరిటాల రవి ఆరోజు పిలుపునిచ్చిన రక్తదాన యజ్ఞం నేటికీ ఇలా నిర్విఘ్నంగా సాగుతోందన్నారు. ఆయన ఇచ్చిన పిలుపుతో అభిమానులు ప్రతి జయంతి, వర్ధంతికి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇది ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతోందన్నారు. చిన్న వయసులోనే తండ్రికి దూరమయ్యానని.. అలాగే పరిటాల రవి కూడా తండ్రికి దూరమయ్యారన్నారు. ఆ తర్వాత ఆయనకు కొండపల్లి సీతారామయ్య, ఎన్టీఆర్‌లు తండ్రి స్థానంలో ముందుండి నడిపించారన్నారు. తాను తన తాత పరిటాల శ్రీరాములును చూడలేదని.. కానీ తాతగా భావించి ఎన్టీఆర్ ను పరిటాల రవీంద్ర ద్వారా చూశానన్నారు. పరిటాల రవి ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని, కరవు లేకుండా వలసలు లేకుండా చూడాలని తపించారన్నారు. తమ కట్టె కాలే వరకు తెలుగుదేశం పార్టీలో సైనికుల్లా పని చేస్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆశయాల కోసం నిలబడుతామని శ్రీరామ్ తెలిపారు.





# ఉత్తరాఖండ్‌లో మళ్లీ మేఘ విస్ఫోటనం

**కుంభవృష్టితో అల్లాడుతున్న గ్రామసీమలు - ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు, భారీ సంఖ్యలో మూగజీవాలు**



ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలతో వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి మేఘవిస్ఫోటం సంభవించింది. ఈ విపత్తులో పలువురు ప్రాణాలు కోల్పోగా పలుచోట్ల ఇళ్లు కూలడంతో పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకున్నారు. మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోగా, పశువుల కొట్టం కూలడంతో దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్ లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. కేదార్నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన కొట్టుకుపోవడంతో గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దృష్ట్యా, రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ మొదలైన జిల్లాలోని విద్యాలయాలను మూసివేశారు. ఉత్తరాఖండ్లో భారీ వరదలు సృష్టిస్తున్న కల్లోలంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. రుద్రప్రయాగ్‌లోని బాసుకేదర్ తహసీల్, చమోలి జిల్లాలోని దేవల్ ప్రాంతంలో మేఘవిస్ఫోటనం కారణంగా అనేక కుటుంబాలు వరదల్లో చిక్కుకుపోయాయన్నారు. నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయన్నారు. వరద ప్రవాహం ప్రమాదస్థాయికి చేరువలో ఉండటంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. వరద ప్రవాహ దాటికి ప్రజలు, అడవుల్లోని మూగజీవాలు సైతం భారీస్థాయిలో మృతిచెందుతున్నట్లు అటవీ అధికారులు పేర్కొన్నారు. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలామంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు తెలిపారు. ఆకస్మిక వరదలతో తప్పించుకొనే మార్గం లేకపోయిందని వివరించారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని రాంనగర్ పెద్ద కాలువలో వరద నీటి ధాటికి చిరుత పులి కొట్టుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్రామాలలోని జంతువులు, పశువులు సైతం భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి.

# రామసేతుపై సత్వరం స్పందించాలి

**- కేంద్రానికి సుప్రీం నోటీసులు**

జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని కోరుతూ గతంలో కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్యస్వామి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. దీనిపై స్పందన తెలియజేయాల్సిందిగా కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. రామసేతుకు సకాలంలో జాతీయ స్మారక చిహ్నం హోదా కల్పించాలని, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాతో సర్వే చేయించాలని గతంలో సుబ్రమణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా విచారణ చేపట్టారు. సుబ్రమణ్య స్వామి తరపున సీనియర్ న్యాయవాది విభా మఖిజా వాదనలు వినిపించారు. రామసేతును కాలుష్యం నుంచి కాపాడటంతో పాటు దాని పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని సుబ్రమణ్యస్వామి తన పిటిషన్లో పేర్కొన్నారు. ఈ ప్రదేశం పలువురి నమ్మకాలతో ముడిపడి ఉందని తెలిపారు. మరోవైపు 'సేతు సముద్రం షిప్ ఛానెల్ ప్రాజెక్టు' కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంపిక చేసుకోవాలని, తద్వారా రామసేతుకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని పేర్కొంటూ సుబ్రమణ్య స్వామి మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ప్రస్తుతం అది సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మన్నార్, పాక్ జలసంధిని కలుపుతూ 83 కిలోమీటర్ల మేర పూడిక తీసి, ఛానెల్ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇది కార్యరూపం




దాల్చితే రామసేతుపై తీవ్ర ప్రభావం ఉంటుందన్న ఆరోపణలు ఉన్నాయి. రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్య స్వామి సుప్రీంకోర్టులో గతంలోనే ఓ పిల్ దాఖలు చేశారు. స్మారక చిహ్నమా? కాదా అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్లతరబడి నాన్చుతోందని తన పిటిషన్లో ఆక్షేపించారు. దీనిని పరిశీలించిన అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లి, జస్టిస్ జేబీ పార్దీవాలాల ధర్మాసనం దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# ఎన్నారైల భద్రత కోసం కేంద్రం తాజా నిర్ణయం


***ఇరాన్ వెళ్లే భారతీయులు ముందస్తు అనుమతి తీసుకోవాలి***



ఇరాన్ వెళ్లే భారతీయుల విషయంలో కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. వారు ఆ దేశం వెళ్లేందుకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఇందులోభాగంగా ఇరాన్కు వెళ్లే ప్రయాణికులకు గతంలో ఇచ్చిన మినహాయింపును ఉపసంహరించు కుంటున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇమ్మిగ్రేషన్ చట్టం ప్రకారం, విదేశాల్లోని భారతీయులకు రక్షణ కల్పించడం, అక్కడి అసురక్షిత పని పరిస్థితుల నుంచి భారత కార్మికులను రక్షించడం కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీంతో ఉపాధి కోసం ఇరాన్కు వెళ్లే భారతీయులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్రం నుంచి ఇమ్మిగ్రేషన్ అనుమతి తీసుకునే ప్రక్రియ, విధి విధానాల గురించి ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఇమ్మిగ్రెంట్స్ త్వరలో మరిన్ని వివరాలు వెల్లడిస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఇటీవల ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్రమైన సమయంలో ఇరాన్లో చిక్కుకుపోయిన భారతీయుల్ని తరలించేందుకు ఆపరేషన్ సింధు పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించింది. ఇందులో భాగంగా దాదాపు వెయ్యికి పైగా పౌరులను స్వదేశానికి రప్పించింది. ప్రస్తుతం ఇరాన్లో 10 వేల మంది భారతీయులు ఉన్నట్లు సమాచారం. ఇందులో 1500 నుంచి 2వేల మంది విద్యార్థులు కాగా, మరో 6 వేల మంది అక్కడ పని చేస్తున్నారు.

# 75 ఏళ్లకు పదవీ విరమణ చేయాలని అనలేదు

**ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టీకరణ**



తానో మరొకరో 75 ఏళ్లకు పదవీ విరమణ చేయాలని ఎప్పుడూ అనలేదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దాదాపు రెండున్నర గంటలపాటు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పదవీ విరమణకు తాము ఎప్పుడైనా సిద్ధమేనని, సంఘ్ కోరుకున్నంతకాలం పనిచేస్తామని చెప్పారు. ఆర్ఎస్ఎస్ కేవలం అయోధ్య రామమందిర ఉద్యమానికే మద్దతు తెలిపిందని, కాశీ-మథుర ఆలయంతో సహా మరే ఆలయ ఉద్యమానికి మద్దతు ఇవ్వబోదని స్పష్టంచేశారు. 'దేశ విభజనపై సంఘ్ ఆనాడు నిరసన తెలిపినా ఫలితం లేకపోయిందన్నారు. జనాభా కూర్పులో మార్పులకు మత మార్పిళ్లు, అక్రమ వలసలే కారణం. మతాన్ని ఎంచుకునే స్వేచ్ఛ వ్యక్తులకు ఉంది. అయితే ప్రలోభాలు, బలవంతాలు ఉండకూడదు. మనం అక్రమ వలసదారులకు ఉద్యోగాలు ఇవ్వకూడదు. ముస్లింలతో సహా మనవారికి మాత్రమే ఇవ్వాలి' అని ఆయన అన్నారు. సంస్కృతాన్ని తప్పనిసరి చేయాలని సంఘ్ కోరడం లేదని, దేశ సంప్రదాయాలు, చరిత్ర గురించిన అవగాహన ప్రధానమని అన్నారు. భాజపాకు సంబంధించిన ప్రతి విషయాన్నీ ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందన్న భావన పూర్తిగా వాస్తవ విరుద్ధమని భాగవత్ స్పష్టం చేశారు.

దాడులకు వ్యతిరేకం: "మతపరమైన దాడుల్ని సంఘ్ సమర్థించదు. ఇస్లాం ఉండకూడదన్నది, హిందూ ఆలోచనా విధానం కాదు. భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు ఆందోళనకరం. అంతర్జాతీయ వాణిజ్యం అవసరమే కానీ ఒత్తిడి కింద స్నేహం సాధ్యం కాదు" అని భాగవత్ అన్నారు.

## మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలపై
# రాహుల్ క్షమాపణ చెప్పాల్సిందే

**- కేంద్ర హోంమంత్రి అమిత్ షా డిమాండ్**



'ఓటర్ అధికార్ యాత్ర' పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్‌లో చేపట్టిన యాత్రలో కొందరు వ్యక్తులు ప్రధాని మోదీ తల్లిని దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై హోంమంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. యాత్ర జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ, ఆయన తల్లిపై అవమానకరమైన పదాలు ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. మోదీ తల్లి నిరుపేద కుటుంబంలో జీవితం గడిపినప్పటికీ, తన పిల్లలను మాత్రం విలువలతో పెంచారని అమిత్ షా కొనియాడారు. ఆమె నేర్పిన విలువలు, న్యాయబద్ధమైన జీవన విధానం వల్లే మోదీ ప్రధాని స్థాయికి ఎదగగలిగారని అన్నారు.

అటువంటి ఆదర్శనీయమైన మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని భారత ప్రజలు ఎన్నటికీ సహించరని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ రాజకీయ జీవితంలో ఇంతకంటే పెద్ద పతనం మరొకటి ఉండదని అన్నారు. మోదీ, ఆయన తల్లిని అవమానపరిచే విధంగా మాట్లాడినందుకు ఆయన తప్పక క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో ప్రత్యర్థులను దూషిస్తూ తప్పుడు ప్రచారాలు చేసే 'ద్వేష సంస్కృతిని' వ్యాప్తి చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పెట్టుకుందని అమిత్ షా మండిపడ్డారు. తమపై కాంగ్రెస్ ఎంత బురద జల్లాలని చూస్తే, అంతకు పదిరెట్లు భాజపా విజయాలను సొంతం చేసుకుంటుందని అన్నారు. బిహార్ ఓటరు జాబితాలో ఉన్న ఇతర రాష్ట్రాలలోని ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుంటే.. దానిని కూడా రాజకీయం చేయాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తూ, బిహార్ ప్రజలను తప్పుదారి పట్టించడానికి విపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. బిహార్ ఇటీవల కాంగ్రెస్ నిర్వహించిన ఓ సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని భాజపా ఆరోపించింది. దీనికి సంబంధించి ఆ పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు శుక్రవారం ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టాలకు
# కేంద్రం పరిహారం చెల్లించాలి

**ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్**

జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ. 2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

## ప్రాణాలు పోతున్నా...
# ప్రయాణికులను కాపాడిన డ్రైవర్



బస్సు డ్రైవింగ్ చేస్తుండగా అస్వస్థతకు గురైన ఓ డ్రైవర్ నిమిషాల వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయ విదారకర ఘటన రాజస్థాన్‌లో చోటుచేసుకుంది. ఈ దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. మృతుడి పేరు సతీష్‌రావు ఇందౌర్ నుంచి జోద్‌పూర్‌కు బయల్దేరిన ప్రైవేటు బస్సులో డ్రైవింగ్ చేస్తున్న అతడు అస్వస్థతకు గురయ్యాడు. దాంతో కో-డ్రైవర్‌కు స్టీరింగ్ అప్పగించి, ఇబ్బందిపడుతూనే పక్కనే కూర్చు కున్నాడు. మార్గమధ్యంలో ఆసుపత్రి కోసం వెతకసాగారు. ఇంతలో ఒక మెడికల్ షాపు కనిపించినా అది మూసివేసి ఉంది. మరోపక్క అతడి ఆనారోగ్యం తీవ్రం కావడంతో కో-డ్రైవర్‌పై పడిపోయాడు. వెంటనే కొంతమంది ప్రయాణికులు వచ్చి, డ్రైవర్ చాంబర్ నుంచి అతడిని బయటకు తీసుకెళ్లారు. తర్వాత దగ్గర్లో కనిపించిన ఆసుపత్రిలో చేర్చగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు, గుండెపోటు కారణంగా అతడు మృతి చెందినట్లు వెల్లడించారు. ఇదంతా నిమిషాల వ్యవధిలోనే జరిగిపోయింది. సతీష్ అస్వస్థతకు గురైనప్పటికీ అప్రమత్తంగా వ్యవహరించాడు. దాంతో బస్సులో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు.

# మైత్రి.. మరింత ముందుకు!

- భారత్ -జపాన్ ప్రధానుల కీలక నిర్ణయం
- టోక్యో వేదికగా ఇరు దేశాల ప్రధానులు భేటీ



భద్రత, ఆర్థిక వ్యవస్థ, స్వచ్ఛమైన ఇంధనం, మానవ వనరులు వంటి రంగాలలో సంబంధాలను మరింత విస్తరించడానికి, సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి భారత్–జపాన్‌లు శుక్రవారం ఒక అంగీకారానికి వచ్చాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా టోక్యోలో చర్చలు జరిపిన అనంతరం.. రానున్న పదేళ్లకు సహకారం కోసం ఉభయ పక్షాలు "ఉమ్మడి దార్శనికత"ను విడుదల చేశాయి. వచ్చే దశాబ్దంలో భారతదేశంలో జపాన్ ప్రైవేట్‌రంగ పెట్టుబడులను 10 ట్రిలియన్ యెన్లకు పెంచడానికి అంగీకరించారు. ఈ సమావేశం "ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యంలో సువర్ణ అధ్యాయానికి బలమైన పునాది వేశాయి" అని భారత ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. "పదేళ్ల భారతదేశం–జపాన్ రోడ్‌మ్యాప్‌లో పెట్టుబడి, ఆవిష్కరణ, ఆర్థిక భద్రత, పర్యావరణం, సాంకేతికత మరియు ఆరోగ్యంపై దృష్టి సారిస్తామ"ని మోదీ ప్రకటించారు. రాబోయే సంవత్సరాల్లో రెండు దేశాల సంబంధాలను ముందుకు తీసుకెళ్లనున్నట్టు జపాన్ ప్రధాని ఇషిబా ప్రకటించారు. "జపాన్ మరియు భారతదేశం సంబంధాలు ముందుకు సాగడం గురించి ఆలోచించినప్పుడు, మన సవాళ్లకు పరిష్కారాలను తీసుకురావడానికి, ఒకరికొకరు సహాయం చేసుకోవడానికి, తదుపరి తరం సవాళ్లకు సాధ్యమైన పరిష్కారాల గురించి ఆలోచించడానికి, ఒకరి బలాలను మరొకరు సద్వినియోగం చేసుకోవాలి" అని ఇషిబా పిలుపునిచ్చారు.

## అదృష్టాన్ని.. భారత్‌తో పంచుకుంటాం

**ఆస్ట్రేలియా వాణిజ్యమంత్రి ఫారెల్ కీలక వ్యాఖ్యలు**



భారత ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై ఆస్ట్రేలియానుంచి స్పందన వ్యక్తమైంది. ఆ దేశ వాణిజ్యమంత్రి డాన్ ఫారెల్ అమెరికా అధ్యక్షుడికి కౌంటర్ ఇచ్చారు. అలాగే తమ అదృష్టాన్ని భారత్‌తో పంచుకోవాలనుకుంటున్నామని వ్యాఖ్యానించారు. స్వేచ్ఛ, న్యాయపరమైన వాణిజ్యాన్ని తాము విశ్వసిస్తున్నామని, అమెరికా విధిస్తోన్న టారిఫ్‌లను ఆస్ట్రేలియా సమర్థించబోదని ఫారెల్ అన్నారు. "భారత్‌లో పెట్టుబడులు పెంచేందుకు మేం ఆసక్తిగా ఉన్నాం. భారత్ కూడా అభివృద్ధి చెందుతోన్న ప్రజాస్వామ్యం. ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచాలనుకుంటున్నాం. కలిసి పనిచేయాలని కోరుకుంటున్నాం. భారత్‌లో మాకు గొప్ప అవకాశాలు కనిపిస్తున్నాయి. మాకున్న మినరల్స్, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్స్ కారణంగా మమ్మల్ని లక్కీ దేశంగా అభివర్ణిస్తుంటారు. మా అదృష్టాన్ని భారత ప్రజలతో పంచుకోవాలని అనుకుంటున్నాం. ఈ రెండు దేశాల మధ్య సరఫరా గొలుసుల్ని మెరుగుపర్చుకుంటాం" అని మంత్రి వ్యాఖ్యలు చేశారు. రెండుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం గురించి మాట్లాడుతూ.. చర్చల నిమిత్తం తమ ప్రతినిధిని ఢిల్లీకి పంపామని చెప్పారు. ఈ ఒప్పందం కోసం భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడానని, ఈ వారంలో మరోసారి మాట్లాడే అవకాశం ఉందని వెల్లడించారు.

ఇటీవల భారత్–రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చుకోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రష్యానుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు 50 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అవి ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25శాతం కలిపి భారత్ ఎగుమతులపై 50శాతం భారం పడుతోంది.

# ఆ దిశగా ముందడుగు!

- భారత్ -చైనా కలిసి పనిచేయాలి

**ప్రపంచ శాంతికి ఇరుదేశాల మైత్రి అవసరం**
**ఆర్థిక క్రమ స్థిరత్వానికీ అది అనివార్యం**
**టోక్యోలో భారత ప్రధాని మోదీ స్పష్టీకరణ**
**'మేకిన్ ఇండియా' కోసం వ్యాపారవేత్తలకు పిలుపు**
**మోదీకి దరూమా డాల్ బహూకరణ**
**మా నాన్న అస్తికలు తీసుకురండి: అనితా బోస్ విజ్ఞప్తి**

భారత్, చైనా కలిసి పని చేయాల్సిన అవసరముంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత దృష్ట్యా.. ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. డ్రాగన్‌తో పరస్పర గౌరవం, ఆసక్తి, సున్నితత్వంతో వ్యవహరిస్తూ.. వ్యూహాత్మక, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకువెళ్లడానికి భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. జపాన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్–చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు జపాన్ పర్యటన అనంతరం చైనాకు వెళ్లనున్నట్టు మోదీ వెల్లడించారు. గతేడాది ఓ కార్యక్రమంలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించినట్టు పేర్కొన్నారు. పలు సవాళ్ల పరిష్కారానికి, కమ్యూనికేషన్‌ను మెరుగుపరుచుకోవడానికి భారత్, చైనాలు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు..

### శాంతియుత చర్చలే పరిష్కారం..

రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని తాను ఇరు దేశాలకు సూచించినట్టు ప్రధాని మోదీ స్పష్టం చేశారు. యుద్ధంవల్ల ఇరుదేశాలు పాలన, వాతావరణం, ఆహారం, ఇంధన భద్రత, ఆర్థిక ఒత్తిడి వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని.. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చర్యలు ఆయా దేశాల అభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో పుతిన్, జెలెన్ స్కీ స్వయంగా చర్చించుకొని ఓ ఒప్పందానికి రావాలని సూచించినట్టు వెల్లడించారు.

ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న మోదీ ఆ దేశ ప్రధాని ఇషిబాతో భేటీ కానున్నారు. ఏఐ, సెమీకండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడినుంచి ప్రధాని మోదీ నేరుగా చైనా వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ చైనాను సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

### మేకిన్ ఇండియా కోసం రండి: మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల జపాన్ పర్యటనలో భాగంగా భారత్–జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సులో ప్రసంగించారు. మేకిన్ ఇండియా కోసం రావాలని.. ప్రపంచం కోసం తయారీ చేపట్టాలని వ్యాపారవేత్తలకు మోదీ పిలుపునిచ్చారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్



డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. "80 శాతం కంపెనీలు భారత్‌లో తమ సంస్థలను విస్తరించాలని కోరుకుంటున్నాయి. 75 శాతం కంపెనీలు ఇప్పటికే లాభాల్లో ఉన్నాయి. భారత్‌లో మూలధనం ఎన్నో రెట్లు పెరుగుతోంది. గత 11 ఏళ్లలో భారత్‌లో గతంలో ఎన్నడూలేని మార్పులు చోటుచేసుకున్నాయి. రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వచ్చాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది" అని మోదీ పేర్కొన్నారు.

### మోదీకి దరూమా డాల్ బహూకరణ

జపాన్ పర్యటనలోవున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. అక్కడి ప్రముఖులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ సందర్భంగా అక్కడి ఓ ఆలయ పూజారి 'దరూమా డాల్'ను మోదీకి కానుకగా అందించడం ఆకర్షణగా నిలిచింది. జపాన్ సంప్రదాయంలో అదృష్టం, పట్టుదలకు చిహ్నంగా భావించే బొమ్మను.. ఇరుదేశాల మధ్య సుహృద్భావానికి ప్రతీకగా అందించినట్టు సమాచారం. జపాన్ సాంస్కృతిక చిహ్నాల్లో దరూమా డాల్ ఒకటి. గుండ్రటి ఆకారంలో ఉండే ఈ ప్రతిమ ప్రకాశవంతమైన రంగులో ఉంటుంది. చాన్ బౌద్ధమత స్థాపకుడిగా పేర్కొనే బోధిధర్మ ఆధారంగా దీన్ని రూపొందించినట్టు చెబుతారు. దాన్ని నెట్టినా.. నిటారుగా నిలబడటం దీని లక్షణం. ఇందుకు అనువైన బరువులో దీన్ని రూపొందిస్తారు. ఏడుసార్లు కిందపడినా ఎనిమిదోసారి లేచి నిలబడాలనే అర్థం వచ్చే ఓ జపనీస్ సామెతను ప్రతిబింబిస్తుందని విశ్వసిస్తారు. లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ఆ కలలను సాకారం చేసుకోవాలన్న భావనకు దీనిని ఉపయోగిస్తారు.

### మా నాన్న అస్తికలు తీసుకురండి..

జపాన్‌లోని రెంకోజి ఆలయంలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ పాఫ్.. మోదీని కోరారు. తన తండ్రి అస్థికలను భారత్‌కు తీసుకురావాలని నాటి పీవీ నరసింహారావు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా మోదీ ఆ ప్రయత్నాలు కొనసాగించి.. వాటిని తిరిగి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. వయసు రీత్యా ప్రస్తుతం వాటిని తిరిగి పొందడం తనకు అత్యంత ముఖ్యమన్నారు. ఈ అంశంపై తాను ముగింపు కోరుకుంటున్నట్టు వెల్లడించారు. ఈ సమస్యను తన పిల్లలు వారసత్వంగా పొందాలనుకోవడం లేదన్నారు. నేతాజీ అస్థికలు తిరిగి పొందడం అనేది తన వ్యక్తిగత విషయం మాత్రమే కాదని, భారత దేశానికి సంబంధించిన విషయమని అన్నారు. ఈ సందర్భంగా జపాన్ ఎల్లప్పుడూ నేతాజీని గౌరవంగానే చూసుకుందని వ్యాఖ్యానించారు.

## ఆ వాణిజ్యం.. పుతిన్‌కే లాభం

**భారత్‌లో క్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ వ్యాఖ్య**



రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధ తీవ్రత మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్‌లో ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిషుక్ కీలక వ్యాఖ్యలు చేశారు. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, తమ భూభాగాలను ఆక్రమిస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. పీటీఐ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో వాణిజ్యం చేయడం వల్ల రష్యానే ఎక్కువగా లాభపడుతోందని వ్యాఖ్యానించారు. "రాయితీ ధరలకే భారత్‌కు రష్యా ముడి చమురును విక్రయిస్తోంది. తద్వారా తనకు లాభం చేకూరుతోందని ఢిల్లీ భావిస్తోంది. కానీ, ఎక్కువగా లాభపడుతోంది రష్యానే. ఢిల్లీతో వాణిజ్యం ద్వారా వచ్చిన సొమ్మును అధ్యక్షుడు పుతిన్ సామాజిక అభివృద్ధి కోసం వినియోగించడం లేదు. ఉక్రెయిన్‌ను దెబ్బతీసేందుకు వాడుతున్నారు. అదే సమస్యగా మారింది" అని ఒలెక్సాండర్ అన్నారు. వచ్చే ఏడాదినాటికి సామాజిక కార్యకలాపాల కోసం నిధుల విడుదల విషయంలో రష్యా తీవ్ర సవాళ్లను ఎదుర్కోబోతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఉక్రెయిన్–రష్యా మధ్య శాంతి చర్చలు ఢిల్లీ ద్వారానే జరగాలని శ్వేతసౌధం వాణిజ్య సలహాదారుడు, ప్రముఖ ఆర్థికవేత్త పీటర్ నవారో చెప్పిన విషయాన్ని ప్రస్తావించగా.. ఈ ప్రశ్నను అమెరికా రాయబారిని అడగాలన్నారు. యుద్ధాన్ని ముగించేందుకు భారత్ చేస్తున్న కృషిని ఒలెక్సాండర్ కొనియాడారు. ప్రత్యేకంగా ప్రధాని మోదీ చొరవను అభినందించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ జాతీయ దినోత్సవం రోజున అధ్యక్షుడు జెలెన్ స్కీకి ప్రధాని మోదీ లేఖ రాసిన విషయాన్ని ప్రస్తావించారు. జెలెన్‌స్కీ భారత్‌లో పర్యటిస్తారా? అని ప్రశ్నించగా.. ఇప్పటికే భారత్‌నుంచి ఆహ్వానం అందిందని, ఏడాది కాలంగా అది పెండింగులో ఉందని చెప్పారు. కచ్చితంగా జెలెన్‌స్కీ భారత్‌లో పర్యటించే అవకాశముందని స్పష్టం చేశారు.

## హారిస్ సీక్రెట్ సర్వీస్ భద్రత తొలగించిన ట్రంప్ సర్కారు



అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సీక్రెట్ సర్వీస్ భద్రతను అక్కడి ప్రభుత్వం తొలగించింది. ఈమేరకు వైట్‌హౌస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హారిస్‌కు భద్రతను కొనసాగిస్తూ ఇచ్చిన ఆదేశాలను ట్రంప్ సర్కార్ నిలిపివేసింది. సాధారణంగా ఉపాధ్యక్షులు పదవినుంచి దిగిపోయిన తర్వాత కూడా 6 నెలలపాటు వారికి సీక్రెట్ సర్వీస్ భద్రత ఉంటుంది. ఆ గడువు జూలై 21తో పూర్తయినట్టు వైట్‌హౌస్ పేర్కొంది. అందుకే భద్రతను తొలగించినట్టు స్పష్టం చేసింది. కానీ, దీనిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి హారిస్ సాధారణ జీవనం సాగిస్తున్నారు. బహిరంగ సభలు, సమావేశాల్లో పాల్గొనడం లేదు. అయితే, ఊహించని పరిణామాల నడుమ జో బైడెన్ అధ్యక్ష బరినుంచి వైదొలగడం, వెంటనే హారిస్ ఆ బాధ్యతలు చేపట్టడం ఎన్నికల ముంగిట తీవ్ర చర్చనీయాంశమైంది. గట్టి పోటీ ఇచ్చినప్పటికీ.. హారిస్ పరాజయం పాలయ్యారు. తన ఓటమిపై కమలా హారిస్ '107 డేస్' పేరిట పుస్తకాన్ని రాశారు. సెప్టెంబరు 23న పుస్తకాన్ని విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె తరచూ బహిరంగ సమావేశాల్లో పాల్గొనే అవకాశముంది. సరిగ్గా ఇదే సమయంలో ఆమె భద్రతను రద్దు చేయడం విమర్శలకు తావిస్తోంది.

# బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ రాజీనామా



భారత క్రికెట్ కంట్రోలు బోర్డు (బీసీసీఐ) అధ్యక్ష పదవిలో కీలక మార్పు చోటు చేసుకుంది. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా సేవలందించిన రోజర్ బిన్నీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో, బోర్డు ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మార్పు తాత్కాలికమే అయినప్పటికి, సెప్టెంబర్‌లో బీసీసీఐ ఎన్నికలు జరగనున్నాయి. అప్పటివరకు శుక్లా ఈ బాధ్యతలను నిర్వహిస్తారని ఓ నివేదిక తెలిపింది. వచ్చే అధ్యక్ష ఎన్నికల వరకూ రాజీవ్ నాయకత్వం కొనసాగుతుందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. వచ్చే బుధవారం బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ జరగనుంది. రాజీవ్ శుక్లా నాయకత్వం, స్పాన్సర్‌షిప్ అంశాలే కీలకంగా చర్చకు రానున్నాయి. డ్రీమ్ 11.. టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడంతో కొత్తదాని కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఎదురైంది. అదే విధంగా రోజర్ బిన్నీ తర్వాత ఎవరిని అధ్యక్షుడిగా నియమించాలనే దానిపైనా నిర్ణయం తీసుకొనే అవకాశం లేకపోలేదు.

ఆసియా కప్ కోసం ఇంకా రెండు వారాల సమయం కూడా లేదు. ఈలోగా మేం కొత్త స్పాన్సరరును ఆమోదించే ప్రక్రియను పూర్తి చేయాలి. ఆసియా కప్ వరకే స్వల్పకాల వ్యవధికి స్పాన్సరరును ఎంపిక చేస్తే బాగుంటుందనే అభిప్రాయమూ వ్యక్తమైంది. కానీ, మా దృష్టంతా 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్ వరకు స్పాన్సర్‌షిప్ ఒప్పందం కుదుర్చుకోవడంపై ఉందని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. కాగా రోజర్ బిన్నీ రాజీనామాను రాష్ట్ర సంఘాలు అంగీకరించాల్సి ఉంది. బీసీసీఐ అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ 2022లో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన వయసు 70 ఏళ్లు.

**ఎన్నికలు వాయిదా పడవు!**

జాతీయ క్రీడా పాలనా చట్టం ఆమోదించినా.. ఇంకా నోటిఫై చేయలేదు. బీసీసీఐ తన వార్షిక సర్వసభ్య సమావేశం, ఎన్నికలకు సంబంధించిన మీటింగును వచ్చే నెలలో నిర్వహించాల్సి ఉంది. చట్టం అధికారికంగా అమలులోకి రావడానికి కనీసం నాలుగైదు నెలలు పట్టొచ్చు. కాబట్టి ఎన్నికలను వాయిదా వేయడం అసాధ్యమని కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం సుప్రీంకోర్టు నియమించిన లోధా కమిటీ సిఫార్సుల మేరకే బీసీసీఐ నడుచుకుంటోంది. కొత్త చట్టం వచ్చాక.. బీసీసీఐ, రాష్ట్ర క్రికెట్ సంఘాలు ఆ చట్టం మేరకు పనిచేయాల్సిందే. లోధా కమిటీ రూల్స్ ప్రకారం, బీసీసీఐ అధికారుల వయస్సు పరిమితి 70 సంవత్సరాలు. కొత్త చట్టం అమలులోకి వచ్చాక 70 నుంచి 75 సంవత్సరాల వయస్సు ఉన్నవారు కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. రాబోయే వార్షిక సాధారణ సభ, ఎన్నికలు ప్రస్తుత నిబంధనల ప్రకారమే జరుగుతాయి.

**జెర్సీ స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ బరిలో భారత్!**

ఇప్పటి వరకు అధికారిక స్పాన్సర్గా ఉన్న డ్రీమ్ 11 వైదొలిగిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త స్పాన్సర్ను తీసుకొనేందుకు బీసీసీఐ ప్రయత్నాలు చేస్తోంది. ఈసారి భారత్ ఎలాంటి జెర్సీ స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగుతుందని వార్తలు వస్తున్నాయి.

ఇటీవల పార్లమెంట్‌లో కొత్త నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్ ఆమోదం పొందింది. కానీ, ఇది అమల్లోకి రావడానికి ఇంకా నాలుగైదు నెలల సమయం పడుతుంది. అప్పటివరకు బీసీసీఐ ప్రస్తుత రాజ్యాంగం ప్రకారమే పనిచేస్తుంది. ఈ రాజ్యాంగం సుప్రీంకోర్టు ఆమోదించిన లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా రూపొందించబడింది.

# ఉత్తమ కెప్టెన్ ధోని




టీమిండియాను నడిపించిన కెప్టెన్లలో అందరికంటే ఉత్తమ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని అని భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ పేర్కొన్నాడు. ఇక పాడ్కాస్టులో మంజ్రేకర్ మాట్లాడుతూ టీమిండియాకు ఎంతో మంది ఇప్పటి వరకు కెప్టెన్లుగా పనిచేశారు.. అయితే, వీరిలో ప్రపంచకప్ టైటిల్స్ అందించిన సారథులు మాత్రం ప్రత్యేకం అన్నాడు. 1983లో కపిల్ దేవ్ తొలిసారి ఇండియాను వన్డే వరల్డ్ కప్ టోర్నీలో గెలిపించి ఐసీసీ ట్రోఫీని అందించగా.. 2007లో మహేంద్ర సింగ్ ధోని తొలి టీ20 ప్రపంచకప్ లో టీమిండియాను విజేతగా నిలిపాడు. జట్టు పరివర్తన దశలో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ధోని.. 2011లో సొంతగడ్డపై ఇండియాకు వన్డే వరల్డ్ కప్ కూడా అందించాడు. ఆ తర్వాత రెండేళ్లకు అంటే.. 2013లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కూడా గెలిచాడు.

ఇక ధోని తర్వాత మళ్లీ రోహిత్ శర్మ ఇండియాకు ఐసీసీ ట్రోఫీలు అందించిన కెప్టెన్గా నిలిచాడు. టీ20 ప్రపంచకప్-2024తో పాటు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 ట్రోఫీని రోహిత్ సేన గెలిచింది. ఇలా ఈ ముగ్గురు మేజర్ టైటిళ్లు గెలిచినా.. ధోని మాత్రం మూడు ట్రోఫీలతో వీరిద్దరి కంటే ఓ అడుగు ముందే ఉన్నాడు.

***అత్యుత్తమ కెప్టెన్ ధోని***

ఈ నేపథ్యంలో ధోనిని ఉద్దేశించి భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పాత రోజుల్లో ఇమ్రాన్ ఖాన్ (పాకిస్తాన్).. అతడి తర్వాత అత్యుత్తమ కెప్టెన్ అంటే మహేంద్ర సింగ్ ధోని. సారథిగా తానెంత చేయగలడో అంతా చేశాడు. అంతా తానై ముందుండి నడిపించాడు. ఒంటిచేత్తో భారాన్ని మోశాడు. అనుభవం లేని.. ఓ సాధారణ జట్టును ప్రపంచకప్ విజేతగా నిలిపాడు. అందుకు టీ20 ప్రపంచకప్-2007 చక్కటి ఉదాహరణగా మంజ్రేకర్ పేర్కొన్నాడు.

ముఖ్యంగా మెగా టోర్నీ తుదిపోరు మ్యాచుల్లో అతడి ఆత్మవిశ్వాసం చూస్తే ముచ్చటేసేది. సాధారణ లీగ్ మ్యాచ్ల మాదిరిగానే ఫైనల్లోనూ కూల్గా పనిచేసుకుంటూ పోతాడు. అందరికీ ఇది సాధ్యం కాదు. ఆటగాళ్లలోని అత్యుత్తమ ప్రతిభను వెలికితీసి సునాయాసంగా గెలిచేస్తాడు. కీలక సమయాల్లో రాణించగల ఆటగాళ్లు దొరుకుతూనే ఉంటారు. కానీ వారి సేవలను సద్వినియోగం చేసుకోగల కెప్టెన్లు అరుదు. అందుకే నా దృష్టిలో ఎంఎస్ అత్యుత్తమ, విభిన్న కెప్టెన్ అని సంజయ్ మంజ్రేకర్ ఒక పాడ్కాస్ట్లో పేర్కొన్నాడు.

# బుచ్చిబాబు టోర్నీ.. మలేవర్ డబుల్ సెంచరీ



దులీప్ ట్రోఫీ-2025 తొలి క్వార్టర్ ఫైనల్లో భాగంగా బెంగళూరు వేదికగా నార్త్ ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్ తలపడతున్నాయి. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ తొలిరోజు శుక్రవారం సెంట్రల్ జోన్ ఆటగాడు డానిష్ మలేవర్ అద్భుతమైన డబుల్ సెంచరీతో చెలరేగాడు. వన్డే తరహాలో బ్యాటింగు చేసిన మలేవర్ కేవలం 222 బంతుల్లోనే తన ఫస్ట్ క్లాస్ డబుల్ సెంచరీని సాధించాడు. 21 ఏళ్ల మలేవర్ 222 బంతుల్లో 36 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 203 పరుగులు చేసి ఔటయ్యాడు. అంతకుముందు కెప్టెన్ రజిత్ పాటిదార్ సైతం సూపర్ సెంచరీతో మెరిశాడు. పాటిదార్ కేవలం 96 బంతుల్లో 21 ఫోర్లు, 3 సిక్సులతో 125 పరుగులు చేసి ఔటయ్యాడు. వీరిద్దరి బ్యాటింగుతో తొలి ఇన్నింగ్స్‌లో సెంట్రల్ జోన్ జట్టు భారీ స్కోరు సాధించి 532/4 వద్ద డిక్లేర్ చేసింది. తొలిరోజు ఆటముగిసే సరికి నార్త్ ఈస్ట్ జోన్ 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది.

***తొలి విదర్భ ప్లేయర్..***

ఇక ఈ మ్యాచ్లో ద్విశతకం సాధించిన మలేవర్ ఓ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. దులీప్ ట్రోఫీ అరంగేట్రంలోనే డబుల్ సెంచరీ చేసిన తొలి విదర్భ బ్యాటర్గా డానిష్ మాలేవర్ చరిత్ర సృష్టించాడు. 21 ఏళ్ల మాలేవర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్లో విదర్భకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. రంజీ ట్రోఫీ-2024లో ముంబై జరిగిన సెమీఫైనల్తో మాలేవర్ వెలుగు లోకి వచ్చాడు. విదర్భ జట్టు ఫైనల్కు చేరడంలో డానిష్ కీలక పాత్ర పోషించాడు.

***బీసీసీఐ తీరుపై విమర్శలు***

దేశవాళీ క్రికెట్కు మరింత ఆదరణ పెంచాలని భావిస్తోన్న బీసీసీఐ దానిని చేతల్లో మాత్రం అంతగా చూపించడం లేదు. అందుకు తాజా ఉదాహరణ దులీప్ ట్రోఫీ. ప్రతి అంతర్జాతీయ క్రికెటర్ అందుబాటులో ఉన్నప్పుడు దేశవాళీ మ్యాచ్లు ఆడాలని బీసీసీఐ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఫామ్ కోసం ప్రయత్నించే సీనియర్ క్రికెటర్లూ రంగంలోకి దిగుతారు. ఇప్పుడు దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్ జరుగుతున్నాయి. అయితే, ఈ మ్యాచ్లకు లైవ్ స్ట్రీమింగ్ లేకపోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఇంగ్లాండ్ తో టెస్టు సిరీస్ అనంతరం దాదాపు నెల రోజులపాటు విరామం వచ్చింది. దులీప్ ట్రోఫీ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూశారు. గురువారం నుంచి దులీప్ ట్రోఫీ మ్యాచ్లు ప్రారంభమయ్యాయి. రంజీ ట్రోఫీ తర్వాత అత్యంత ప్రజాదరణ కలిగిన టోర్నీని ప్రత్యక్షంగా చూసే అవకాశం లేకపోవడంపై నెట్టింట విమర్శలు రేగాయి.

తొలి క్వార్టర్ ఫైనల్లో నార్త్ జోన్- ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్- నార్త్ ఈస్ట్ జోన్ తలపడుతున్నాయి. గాయం కారణంగా దూరమైన మహ్మద్ షమీ తిరిగి ఫాము అందుకొనేందుకు ఈసారి రంగంలోకి దిగాడు. అలాగే ముకేశ్ కుమార్, రియాన్ పరాగ్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, రజత్ పటీదార్, దీపక్ చాహర్.. ఇలా స్టార్ క్రికెటర్లు ఆడుతున్నారు. తొలి సెమీస్, రెండో సెమీస్ మ్యాచ్లు సెప్టెంబర్ 4 నుంచి మొదలవుతాయి. ఈ క్రమంలో బీసీసీఐ పై విమర్శలు చేస్తూ ఫ్యాన్స్ పలు రకాల కామెంట్లు చేశారు. బీసీసీఐకి ఇది సిగ్గు చేటు. దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్లనూ ప్రసారం చేయలేరా? ప్రపంచంలోనే అత్యంత ధనిక బోర్డు అని చెప్పడం తప్పు.. దేశంలోనే ప్రీమియర్ డొమెస్టిక్ టోర్నమెంట్ను టెలికాస్ట్ చేయడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ధ్వజమెత్తారు.

# ఆడే ఓపిక లేకనే...

గతేడాది అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ రెండు రోజుల కిందట మరో సంచలన నిర్ణయం ప్రకటించాడు. ఐపీఎల్‌కూ గుడ్ బై చెబుతున్నట్లు వెల్లడించాడు. దీంతో అతడి నిర్ణయంపై సర్వత్రా చర్చ మొదలైంది. చెన్నై సూపర్ కింగ్స్ వచ్చే మినీ వేలానికి ముందే అతడిని తప్పిస్తుందనే వార్తలు వచ్చాయి. ఇతర జట్లూ తీసుకొనేందుకు ఆసక్తి చూపించడం లేదని, అందుకే రిటైర్మెంట్ తీసుకున్నట్లు క్రికెట్ విశ్లేషకులు అంచనా వేశారు. తాజాగా తాను ఇలాంటి డెసిషన్ తీసుకోవడానికి గల కారణాలను యూట్యూబ్ ఛానల్లో అశ్విన్ వెల్లడించాడు. ఐపీఎల్ కోసం దాదాపు మూడు నెలలపాటు వెచ్చించేంత శక్తి తనకు లేదనే విషయం అర్థమైందని తెలిపాడు. అంత కఠోర శ్రమను నా శరీరం తట్టుకోలేదనే విషయం అర్థం కావటంతోనే వీడ్కోలు పలికినట్లు చెప్పాడు. నేను వచ్చే ఐపీఎల్ సీజన్ ఆడగలనా? అని ఆలోచించా. మూడు నెలల ఐపీఎల్ నాకు ఎక్కువ అనిపించింది. బాగా అలసిపోతా. అందుకే. ఎంఎస్ ధోనీ వంటి క్రికెటర్ను చూస్తుంటే నాకు ఆశ్చర్యమేస్తుంటుంది. వయసు పెరిగేకొద్దీ ఎవరికైనా ఐపీఎల్ ఆడేందుకు ఆసక్తి తగ్గుతుంది. కానీ, ధోనీకి అలాంటిదేమీ ఉండదని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

కాగా ఐపీఎల్ కు వీడ్కోలు పలికిన తర్వాత అశ్విన్ ఇతర దేశాల లీగుల్లో ఆడతాడని వార్తలు వచ్చాయి. అతడు కూడా ధ్రువీకరించేలా వ్యాఖ్యలు చేశాడు. కొత్త లీగ్ కోసం తన పేరు నమోదుచేసుకున్నట్లు అశ్విన్ తెలిపాడు. దీంతో అతడు ఏ లీగ్‌లో ఆడతాడు? అనేది చర్చనీయాంశంగా మారింది. ది హండ్రెడ్, ఎస్ఏ20లో ఏదోఒక లీగ్ లో ఆడతాడని సమాచారం. అయితే,



ఎక్కడ అనేది అశ్విన్ అధికారికంగా వెల్లడించలేదు.

# దటీజ్ చిరంజీవి..!

చూసేవాళ్లకు పిచ్చిగా అనిపించొచ్చుగానీ, అభిమానులు తీసుకునే కొన్ని నిర్ణయాలు వాళ్ల దృష్టిలో సాహసాలే. తాజాగా ఓ మహిళా అభిమాని చిరంజీవిని చూసేందుకు సైకిల్‌పై హైదరాబాద్‌కు వచ్చి తన ఇష్టాన్ని ప్రదర్శించింది. చిరు ఆమెను ఆప్యాయంగా పలకరించారు. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన రాజేశ్వరి.. చిరంజీవిని చూసేందుకు హైదరాబాద్‌కు సైకిల్‌పై వచ్చారు. 300 కిలోమీటర్లకు పైగా సైకిల్ తొక్కుతూ వచ్చి ఆయనను కలిశారు. మెగాస్టార్‌కి రాఖీ కట్టి మురిసిపోయారు. చిరు ఆమెను ఆప్యాయంగా పలకరించి ఆర్థికసాయం చేసి చీరను బహూకరించారు. ఆమె పిల్లల చదువుకు సంబంధించి పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. వాళ్లు ఎంతవరకూ చదువుకుంటే అంతవరకూ చదివిస్తానని భరోసానిచ్చారు. ఇది చూసిన వారంతా దటీజ్ మెగాస్టార్ అని కామెంట్స్ చేస్తున్నారు. అభిమానానికి



హద్దులుండవని మరోసారి నిరూపించారంటూ ఈ వీడియోను షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర, 'మన శంకరవరప్రసాదారు'తో బిజీగా ఉన్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ ముస్తాబవుతోన్న 'విశ్వంభర' వచ్చే ఏడాది వేసవి కాన్కగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే అనిల్ రావిపూడి తెరకెక్కిస్తోన్న 'మన శంకరవరప్రసాద్ గారు' 2026 సంక్రాంతికి సందడి చేయనుంది.



# ఓటీటీలోకి మాలిక్..

రాజ్‌కుమార్ రావ్ కీలక పాత్రలో రూపొందిన గ్యాంగ్‌స్టర్ డామా 'మాలిక్'. పుల్కిత్ దర్శకుడు. మానుషి చిల్లర్ కథానాయిక. జులై 11న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. పొలిటికల్ క్రైమ్ డ్రామాగా తీర్చిదిద్దిన మూవీలో రాజ్‌కుమార్ రావ్ తన నటనతో ఆకట్టుకున్నారు. 1980ల నాటి అలహాబాద్ నేపథ్యంలో సాగే కథగా దీన్ని తీర్చిదిద్దారు. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అద్దె ప్రాతిపదికన మూవీ అందుబాటులో ఉంది. ఇకనుంచి ప్రైమ్ చందాదారుల ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండానే మూవీని చూడొచ్చు. సెప్టెంబరు 5నుంచి ఈ వెసులుబాటు అందుబాటులోకి రానుంది.

## ఇంతకీ కథేంటంటే..

దీపక్ అలియాస్ మాలిక్ (రాజ్‌కుమార్ రావ్) అంటే అలహాబాద్లో అందరికీ దడ. పోలీసులనుంచి రాజకీయ నాయకుల వరకూ అతడి పేరు వింటేనే వణికిపోతారు. తన దందాకు అడ్డు వచ్చిన వారిని నిర్దాక్షిణ్యంగా చంపుకొంటూ వెళ్తాడు. ఏకులా వచ్చి మేకులా మారిన మాలిక్ అడ్డు తొలగించుకోవాలని మరో గ్యాంగ్‌స్టర్ చంద్రశేఖర్ (సౌరబ్ సచ్దేవ్), స్థానిక ఎమ్మెల్యే బల్వార్ (స్వానంద్ కిర్కిరే) మంత్రి శంకర్‌సింగ్ (సౌరభ్ శుక్లా) నిర్ణయానికి వస్తారు. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన ప్రభుదాస్ (ప్రొసేన్జిత్ ఛటర్జీ)ని అలహాబాద్లో పోస్టింగ్ వేయిస్తారు. మరి ప్రభు వచ్చిన తర్వాత ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన దీపక్.. 'మాలిక్'గా మారడానికి దారి తీసిన పరిస్థితులేంటి? ఈక్రమంలో ఎవరిని కోల్పోయాడు? తనపై జరిగిన కుట్ర నుంచి మాలిక్ బయటపడ్డాడా? లేదా? అన్నది చిత్ర కథ..



# సీన్‌లోకి పవన్ దిగుతాడట!

పవన్ కళ్యాణ్‌నుంచి చాలాకాలం తర్వాత రియల్ హైప్‌తో వస్తున్న స్ట్రెయిట్ చిత్రమే "ఓజీ". తన ఫ్యాన్ దర్శకుడు సుజీత్ కాంబినేషన్‌లో చేసిన ఇంట్రెస్టింగ్ యాక్షన్ ప్రాజెక్టుపై ఉన్న హైప్ అంతా ఇంతా కాదు. ఇలా ఓజి సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి ఆల్రెడీ బుకింగ్స్‌పరంగా మంచి కిక్ కూడా వస్తుంది. యూఎస్ మార్కెట్‌లో భారీ ఓపెనింగ్స్‌పై కన్నేసిన ఓజి మంచి ఊపులో ఉంటే.. ఇంకో క్రేజీ బజ్ ఇపుడు వినిపిస్తుంది. ఆల్రెడీ గట్టి హైప్‌వున్న సినిమాకి పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రమోషన్స్ కూడా చేయనున్నారని టాక్. గత చిత్రం హరిహర వీరమల్లు సినిమాకి పవన్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయడంతో.. చివరి నిమిషంలో గట్టి హైప్ వచ్చింది. ఇక ఆల్రెడీ హైప్‌వున్న సినిమా కోసం పవన్ మళ్లీ ప్రమోషన్స్ కోసం వస్తే అది ఊహించని రేంజ్‌లోకి వెళ్ళిపోతుంది అని చెప్పడంలో సందేహం లేదు. ఇక దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.



# మళ్లీ.. విలన్‌గా మోహన్‌బాబు

టాలీవుడ్‌లో మోహన్‌బాబు తనకంటూ ప్రత్యేక పేజీని క్రియేట్ చేసుకున్నారు. ఎన్నో వైవిధ్యమైన పాత్రలు, మరెన్నో రికార్డులు ఆయన సొంతం. ఆయన ఓ సినిమాలో నటిస్తున్నారంటే, ఆ సినిమాలో మోహన్‌బాబు పాత్ర ఖచ్చితంగా సినిమాకు మేజర్ అసెట్‌గా మారడం ఖాయమని అభిమానులు భావిస్తారు. ఇక కొంత గ్యాప్ తర్వాత ఆయన తిరిగి ఓ సినిమాలో నటించేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి హీరోగా పరిచయం కాబోతున్న రమేష్‌బాబు వారసుడు జయకృష్ణ నటించబోయే సినిమా త్వరలోనే ప్రారంభం కానుంది. 'ఆర్ఎక్స్ 100' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాను త్వరలో పట్టాలెక్కించబోతున్నారు. అయితే, ఈ సినిమాలో విలన్‌గా మోహన్‌బాబు నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో మోహన్‌బాబు పాత్ర చాలా వైవిధ్యంగా ఉంటుందని.. ఇలాంటి రోల్స్ చేయడంలో ఆయనకు ఆయనే సాటి అనేలా పాత్రను అజయ్ భూపతి డిజైన్ చేయబోతున్నట్టు తెలుస్తోంది. అయితే, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# అప్పుడప్పుడు.. పెళ్లయిందని చెబుతా

'పరమ్ సుందరి'తో ప్రేక్షకులను పలకరించారు జాన్వీకపూర్, ప్రమోషన్స్‌లో భాగంగా సరదా విషయాలను పంచుకున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ 'స్పీడ్ డేటింగ్' పేరిట నిర్వహించిన ఫన్నీ ఇంటర్వ్యూలో మొదటి ప్రేమ, డేటింగ్ గురించి జాన్వీ మాట్లాడుతూ.. విదేశాల్లో యువకులు తన వెంటపడకుండా తనకుపెళ్లయినట్టు చెబుతానన్నారు. "నేను ఇప్పటికి చాలాసార్లు నాకు వివాహమైందని చెప్పాను. విదేశాలకు వెళ్లినప్పుడు చాలామంది యువకులు నాతో చనువుగా ఉండడానికి ప్రయత్నించేవారు. కొన్నిసార్లు రిసార్టులు, హోటల్స్‌కు వెళ్లినప్పుడు అడగకుండానే ప్రత్యేకమైన వంటకాలను తెచ్చి ఇచ్చేవారు. ఒకసారి నేను లాస్‌ఏంజిల్స్‌కు వెళ్లాను. అక్కడ హోటల్ వాళ్లకు 'ఓర్రీ నా భర్త అని చెప్పా"అంటూ సరదాగా పంచుకున్నారు. ఇక ఓర్రీ బాలీవడ్‌తో పాటు సినీ ప్రియులందరికీ పరిచయమే. ఫ్యాషన్ డిజైనర్, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌గా ఎంతో మంది ప్రముఖులతో అతడు క్లోజ్‌గా ఉంటాడు. బాలీవుడ్ స్టార్స్ చాలామందికి అతడు స్నేహితుడు. అలాగే ఒకసారి తనను కలవడం కోసం ఓ వ్యక్తి లండన్‌నుంచి ముంబయికి ప్రయాణం చేసి వచ్చినట్టు కల వచ్చిందని జాన్వీ చెప్పారు. ఇక ప్రేమపై తన అభిప్రాయాన్ని పంచుకున్న జాన్వీ. ప్రేమ అంటే కేవలం రొమాన్స్ మాత్రమే కాదన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య పరస్పర అంగీకారమని.. కష్టసుఖాల్లో తోడు నిలవడమే తన దృష్టిలో నిజమైన ప్రేమని వెల్లడించారు.

# ఓటీటీలో దూసుకుపోతున్న కింగ్‌డమ్

విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్' భారీ అంచనాలతో ఇటీవల రిలీజ్ అయింది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేసిన చిత్రానికి బాక్సాఫీస్ దగ్గర డీసెంట్ రెస్పాన్స్ దక్కలేదు. ఫస్ట్ వీకెండ్ ముగిసిన తర్వాత చిత్ర కలెక్షన్స్ భారీగా పడిపోవడంతో మేకర్స్ అనుకున్న స్థాయిలో చిత్రం విజయాన్ని అందుకోలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చింది. అయితే చిత్రానికి ఓటీటీలో ప్రేక్షకులనుంచి పాజిటివ్ రెస్పాన్స్ లభిస్తుంది. సినిమా బాగానే ఉందని.. మేకర్స్ సరిగా ప్రమోట్ చేయలేదని పలువురు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ఇందులో ఉన్న కథ వేరే అని.. సినిమాను బయటకు ప్రెజెంట్ చేసింది వేరేగా అని మరి కొందరు సోషల్ మీడియాలో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాకు ఓటీటీలో పాజిటివ్ రెస్పాన్స్ వస్తుండటంతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. ఇక ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సె, సత్యదేవ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు.

